సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 5 మార్చి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 131
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
ఇంతకీ కటాఫ్ ఎంత?
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బహళ నవమి రా.2.56, జ్యేష్ఠ ఉ.11.35 వర్జ్యం రా.7.56 నుంచి 9.31 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.20 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు

# జగమంత కుటుంబం నాది

## లాలు వ్యాఖ్యలపై ప్రధాని మోడీ ఘాటు సమాధానం



- మేరా భారత్ - మేరా పరివార్ అనే భావనతోనే నేను జీవిస్తున్నా
- అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాల్లో విపక్షాలు
- జన విశ్వాస యాత్రలో లాలూ ప్రధానిపై విపరీత వ్యాఖ్యలు
- ఆర్జేడీ అధినేత వ్యాఖ్యలపై ఏకమైన భాజపా నేతలు
- సోషల్ మీడియాలో భాజపా మోడీ కా పరివార్ ప్రచారం



ప్రధానికి కుటుంబం లేదు అంటూ ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ( చేసిన వ్యాఖ్యలకు ప్రధాని మోడీ దీటుగా బదులిచ్చారు. ఈ దేశమంతా తన కుటుంబమేనని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. ఆదిలాబాద్‌లోని బహిరంగసభలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి మోడీ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. 140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుం బసభ్యులే. దేశంలోని ప్రతి పేద వ్యక్తీ నా కుటుంబమే. ఎవరూ లేని వారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. మేరా భారత్ – మేరా పరివార్ అనే భావనతోనే నేను జీవిస్తున్నా. మీ కోసం పోరాడుతున్నా. నా జీవితం తెరిచిన పుస్తకం. నేనెంటో దేశ ప్రజలందరికీ తెలుసు. ప్రతి క్షణం మీకు సేవ చేసేందుకే ఇంటి నుంచి బయటకు వచ్చా. మీ కలలే నా ఆశయాలు. వాటిని నెరవేర్చడం కోసం నిరంతరం కష్టపడుతా అని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.

వివరాలు-2లో

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


5 లో

- 66 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 27 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- మూడున్నర శాతం లాభపడ్డ ఎన్టీపీసీ షేర్లు


## నిరుద్యోగులతో చెలగాటం వద్దు


6 లో

- వెంటనే టెట్ నిర్వహించాలి
- టీచర్ పోస్టులు 25 వేలు భర్తీ చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

## ఇదేనా జగన్ నీ మార్కు?

- పెనుకొండలో టీడీపీ రా కదలిరా సభ
- రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారన్న చంద్రబాబు
- టీడీపీతో పోల్చుకోవడానికి వైసీపీకి ఏముందని వ్యాఖ్యలు
- త్యాగాలకు నేను, పవన్ కల్యాణ్ సిద్ధం
- వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయవద్దు
- వాలంటీర్ల, ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించబోమని స్పష్టీకరణ


2 లో

ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్‌పై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారని పేర్కొన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 100 సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డికి మరొక్కసారి చెబుతున్నా... ఏంచేశారని మీరు టీడీపీతో పోల్చుకుంటారు? అని ప్రశ్నించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సర్కారు బడిలో చదివే ఈ స్థాయికి ఎదిగా

- రైతును రాజుగా చేసే పాలనకు నాంది
- లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాల అందజేత
- తాను గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పోరేట్ స్కూళ్లలో చదవలేదని చురక
- ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి


3 లో

ప్రభుత్వ పాఠశాలలోనే చదివి తాను ఈ స్థాయికి ఎదిగానని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలోనే రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడిందని చెప్పారు.

## మంగళగిరి నెం.1 నినాదానికి స్పందన


2 లో

రెండునెలల్లో ముగ్గురు అభ్యర్థులను మార్చినప్పటికీ మంగళగిరి నియోజకవర్గంలో వైసిపినాయకుల వలసలు ఆగడం లేదు. మంగళ గిరిని నెం. 1 చేయడమే లక్ష్యమంటున్న యువనేత లోకేష్ వ్యాఖ్యలకు నియోజకవర్గంలో భారీస్పందన లభిస్తోంది. వైసిపికి చెందిన నాయకులతోపాటు తటస్థులు కూడా పెద్దఎత్తున టిడిపిలో చేరుతున్నారు.

## అంతా ఇంతే!




అలా అయితే మీది కుటుంబ పాలనే అంటారు సార్

## ప్రతిపక్ష రుచి చూపుదాం


3 లో

- పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటుదాం
- బిఆర్ఎస్‌తోనే తెలంగాణ భవిష్యత్తు
- కయ్యాలమారి కాంగ్రెస్‌తో మనకే లాభం
- కవిత సహా నలుగురితో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా

## నేడు టీడీపీ - జనసేన జయహో సమావేశం

- బీసీ డిక్లరేషన్ విడుదల చేయనున్న పవన్, చంద్రబాబు
- ఇప్పటికే యనమల అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశం
- క్షేత్రస్థాయిలో 850 సమావేశాలు నిర్వహించి నివేదిక ఇచ్చామన్న ఇరుపార్టీల నేతలు
- జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారు


2 లో

తాడేపల్లిగూడెం జెండా సభ తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కలిసి మరోసారి సభలో పాల్గొంటున్నారు. రెండు పార్టీలు ఉమ్మడిగా కలిసి నిర్వహిస్తున్న జయహో బీసీ సమావేశంలో ఇద్దరూ కలిసి బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేయనున్నారు.

## చట్టానికి ఎమ్మెల్యే, ఎంపీలు అతీతులు కారు


2 లో

- వారు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేం
- ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు
- 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసిన సుప్రీం
- పీవీ వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలి

## ఏపీలో మార్చి నుంచే వేసవి భగభగలు



అమరావతి: తెలంగాణలో ఇప్పటికే ఎండలు ముదురుతున్నాయి. ఏపీలోనూ మార్చి నుంచే వేసవి భగభగలు తప్పవని ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఎల్ నినో కారణంగా మార్చి నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని... ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మండిపోతాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వేడిగాలులు కూడా వీస్తాయని, అందువల్ల వడదెబ్బ బారినపడే అవకాశం ఉందని వివరించారు. ఎండలపై సమాచారం కోసం 112, 1070, 1800 425 0101 టోల్ ఫ్రీ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. సెల్ ఫోన్లకు వడగాడ్పుల హెచ్చరిక సందేశాలు పంపిస్తామని కూర్మనాథ్ పేర్కొన్నారు. వేసవి ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తప్పనసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కర్నూలు, అనంతపురం, కడప, సత్యసాయి జిల్లాల్లో ఎండలు మండిపోతాయని... ప్రకాశం, నెల్లూరు, కోనసీమ, అల్లూరి, విశాఖ, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వివరించారు. అదే సమయంలో మండే ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల కారణంగా అకాల వర్షాలు కురుస్తాయని, పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.


దినసరి కూలీలు మధ్యాహ్నం కల్లా పనులు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని చెప్పారు.

మధ్యాహ్నం వేళ బయటికి వెళ్లాలనుకునేవారు గొడుగులు తీసుకెళ్లడం వల్ల ఎండ నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. శరీరంలో ద్రవాల స్థాయి పడిపోకుండా చూసుకోవాలని, నీరు, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరినీరు తాగుతుండాలని తెలిపారు.

ఎండల్లో బయటికి వెళ్లొచ్చినప్పుడు శరీరంలో లవణాలు కోల్పోకుండా ఓఆర్ఎస్ ద్రావణం, లస్సీ, నిమ్మ నీరు వంటి పానీయాలు తాగాలని వెల్లడించారు

# దేశ మంతా నాకుటుంబమే

● లాలు వ్యాఖ్యలపై ప్రధాని మోడీ ఘాటు సమాధానం ● మేరా భారత్ - మేరా పరివార్ అనే భావనతోనే నేను జీవిస్తున్నా ● అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాల్లో విపక్షాలు ● జన విశ్వాస యాత్రలో లాలూ ప్రధానిపై విపరీత వ్యాఖ్యలు ● ఆర్జేడీ అధినేత వ్యాఖ్యలపై ఏకమైన భాజపా నేతలు ● సోషల్ మీడియాలో భాజపా మోడీ కా పరివార్ ప్రచారం



దిల్లీ: ప్రధానికి కుటుంబం లేదు అంటూ ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ( చేసిన వ్యాఖ్యలకు ప్రధాని మోదీ దీటుగా బదులిచ్చారు. ఈ దేశమంతా తన కుటుంబమేనని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. ఆదిలాబాద్‌లోని బహిరంగసభలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి మోదీ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. 140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతి పేద వ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేని వారికి మోదీ ఉన్నారు. మోదీకి వారంతా ఉన్నారు. మేరా భారత్ – మేరా పరివార్ అనే భావనతోనే నేను జీవిస్తున్నా. మీ కోసం పోరాడుతున్నా. నా జీవితం తెరిచిన పుస్తకం. నేనెంటో దేశ ప్రజలందరికీ తెలుసు. ప్రతి క్షణం మీకు సేవ చేసేందుకే ఇంటి నుంచి బయటకు వచ్చా. మీ కలలే నా ఆశయాలు. వాటిని నెరవేర్చడం కోసం నిరంతరం కష్టపడుతా అని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాల్లో మునిగిపోయిన విపక్ష కూటమి నేతలు ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నారు. అందుకే 2024 ఎన్నికలకు వారి నిజమైన మేనిఫెస్టోను బయటపెడు తున్నారు. వారి కుటుంబ రాజకీయాలపై నేను ప్రశ్నించినందుకే.. మోదీకి కుటుంబం లేదంటూ కొత్త విమర్శలు మొదలుపెట్టారు అని తిప్పికొట్టారు. ప్రధానికి మద్దతుగా భాజపా నేతల ఎక్స్(ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు మోదీ కా పరివార్ అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది

బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ చేపట్టిన జన విశ్వాస యాత్రలో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోదీ( పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు అని అన్నారు. దీనికి భాజపా నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో మోదీ కా పరివార్ అనే పదాన్ని జోడించారు. తామంతా మోదీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు. 2019 ఎన్నికల ముందు కూడా ఈతరహాలో భాజపా నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ..కాపలాదారు ఓ దొంగ అంటూ ప్రధాని మోదీని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా మై భీ చౌకీదార్(మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు. ఇదిలాఉంటే లాలూ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించిన సంగతి తెలిసిందే. 140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతీ పేద వ్యక్తీ నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోదీ ఉన్నారు. మోదీకి వారంతా ఉన్నారు. మేరా భారత్ – మేరా పరివార్ అనే భావనతోనే నేను జీవిస్తున్నా అంటూ దీటుగా బదులిచ్చారు.

## మరోసారి ఒకే వేదికపై
# టీడీపీ, జనసేన అధినేతలు

● నేడు ఉమ్మడిగా జయహొ బిసి సమావేశం ● బీసీ డిక్లరేషన్ విడుదల చేయనున్న పవన్, చంద్రబాబు ● ఇప్పటికే యనమల అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశం ● క్షేత్రస్థాయిలో 850 సమావేశాలు నిర్వహించి నివేదిక ఇచ్చామన్న ఇరుపార్టీల నేతలు ● జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారు



అమరావతి.. తాడేపల్లిగూడెం జెండా సభ తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కలిసి మరోసారి సభలో పాల్గొంటున్నారు. రెండు పార్టీలు ఉమ్మడిగా కలిసి నిర్వహిస్తున్న జయహో బీసీ సమావేశంలో ఇద్దరూ కలిసి బీసీ డిక్లరేషన్ ను విడుదల చేయనున్నారు.మొదట పవన్ కల్యాణ్ ఈ సభకు హాజరవడంపై స్పష్టత లేదు. ఇతర కార్యక్రమాలేమీ లేకపోవడంతో తాను కూడా జయహో బీసీకి హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. ఇందు కోసం పవన్ కల్యాణ్.. మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో యనమల రామకృష్ణుడు అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశం జరిగింది. జనసేన కూడా ఈ డిక్లరేషన్ కమిటీలో భాగంగా ఉంది. ఇందులో టీడీపీ నేతలు యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్ర, అనగాని సత్యప్రసాద్, పంచుమర్తి అనూరాధ, బండారు సత్యనారాయణమూర్తి, రామారావు, గౌతు శిరీష, బీకే పార్థసారథి, కొనకళ్ల నారాయణ, గుంటుపల్లి నాగేశ్వరరావు, నిమ్మల కిష్టప్ప, రవికుమార్, జనసేన నేతలు బోనబోయిన శ్రీనివాసయాదవ్, పీ మహేశ్, చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు. బీసీ డిక్లరేషన్ లో పొందుపర్చాల్సిన అంశాలపై చర్చించారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారని బీసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిక్లరేషన్ ఉంటుందన్నారు. జగన్ చేసిన మోసం నుండి కోలుకుని ఎదిగేలా ప్రోత్సహించడమే టీడీపీ లక్ష్యమని.. స్పష్టం చేశారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటి ఎదురుగా భారీ సభ ఏర్పాటు చేశారు. అందులో డిక్లరేషన్ ను ప్రకటించారు. టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో మంగళవారం జయహో బీసీ సభ నిర్వహిస్తున్నారు. బీసీల అభ్యున్నతి కోసం నిజంగా పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. బీసీలే తమ డిక్లరేషన్ ను రూపొందించుకునే అవకాశాన్ని టీడీపీ కల్పించిందని కొల్లు రవీంద్ర వెల్లడించారు. బీసీలకు అన్ని రకాలుగా మేలు చేకూర్చడమే టీడీపీ లక్ష్యం అని స్పష్టం చేశారు.

బీసీల ఇళ్లకు వెళ్లి అభిప్రాయాలు సేకరించి డిక్లరేషన్ రూపొందించామని తెలిపారు. అభిప్రాయ సేకరణలో భాగంగా క్షేత్రస్థాయిలో 850 సమావేశాలు నిర్వహించామని కొల్లు రవీంద్ర వివరించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పాటు బీసీకులగణన నిర్వహణకు సంబంధించిన అంశాల్ని కూడా డిక్లరేషన్లో ప్రకటిస్తామన్నారు. జయహో బీసీ డిక్లరేషన్ మహాసభకు రాష్ట్రం నలుమూలల నుంచీ బీసీలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ సోదరుల నినాదాలతో తాడేపల్లి ప్యాలెస్ కంపించాలని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బీసీ డిక్లరేష్ తర్వాత ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను కూడా టీడీపీ ప్రకటించనుంది. ఇప్పటికే టీడీపీలోని ఆయా వర్గాల నేతలు.. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని డిక్లరేషన్‌లో పొందు పర్చాల్సిన అంశాలపై ఓ అభిప్రాయానికి వచ్చారు. త్వరలో జనసేన నేతలతో కూడా కలిసి.. బహిరంగసభలు ఏర్పాటు చేసి.. డిక్లరేషన్లను ప్రకటించే అవకాశం ఉంది.

# ఇదేనా జగన్... నీ మార్కు?

● పెనుకొండలో టీడీపీ రా కదలిరా సభ ● రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారని వెల్లడించిన చంద్రబాబు ● టీడీపీతో పోల్చుకోవడానికి వైసీపీకి ఏముందని వ్యాఖ్యలు ● త్యాగాలకు నేను, పవన్ కల్యాణ్ సిద్ధం ● వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయవద్దు ● వాలంటీర్ల, ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించబోమని స్పష్టీకరణ



పెనుకొండ ... ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారని పేర్కొన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 100 సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. టీడీపీతో వైసీపీకి పోలికే లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి మరొక్కసారి చెబుతున్నా... ఏంచేశారని మీరు టీడీపీతో పోల్చుకుంటారు? అని ప్రశ్నించారు జగన్ మార్కు అంట... బాబాయ్ హత్య నీ మార్కు! రక్త చరిత్ర... నీ మార్కు! సొంత చెల్లి పుట్టుకపై నీచపు ప్రచారం చేయడం నీ మార్కు! అమ్మను గెంటేయడం నీ మార్కు! అని విమర్శించారు. బాబాయ్ ని చంపి గుండెపోటు ఉన్నారు... పనికిమాలిన సాక్షి ఇక్కడే ఎక్కడో ఉండి ఉంటుంది... ఆ రోజు ఆ టీవీ చానల్ లో వచ్చిందా, లేదా? ఆ తర్వాత గొడ్డలిపోటు అన్నారా, లేదా? నాకు తెలియకముందే గొడ్డలిపోటు అన్నారు... ఆ గొడ్డలి ఎవరిచ్చారు జగనన్నా? అని చెల్లి అడుగుతోంది.

దీనిపై సీబీఐ విచారణ కావాలన్నావా, లేదా? ఆ తర్వాత మళ్లీ సీబీఐ వద్దని నాటకాలు ఆడావా, లేదా? సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టావా, లేదా? సీబీఐ విచారణ వేయమని వాళ్ల చెల్లెలే అడిగింది. అందుకు నాకేమీ బాధ లేదు... 11 కేసులు ఉన్నాయి, ఇది కూడా వేస్తే 12వ కేసు అవుతుంది... అవినాశ్ రెడ్డి బీజేపీలోకి వెళ్లిపోతాడు కాబట్టి నేను విచారణ వెయ్యలేనని చెప్పిన దొంగ ఎవరు? అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పెనుకొండ రా కదలిరా సభలో వాలంటీర్ల ప్రస్తావన తీసుకువచ్చారు. టీడీపీ హయాంలో యువతకు ఉద్యోగ అవకాశాలు ఎలా ఉన్నాయి? ఈ ఐదేళ్ల పాలనలో ఉద్యోగాల కల్పన ఎలా ఉంది? అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? నేను ఐటీ ఉద్యోగాలు ఇస్తే, జగన్ వాలంటీరు ఉద్యోగాలు ఇచ్చారు అంటూ చంద్రబాబు విమర్శించారు.

టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చినా వాలంటీరు వ్యవస్థ ఉంటుందని, ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించబోమని స్పష్టం చేశారు. అయితే, వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయవద్దని కోరుతున్నా అని అన్నారు. వాలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుందని, వారికి న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లా ఇది. అలాంటి అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలని సంకల్పించాం. కియా పరిశ్రమను తెచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించాం. కియా కోసం గొల్లపల్లి రిజర్వాయర్ ను 18 నెలల్లో పూర్తి చేసిన నీరు అందించాం. 2014లో పెనుకొండ ప్రాంతం ఎలా ఉంది... ఇప్పుడెలా ఉంది? కియా వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అనంతపురం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చాం. సాగునీరు ఇస్తే చాలు... రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ రావాలి, తుంపర్ల సేద్యం రావాలి... తద్వారా రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. టీడీపీ కార్యకర్తలను ఎక్కడిక్కడ వేధిస్తున్నారు. ఖబడ్దార్... జాగ్రత్తగా ఉండండి. దెబ్బకు దెబ్బ... మంచికి మంచి. తమాషా అనుకోవద్దు. నాడు అనంతపురం జిల్లాలో రక్తం పారించారు... నేను వచ్చిన నీళ్లు పారించాను. రాష్ట్రాన్ని మళ్లీ నాశనం చేయాలనుకుంటున్నారు... ఇది మీ వల్ల కాదు. రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత మేం తీసుకుంటున్నాం. ప్రజల తరఫున నాయకులుగా నేను, పవన్ కల్యాణ్ ముందుకెళతాం. ఎలాంటి త్యాగాలకైనా మేం సిద్ధం... మీరు సిద్ధమా? అని ప్రశ్నించారు. జగన్ రాష్ట్రాన్ని మూడు ముక్కలాట పేరుతో నాశనం చేశాడు. అందుకే సూపర్ సిక్స్ తీసుకువచ్చాం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. పేదరికం నిర్మూలన చేయడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మహిళలకు, రైతులకు, యువతకు, ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు న్యాయం చేసి, రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిపథంలో నడిపించే బాధ్యత మాది.



పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఉన్నాడు. అతడి సీటు అనంతపురానికి బదిలీ అయింది. కల్యాణదుర్గంను సర్వం దోచేసుకున్న ఇంకో మంత్రి ఇక్కడికి వచ్చింది. సొంత నియోజకవర్గంలో గెలవలేరు కానీ, మరో చోటికి వెళ్లి గెలుస్తారంట! అక్కడ చెత్త ఇక్కడ బంగారం అవుతుందా? ఎక్కడైనా చెత్త చెత్తే అవుతుంది. అందుకే ఇక్కడ సబితను అభ్యర్థిగా నిలబెడుతున్నాం. ఇక్కడి ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని తమ్ముళ్లకు అప్పజెప్పి వందల ఎకరాలు దోచేశాడు. పెన్నా నది నుంచి బెంగళూరుకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అలాంటి ఎమ్మెల్యే పోయాడు కానీ... ఇంకొక ఆవిడ వచ్చింది... ఆయన కంటే భయంకరమైన వ్యక్తి. అంటూ వ్యాఖ్యలు చేసారు..

రాప్తాడు ఎమ్మెల్యే ఒకాయన ఉన్నాడు... తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి. దౌర్జన్యాలు, దోపిడీల్లో మాత్రమే తోపు... అభివృద్ధిలో కాదు. లే అవుట్ వేయాలంటే కప్పం కట్టాలి... పనులు జరగాలంటే కమీషన్ ఇవ్వాలి. చెన్నే కొత్తపల్లిలో ఓ రైతు భూమి అమ్మలేదని మామిడి చెట్లను నరికించిన నరహంతకుడు ఈ తోపు. నా దగ్గర అన్ని లెక్కలు ఉన్నాయి... నీ అకౌంట్లు సెటిల్ చేస్తా... జాగ్రత్తగా ఉండు తోపు! అని హెచ్చరించారు. ధర్మవరంలో మరొకాయన ఉన్నాడు... ఆయనొక కేటుగాడు... పేరు కేతిరెడ్డి. గుడ్ మార్నింగ్ అంటే జ్ఞాపకం వచ్చేది ఎవరు...? సోషల్ మీడియాలో ఈయనొక కాగితం పులి... నిద్రలేస్తే గుడ్ మార్నింగ్! లోపల ఏం చేస్తాడో తెలియదు! పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఎర్రగుట్టను మింగేశాడు. ఉదయం నిద్రలేచిన దగ్గర్నుంచి ఆ ఫాంహౌస్ లో ఏం జరుగుతోందో తెలుసా... గుర్రపుస్వారీ. ఆయన గుర్రంపై ప్రజల్లోకి వస్తున్నాడు. ఇలాంటి కేటుగాళ్లు ఉంటే ఏమవుతుంది తమ్ముళ్లూ! అంటూ వ్యాఖ్యలు చేసారు.

## టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ సస్పెండ్



అమరావతి... ఏపీలో టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య నాలుగు వారాలు కనీస సమయం ఉండాలని హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. మార్చ్ 15 వ తేది నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్ ను హైకోర్ట్ సస్పెండ్ చేసింది. టెట్ పరీక్ష ఫలితాలు మార్చ్ 14 వ తేదీన వస్తున్నాయని, మార్చ్ 15 నుంచి డీఎస్సీ పరీక్షలు పెట్టడంపై హైకోర్ట్ లో పలువురు విద్యార్థులు పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై జవ్వాజి శరత్ చంద్ర వాదనలు వినిపించారు. కేవలం ఒక్క రోజు సమయంలో విద్యార్థులు ఎలా ప్రిపేర్ అవుతారని శరత్ చంద్ర ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎప్పుడు అటువంటి షెడ్యూల్ ఇవ్వలేదని వాదనలు వినిపించారు. నిరుద్యోగుల హక్కులను హరిస్తున్నారని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. పిటిషన్ల తరఫున న్యాయవాదుల వాదనలను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్ ను హైకోర్ట్ సస్పెండ్ చేసింది. టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలకు నాలుగు వారాలు కనీసం సమయం ఉండాలని ఆదేశాలు ఇచ్చింది.

## మంగళగిరి నం.1 నినాదానికి అనూహ్య స్పందన



అమరావతి: రెండునెలల్లో ముగ్గురు అభ్యర్థులను మార్చినప్పటికీ మంగళగిరి నియోజకవర్గంలో వైసిపినాయకుల వలసలు ఆగడం లేదు. మంగళ గిరిని నెం.1 చేయడమే లక్ష్యమంటున్న యువనేత లోకేష్ వ్యాఖ్యలకు నియోజకవర్గంలో భారీస్పందన లభిస్తోంది. వైసిపికి చెందిన నాయకులతోపాటు తటస్థులు కూడా పెద్దఎత్తున టిడిపిలో చేరుతున్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం కోల్పోయిన వైసిపి నాయకులు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. తాడేపల్లి, దుగ్గిరాల మండలాలకు చెందిన 150 వైసిపి కుటుంబాలు యువనేత లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో పార్టీలో కొత్తగా చేరిన వారిని లోకేష్ పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తాడేపల్లి పట్టణానికి చెందిన నాయకులు ఎస్.రామశంకర్, బి.రవికుమార్ తో సహా 20 మంది, ఉండవల్లి గ్రామానికి చెందిన శింగంశెట్టి తేజోధర్, ఉప్పు సుబ్బారావు(నాని)తో సహా 20 మంది టిడిపిలో చేరారు. అదేవిధంగా దుగ్గిరాల మండలం కంఠంరాజు కొం డూరు గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామం నుంచి అనంత్ నెమలికంటితో సహా నలుగురు నాయకులు, శ్రీ కృష్ణ లెనిన్, గుమ్మడి గోపి, వలపర్ల రామారావు, కనపర్తి హరి , మల్లవరపు మాణిక్యాల రావు, ఆరుమల్ల సుబ్బారావు తో పాటు 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చట్టానికి ఎమ్మెల్యే, ఎంపీలు అతీతులు కారు



న్యూఢిల్లీ... పార్లమెంటు, శాసన సభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు.

దీనిపై 2019లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా?అనే అంశం ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని పీవీ నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది.తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి నేడు కీలక తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది.

***నాటి కేసులో ఏం జరిగింది..?***

1993లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రభుత్వం అవిశ్వాసాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలో జేఎంఎం ఎంపీగా ఉన్న శిబు సోరెన్ సహా ఇదే పార్టీకి చెందిన మరో నలుగురు ఎంపీలు లంచాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వీరి మద్దతుతో మైనార్టీలో ఉన్నప్పటికీ పీవీ ప్రభుత్వం గట్టెక్కింది. ఆ తర్వాత సోరెన్ సహా ఐదుగురు ఎంపీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు వెళ్లగా.. సోరెన్ బృందానికి ఊరట లభించింది. ప్రజాప్రతినిధులకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపునిస్తూ 1998లో అప్పటి ధర్మాసనం తీర్పు వెలువరించింది.లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వకూడదని నేడు సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. చట్టసభల్లో

సూర్య
విజయవాడ
మంగళవారం
5 మార్చి 2024





# రామోజీరావుతో ముఖ్యమంత్రి భేటీ

● తాజా పరిణామాలపై చర్చ ● తెలంగాణ అభివృద్ధిపై ఆరా
● లౌకికవాదమే శరణ్యం అని పేర్కొన్న రేవంత్ రెడ్డి
● ముఖ్యమంత్రి వెంట పాల్గొన్న వేం నరేందర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, చెరుకూరి కిరణ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదిలాబాద్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు చేరుకున్న సీఎం నేరుగా ఫిల్మ్ సిటీకి వెళ్లారు. గంటకుపైగా రామోజీతో వివిధ అంశాలపై చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్న తీరు, మారిన ప్రజాపాలన విధానాలపైనా మాట్లాడుకున్నారు.
అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.
ఈ భేటీలో సీఎం వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఈనాడు ఎండీ కిరణ్ ఉన్నారు.

# మోడీ ఎన్నికల శంఖారావం

● తెలంగాణలో రెండు రోజులపాటు పర్యటన ● అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, బహిరంగ సభలు ● విజయ సంకల్ప సభలో పాల్గొన్న మోడీ ● 400 సీట్లే లక్ష్యంగా ప్రచారం ● తెలంగాణ ప్రజల మద్దతు కావాలని కోరిన మోడీ ● అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్‌పై విమర్శనాస్త్రాలు ● బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా ఒరిగిందేమీ లేదని విమర్శలు ● 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు మరోవైపు విజయ సంకల్ప యాత్రలో భాగంగా నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొని ఆయన భారతీయ జనతా పార్టీ శ్రేణులను ఉత్సాహపరచడంతో పాటు బిజెపి వైపు ఓట్లు వేయించుకునేందుకు తన వంతు బాధ్యతగా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజులపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా రెండు సార్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితిని అవినీతి పార్టీ అంటూ పరిపాలన చేతకాని కాంగ్రెస్ పార్టీ అంటూ కాంగ్రెస్ విమర్శలు అందిస్తున్నారు. త్వరలో జగనున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లను గెలవాలని ప్రధాని అన్నారు. ఆదిలాబాద్ లో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ ఇది ఎన్నికల సభ కాదని, అభివృద్ధి ఉత్సవ సభ అని చెప్పారు. 15 రోజుల వ్యవధిలో 5 ఎయిమ్స్ లను ప్రారంభించామని తెలిపారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదని చెప్పారు. మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని మోదీ అన్నారు. దేశంలో 7 మెగా టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని ఇందులో ఒకటి తెలంగాణలో పెడుతున్నామని చెప్పారు. తెలంగాణలో సమ్మక్క సారక్క పేరుతో గిరిజన యూనివర్శిటీని స్థాపించామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఈ ప్రాజెక్ట్ విషయంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కవుతోందని చెప్పారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా పాలనలో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. గతంలో మీరు తిన్నారు. ఇప్పుడు మేం తింటాం అనే రీతిలో కాంగ్రెస్ ఉందని చెప్పారు. 140 కోట్ల మంది ప్రజలే తన కుటుంబమని ప్రజల కలలను సాకారం చేసేందుకు తాను పని చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పోయి, కాంగ్రెస్ వచ్చినా పాలనలో మార్పు లేదని ప్రధాని మోదీ మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లు రెండూ ఒకటేనని ఆరోపించారు. దోచుకోవడం, అబద్ధాలు చెప్పడం జూట్, లూట్ రెండే కుటుంబ పార్టీలకు తెలుసని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్తో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కవుతోందని కీలక వ్యాఖ్యలు చేసారు. దేశంలో త్వరలో 7 మెగా టెక్స్టైల్స్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రధాని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. గతంలో మీరు తిన్నారు, ఇప్పుడు మేం తింటాం అన్నట్లుగా వారి పరిస్థితి ఉందని దుయ్యబట్టారు. ఆదిలాబాద్లో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. 15 రోజుల్లో 5 ఎయిమ్స్ సంస్థలను ప్రారంభించామని, సమ్మక్క–సారక్క సెంట్రల్ ట్రైబల్ వర్సిటీని స్థాపించామని తెలిపారు. తెలంగాణ రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మోదీ గ్యారంటీ అంటే, కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ అని స్పష్టం చేశారు. పతీ క్షణం మీకోసం పని చేస్తానని మోదీ హామీ ఇచ్చారు. 140 కోట్ల ప్రజలే తన కుటుంబమని చెప్పుకొచ్చారు. ప్రజల కలల కోసమే: ప్రజల కలల సాకారం కోసం తాను పని చేస్తున్నాని వెల్లడించారు. రామమందిర ద్వారాలు తెలంగాణలో తయారయ్యాయన్నారు. రాముడి ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. వికసిత్ భారత్ కోసం బీజేపీ కృషి చేస్తుందన్నారు.

లోక్ సభ ఎన్నికలకు ఇంకా షెడ్యూలే రాలేదని, ఇది ఎన్నికల సభ కాదని అభివృద్ధి సభ అని చెప్పారు. ఈ పదిహేను రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో రెండు ఐఐటీలు, 3 ఐఐఎంలు, ఒక్క ఐఐఎస్, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని గుర్తు చేసారు. ఎన్నికలు వచ్చినవుడు ఎన్నికల గురించి చూసుకుందామని ప్రధాని వ్యాఖ్యానించారు. అబ్ కీ బార్ నాలుగు వందలపైన బీజేపీకి ఓటు వెయ్యాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని గ్రామగ్రామంలో యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు అందరూ కలిసి అబ్ కీ బార్.. చార్ సౌ పార్ అని నినదిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణలో సమ్మక్కసారక్క ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. మోదీకి గ్యారెంటీపై దేశంలో ప్రస్తుతం చర్చ నడుస్తోందన్నారు. పసుపు రైతులకు అన్ని తరవున మద్దతు ఇస్తామని ప్రకటించారు. తెలంగాణకు ఒక మెగాటెక్స్టైల్ పార్కు ఇచ్చామన్నారు. తప జీవితం తెరిచిన వుస్తకంగా ప్రధాని పేర్కొన్నారు. తాను చిన్నప్పుడే ఇల్లు విడిచిపెట్టానని తనకు ప్రత్యేక కలలు లేవన్నారు. నా దేశం నా కుటుంబం అన్న భావనతో ప్రజల కోసం తాను జీవిస్తున్నానని వివరించారు. అందరి ఆశీర్వాదం..ప్రేమ తనకు కావాలని మోదీ కోరారు.

# ఇది దోపిడీ సర్కార్

● ఎల్ఆర్ఎస్ పేరుతో దగా ● ప్రజల నుంచి 20వేల కోట్ల రూపాయలను దోచుకుంటున్న ప్రభుత్వం
● బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ తో సహ ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అందరు కూడా ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ప్రజల దగ్గర ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడిన విషయాన్ని కేటీఆర్ సాక్షాలతో సహా మీడియా ముందు ఉంచారు. ఈ మేరకు తెలంగాణ భవన్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అప్పటి సీఎల్పీ నేత ,ఇప్పటి ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ఎవరు ప్రభుత్వానికి డబ్బులు కట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి డబ్బులు దోచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని విమర్శించారు. మరి ఈరోజు రాష్ట్ర ప్రజల జేబుల నుంచి డబ్బులను దోచుకోవడానికే ఎల్ఆర్ఎస్ స్కీం అమలు చేస్తున్నారని కెటిఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద మార్చి 31వ తేదీ లోపల ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టాలని దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్ కాల్స్ చేయడం జరుగుతుందని, మరీ ఇది రాష్ట్ర ప్రజల రక్తాన్ని తాగడం కాదా అన్నారు. ఒక ఒకప్పుడు నో ఎల్ఆర్ఎస్ – నో బీఆర్ఎస్ అన్న ఉత్తంకుమార్ రెడ్డి ఈరోజు ప్రజలకు ఏం సమాధానం చెప్తారని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పుడు ప్రజలు నో కాంగ్రెస్ అంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అప్పుడు ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని తెలిపిన ఉత్తంకుమార్ రెడ్డి, ఈరోజు ప్రభుత్వం అడ్డగోలుగా రాష్ట్ర ప్రజల దగ్గర ఎల్ఆర్ఎస్ పేరుతో డబ్బులు లాక్కోవడం పైన స్పందించాలని డిమాండ్ చేశారు. ఇదే ఎల్ఆర్ఎస్ అంశం పైన మంత్రి సీతక్క మాట్లాడుతూ డబ్బులు దోచుకోవడానికే ఎఆర్ఎస్ పెట్టారని మాట్లాడింది, మరి ఈరోజు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ కార్యక్రమం పైన కోర్టులో కేసు వేసిన మరో మంత్రి కోమటిరెడ్డి ఇప్పుడు ఆ కేసును వెనక్కి తీసుకున్నారా లేదా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పైన మరోసారి ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ కేసు వేస్తారా అనే విషయాన్ని తెలియజేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీల అన్నింటిని తూ.చా తప్పకుండా అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సర్కారు బడిలో చదివే ఈ స్థాయికి ఎదిగా

● రైతును రాజుగా చేసే పాలనకు నాంది
● సీఎం రేవంత్‌రెడ్డి ● లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాల అందజేత




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలోనే చదివి తాను ఈ స్థాయికి ఎదిగానని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో లెక్చరర్లు, టీచర్లు ఉద్యోగాలకు ఎంపికైన 5,192 మందికి నియామక పత్రాలను ఆయన అందజేశారు. మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలోనే రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడిందని చెప్పారు.

తెలంగాణ సాధనలో నిరుద్యోగులు, యువత పాత్ర ఎంతో గొప్పది. వారి త్యాగాలు, బలిదానాలతోనే స్వరాష్ట్రం సాకారమైంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే న్యాయం జరుగుతుందని భావించారు. కానీ, కుటుంబ పాలనలో యువత ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల పదవులు ఊడగొడితేనే.. తమకు ఉద్యోగాలు వస్తాయని యువత భావించారు. అనుకున్నట్టే చేయడంతో.. ఇప్పుడు ఉద్యోగాలు వస్తున్నాయి. నాకు ఇంగ్లీష్ రాదని కొందరు అవహేళన చేస్తున్నారు. నేను జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివా. గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ పాఠశాలల్లో చదవలేదు. వేలాది గురుకులాలు నిర్మించామని గత పాలకులు గొప్పగా చెబుతున్నారు. ఎక్కడా వాటికి శాశ్వత భవనాలు నిర్మించలేదు.



వసతులు లేని అద్దె భవనాల్లో పేద విద్యార్థులు అవస్థలు పడ్డారు. రేషనైలేజేషన్ పేరిట కేసీఆర్ 6 వేల పాఠశాలలను మూసివేశారు. కులవృత్తుల వారి పిల్లలు ఆ పనులే చేసుకోవాలని భావించారు. పేదలు గొర్రెలు, బర్రెలు, చేపలు మాత్రమే పెంచాలనట్టుగా వ్యవహరించారు. ఆయన మనవడి పెంపుడు కుక్క చనిపోతే వెటర్నరీ డాక్టర్ మీద కేసీఆర్ కేసు పెట్టారు అని విమర్శించారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమానికి సోమవారం తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. నాణ్యమైన విద్యను విద్యార్థిని ,విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ మేనేజ్మెంట్ ను గుత్తా సుఖేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్. యల్. సి. , ఎమ్ సి కోటిరెడ్డి, గుర్రంపోడు ఎంపిపి పాల్వాయి వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష రుచి చూపుదాం

● పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటుదాం ● కరీంనగర్ తర్వాత ఖమ్మంలో బహిరంగ సభ
● బిఆర్ఎస్‌తోనే తెలంగాణ భవిష్యత్తు ● కయ్యాలమారి కాంగ్రెస్‌తో మనకే లాభం
● కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు ● కవిత సహా నలుగురితో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. తాజాగా, సోమవారం లోక్సభ ఎన్నికల కార్యాచరణలో భాగంగా ఖమ్మం, మహబూబాబాద్ నియోజకవర్గాల నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ భవన్లో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్రావు, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వర రావు, కవిత పాల్గొన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీలు, సీనియర్ నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోక్సభ ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి మొదటి జాబితాను ప్రకటించారు పార్టీ అధినేత కేసీఆర్. నాలుగు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత వెల్లడించారు. కరీంనగర్ నుంచి బీ వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత బీఆర్ఎస్ తరఫున బరిలో దిగనున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ పెట్టుకుందామని శ్రేణులకు చెప్పారు. నేతలు కలిసికట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదన్నారు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో విసుగు ప్రారంభమైందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారన్నారు కేసీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వంలో



అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయని, అంశాల కోసం మనం వెతుక్కోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వమే మనకు ఎజెండా ఇస్తుందని ,ప్రభుత్వానికి ప్రతిపక్ష రుచి చూపుదాం అన్నారు. రాబోయే కాలం మనదే అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు కేసీఆర్. గత రెండు రోజులుగా ఆయా లోక్సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో చర్చించి, సమష్టి నిర్ణయం ప్రకారం ఏకగ్రీవంగా ఎంపికైన నలుగురు అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. పార్టీ అభ్యర్థులకు అధినేత శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఇలావుంటే, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సోమవారం నాటి సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. ఆయన ఆదివారం కుటుంబసభ్యులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ కీలక సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయన కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# పర్యవేక్షణ లేక దెబ్బతిన్న కాలువలు

● ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు ఇబ్బందులు
● మాజీ మంత్రి కడియం శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అశ్వారావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ పనులను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం పరిశీలించారు. బతుకమ్మ కుంట నీళ్లు ,నెల్లుట్ల చెరువు సైఫాన్,కలెక్టరేట్ దగ్గర నుండి సైఫాన్ 17.30 కి.మీ,16 ఎల్,ఓటి పాయింట్,నెల్లుట్ల ప్రధాన కాలువను సందర్శించి దిగువ భూములకు నీరు సరఫరా అయ్యే మార్గాల గురించి ఆరా తీశారు. లింగాలఘనపూర్ మండలంలోని గ్రామాలకు నీటి సౌకర్యం కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.
కాల్వల మీదుగా తానే స్వయంగా పర్యటించి కాల్వల ప్రక్కన ఉన్న చెట్లను పొదలను,తొలగించాలన్నారు. పర్యవేక్షణ లేక కాల్వలో చెట్లు ముళ్ళ పొదలు పెరిగాయన్నారు. తుంగ తీయకుండా మట్టి తీయకుండా నీళ్లను వదలదం సరైంది కాదన్నారు. అధికారుల అలసత్వం , కాంట్రాక్టర్ల అలసత్వం తో పనులు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే జనగామ పట్టణం నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ ని నెల్లుట్ల చెరువులో కలవడం వల్ల కలుషితమవుతుందన్నారు. దీని పై తగిన చర్యలు తీసుకొని చెరువు లో నీళ్లు కలుషితం కాకుండా కాపాడాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రైతులను మర్చిపోయిందన్నారు. వ్యవసాయానికి కావల్సిన 24 గం. ల కరెంట్ అందించడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక జడ్పీటీసీ,ఎంపీపీ లు,స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు,నీటి శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం స్టార్ట్ చేసిన ఈటల

● కూకట్ పల్లిలో పార్టీలకతీతంగా ప్రముఖులను కలిసిన ఈటల రాజేందర్ ● సానుకూలంగా స్పందించిన కూకట్ పల్లి పెద్దలు ● బిజెపి సీనియర్ నేత నాయినేని సూర్యప్రకాష్ రావు ● మున్సిపల్ మాజీ ఛైర్మన్ సిహెచ్ హనుమంతరావులతో చర్చలు ● మల్కాజ్‌గిరిలో గెలుస్తానని ధీమా వ్యక్తం చేసిన ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మల్కాజ్ గిరి పార్లమెంటు ఈటెల రాజేందర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ అప్పుడే ఎన్నికల ప్రచారం స్టార్ట్ చేశారు. సోమవారం కూకట్ పల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ రావు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ కు నాయినేని సూర్యప్రకాశ రావు స్వాగతం పలికే శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం కూకట్ పల్లి మున్సిపల్ మాజీ ఛైర్మన్ చింతపట్ల హనుమంతరావు ఇంటికి వెళ్లారు. పలుమార్లు ఎమ్మెల్యే మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ గజ్వేల్ స్థానాల్లో పోటీ చేసి రెండు చోట్ల పరాజయం పాలయ్యారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా ఈటెల రాజేందర్ వ్యూహాత్మకంగా వ్యవహరించి మల్కాజ్ గిరి నియోజకవర్గం లోని ప్రముఖులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త తన స్నేహితుడు ఆర్సనపల్లి జనార్దన్ రావు ఇంటికి వచ్చి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. జనార్దన్ రావు సానుకూలంగా స్పందించి తన సహచర మిత్రులను, కొంతమంది కూకట్ పల్లి పెద్దలను పిలిచి ఈటల రాజేందర్ ను పరిచయం చేసి ఆయనను గెలిపించాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత ఈటల రాజేందర్ తనదైన శైలిలో ముందుగానే తనకు మద్దతు ఇవ్వాలని మిత్రులను పెద్దలను విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే నియోజకవర్గాల వారీగా ఈటల రాజేందర్ అన్ని వర్గాలను కలిసి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా విజయకేతనం ఎగురవేయాలని యోచిస్తున్నారు. ఈటెల రాజేందర్ కూకట్ పల్లి లో పెద్దలను కలవడానికి వచ్చిన సమాచారం తెలియడంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అలా కంటే ముందుగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందస్తుగా ప్రచారాన్ని ప్రారంభించడంతో పార్టీ శ్రేణుల్లో



సైతం నూతన ఉత్సాహం వెల్లివిరిస్తోంది. వివేకానంద నగర్ కాలనీలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తనకు మద్దతు తెలపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా నియమితులైన ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈటల రాజేందర్ కి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, మల్కాజిగిరి ఎంపీ గా ఈటెల రాజేందర్ ని గెలిపించి మోడీకి బహుమతిగా అందిస్తామని అన్నారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి నాయకులు నాయినేని పద్మారావు, వడ్డేపల్లి శ్రీనివాస రావు, షేక్ షాజహాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చేసిన నేరానికి, ఆరోపణలు మోపపడ్డ దానికి కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో పొందుపరచబడి రిమాండ్‌కు పంపబడిన ఖైదీలు సుదీర్ఘకాలపు జైలు శిక్షతో మానసికంగా కుంగిపోయి అనారోగ్యంపాల్కై జీవితం మీద విరక్తి చెందుతున్నారు. అందులో అధికారులు, అగ్రనాయకులన్న తేడాలేదు. నలభై, యాభై సంవత్సరాల క్రితం సామాన్య ప్రజలలో నేరచరితులు తక్కువ. ఆంగ్లేయుల పాలనలో స్వాతంత్ర్య పోరాటం చేసిన భారతీయ నాయకులెందరినో అకారణంగానే జైళ్ళలో బంధించారు. వారందరూ పోరాటాలు తప్ప ఎటువంటి నేరాలు చేయలేదు. జైలు శిక్ష అనుభవిస్తున్న కాలంలో గాంధీ, నెహ్రూ, వాజ్‌పాయ్, లాంటి చాలామంది నాయకులు మానవాళి సంస్కరణకు అనేక విశిష్ట రచనలు చేశారు. కాలక్రమేణా వచ్చిన మార్పులతో ఇప్పుడిప్పుడే విదేశాల్లోను, మనదేశంలో కూడా చాలాచోట్ల శిక్షాకాలంలో ఖైదీలతో పనిచేయిస్తూ ఉపాధి కూడా కల్పిస్తూ సరైన మార్గంలో నడిచే విధంగా కొత్త ఆలోచన చేస్తుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. కొన్నిచోట్ల చిన్న చిన్న కుటుంబ తగాదాలు, ఆర్థిక నేరాలకు పాల్పడ్డవారిని కూడా కరుడుగట్టిన నేరస్థుల మధ్య ఉంచి అగౌరవంగా చూడడం, కొన్ని

## శిక్ష నేరస్థులను సంస్కరించేలా ఉండాలి

సందర్భాల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, జైల్లో మరుగుదొడ్లు కడిగించడం లాంటి పనులు చేయిస్తూ వారు మానసికంగా కృంగిపోయేలా చేస్తున్నారు. క్షణికావేశంలో నేరం చేసి పశ్చాత్తాపానికి కూడా అవకాశంలేక జైలుశిక్ష అనుభవిస్తున్న వారి మానసిక వేదన ఆత్మహత్యా సదృశం. నేర స్వభావంతోనే నేరం చేసినా వారి దుష్ప్రవర్తన జైలు శిక్షా కాలంలో మానసిక పరివర్తన చెంది మంచిగా మారాలనేది భారతీయ శిక్షాస్మృతిలో అంతర్లీనంగా ఉన్న సందేశం. బయట తప్పించుకు తిరుగుతున్న వారంతా క్లీన్ ఇమేజ్‌తో మంచివారని, జైల్లో ఉండేవాళ్ళంతా కరుడుగట్టిన నేరస్థులని భావించే వీలులేదు. ఇదంతా ఒక ఎత్తయితే తమకు నచ్చని వ్యక్తులమీద కేసులు బనాయించి జైలు శిక్ష వేయించాలనే సంస్కృతితో అనేకమంది జైలుపాలవుతున్నారు. అన్యాక్రాంతంగా కేసులు పెట్టడం కూడా ప్రత్యక్షంగా కనపడని నేర ప్రవృత్తే. కానీ దానికి శిక్షలేదు. సామాన్యులకైతే జైల్లో సౌకర్యాల లేమితో నరకం చూపిస్తారు. న్యాయవాదుల ఖర్చు భరించలేక, బెయిలు రాక సుదీర్ఘకాలం జైల్లోనే మగ్గుతున్న వారు కొందరైతే జడ్జీల కొరతతో పనివత్తిడితో, విచారణలో ఋజువులు దొరకక న్యాయస్థానాల్లో వాయిదాలు పడుతూ జైల్లోనే గడుపుతున్నవారు కొందరు. సత్వర న్యాయం లేదా సత్వర శిక్ష అమలు జరిగితే జైళ్ళపై వత్తిడి తగ్గుతుంది. నాసిరకపు తిండి, అపరిశుభ్ర పరిసరాలతో మూకుమ్మడిగా రోగాలబారిన పడుతున్నారు. ఇటీవల లక్నో జైల్లో ఏకంగా 60 మందికి పైగా ఎయిడ్స్ బారిన పడడం దేనికి సంకేతం. హత్యలు, మానభంగాలు, ఉగ్రవాద చర్యలకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర శిక్షలు అమలు జరగాలి. కేంద్ర న్యాయ శాఖ, కోర్టులు, మేధావులు ఈ దిశగా ఆలోచించి కేసును బట్టి విచారణకు గరిష్ట కాలపరిమితి నిర్ణయించాలి. సుదీర్ఘకాలపు శిక్షలు మనిషి జీవితకాలాన్ని హరించివేసినట్లే. కాలయాపన నేర తీవ్రత కూడా హెచ్చుతగ్గులకు కారణవ-ువుతుంది. విచారణ పేరుతో సంవత్సరాల తరబడి నాయకులైనా, సామాన్యులైనా ఎవరైనా జైళ్ళలో మగ్గడం దేశ సార్వభౌమత్వానికి సరైన సంకేతం కాదు. జైళ్ళలో సౌకర్యాల లేమిపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలి. స్టేషన్‌లోనే పరిష్కరింపబడే కేసులు రిమాండు దాకా రాకుంటే జైళ్ళకు కొంత వెసులుబాటు కలుగుతుంది. ప్రభుత్వ పర్యవేక్షణలో ఖైదీలకు ఊరికే వెట్టిచాకిరీ కాకుండా ఉపాధి కల్పన చూపించి, నేరచరితులను సంస్కరించే సంస్కరణాలయాలుగా జైళ్ళు మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# వై నాట్ 175 దిశగా పావులు కదుపుతున్న వైసీపీ

టి.వి. రమణ మూర్తి
9441567516

■ గెలుపు గుర్రాలపై గురి పెట్టిన జగన్ ■ ఇప్పటికే తొమ్మిది జాబితాల విడుదల ■ ■ సర్వేలు, మంతనాలు, వ్యక్తి గత సమాచారం ఆధారంగా ఎంపికలు ■ స్వపక్ష, విపక్షాల్లోనూ చర్చనీయాంశంగా జగన్ స్ట్రాటజీ
■ విశాఖను బొత్స కుటుంబానికి కేటాయించడం వెనుక పెద్ద వ్యూహం
■ రెండు జిల్లాల అభ్యర్థుల గెలుపు సునాయాసమన్న ధీమా

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైఎస్సార్‌సీపీ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం అవుతోంది. రాష్ట్రంలోని అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లకు సంబంధించి తొమ్మిది జాబితాలను ఇప్పటికే విడుదల చేసింది. సర్వేలు, మంతనాలు, వ్యక్తి గత సమా చారం తదితర అంశాల ఆధారంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వై నాట్ 175 దిశగా గెలుపు గుర్రాలే లక్ష్యంగా కసరత్తు చేస్తున్నారు. అవసరమైన చోట తనకు అత్యంత సన్నిహితులైన వారిని కూడా పక్కనపెట్టి కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నారు. పనితీరు సక్రమంగా లేదనిపిస్తే నిర్దాక్షిణ్యంగా తప్పిస్తున్నారు. సామాజిక, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కొంతమందికి వేరే నియోజకవర్గాల్లో అవకాశం కల్పిస్తున్నారు. సిటింగ్ ఎంపీలను ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో దించుతున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక వెనుకనున్న జగన్ స్ట్రాటజీ స్వపక్ష, విపక్షాల్లోనూ చర్చనీయాంశంగా ఉంది.

వై నాట్ 175 లక్ష్యంలో భాగంగానే ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో ఇంత పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నారంటే నిర్వివాదాంశంగా చెప్పవచ్చు. ఎంపీ అభ్యర్థుల విషయంలోనూ జగన్ ఆచితూచి అడుగులు వేస్తుండటం అంతుబట్టని విషయంగా పరిశీలకులు భావిస్తున్నారు. జమిలి ఎన్నికల నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ కు పెద్ద అవకాశం ఉండదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన పార్టీ అభ్యర్థి లేదా ఆ పార్టీ గుర్తుకు ఓటు వేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎక్కడో ఒకటి, రెండు చోట్ల తప్పించి ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఓటర్లు పెద్దగా పరిగణనలోకి తీసుకోరు. అయినప్పటికీ జగన్ తన పార్టీ ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం వెనుకనున్న బలీయ మైన కారణాలను తోసిపుచ్చలేం. వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జనవరి 27న రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నం నుంచి ఎన్నికలకు "సిద్ధం" అనే నినాదంతో పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఓడరేవు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. కేడర్ ను ఎన్నికలకు సిద్ధం చేశారు. వేరొక వైపు సెగ్మెంట్‌లకు ఇన్‌చార్జ్‌లను ముందుగానే నామినేట్ చేశారు. వారు ముందుగానే అవసరమైన గ్రౌండ్‌వర్క్‌ను, ప్రచారాన్ని చేపట్టవచ్చని భావించారు. అధినేత ఆశించినంతగా ఆయా నియోజకవర్గాల్లో ప్రచారం సాగడం లేదు. అందుకు కార ణాలు కోకొల్లలుగా చెప్పుకోవచ్చు. ఇన్చార్జిలకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు లేకపోవడం, సిటింగ్ ఎమ్మెల్యేలు సహకరించకపోవ డం, స్థానికేతరులు అనే భావన తదితర అంశాలను రాజకీయ విశ్లేషకులు ఎత్తిచూపుతున్నారు. రాష్ట్రంలో చాలా మంది ఇన్‌ఛార్జ్‌లు తమకు కేటాయించిన నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు నిరాసక్తత చూపుతుండటం కూడా ఒక కారణం అవుతోంది. విశాఖ పార్లమెంటు స్థానాన్ని పరిశీలిస్తే..మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు ప్రధానంగా తొలుత వినిపించింది. అనకాపల్లి ఇన్చార్జి బాధ్యతల నుంచి తప్పించి వేరొకరికి అప్పగించడం, అమర్నాథ్‌ను రిజర్వులో పెట్టడంతో కచ్చితంగా విశాఖ లోక్ సభ స్థానం కోసమేనని టాక్ బాగా నడిచింది. గత ఎన్నికల్లో ఎంవివి సత్యనారాయణ ఎంపీగా పోటీ



చేసి గెలుపొందారు. కానీ ఈసారి ఆయన శాసనసభ స్థానానికి పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. దీంతో ఆయనకు విశాఖ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి ఆయన పోటీ చేయనున్నారు. అమర్నాథ్ ను పక్కన పెట్టి, విశాఖ పార్లమెంట్ స్థానం కోసం కొత్త అభ్యర్థిని వైసిపి అన్వేషించింది. రకరకాల పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ సామాజిక, ఆర్థిక, అంగ బలంతో పాటు స్థానిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వైసిపి హై కమాండ్ విజయనగరం మాజీ ఎంపీ, మంత్రి బొత్స సత్యనారాయణ భార్య బొత్స ఝాన్సీలక్ష్మిని విశాఖ పార్లమెంటు అభ్యర్థిగా నియమించింది. బొత్స కుటుంబానికి విజయనగరం జిల్లాలో రాజకీయంగా మంచి పట్టు ఉంది. వారి సొంత సెగ్మెంట్‌లలో వారికి గణనీయమైన రాజకీయ పలుకుబడి ఉంది. ఉత్తరాంధ్రలో బీసీలకు పెద్ద పీట వేసామని చెప్పేందుకు వీలుగా విశాఖ నియోజక వర్గాన్ని బీసీ నేత అయిన బొత్స కుటుం బానికి కేటాయించిందనేది నిర్వివాదాంశం.

ఇందుకు అనుగుణంగా ఒక కుటుంబానికి ఒకే టిక్కెట్ అనే అంశాన్ని పక్కన పెట్టి ఆ కుటుంబానికి ఏకంగా విశాఖ ఎంపీ టిక్కెట్‌తో సహా కొన్ని శాసనసభ స్థానాలు కూడా ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇందుకు మరో కారణం కూడా లేకపోలేదు. విజయనగరం, విశాఖ జిల్లాలలోని అభ్యర్థులకు బొత్స కుటుంబం అన్ని విధాలా అండగా ఉంటుందని భావించడమేనని రాజకీయ పరిశీలకులు చెపుతున్న మాట. వైసీపీ అభ్యర్థులుగా నామినేషన్ల దాఖలు చేసిన నాటి నుంచి బొత్స గైడ్ చేయనుండటంతో అభ్యర్థులకు "యాక్సెసిబిలిటీ మరియు అంగీకారయోగ్యత" ఉంటుందని, తక్కువ ర్యాంక్ ఉన్నా నెగ్గుకు వచ్చేందుకు అవకాశం కలుగుతుందని కార్యకర్తలే చెపుతున్న మాట. విశాఖ, విజయనగరం జిల్లాలో ఎక్కువగా మెజారిటీ సామాజికవరానికి, అందునా వెనుకబడిన తరగతి (బీసీ) వర్గానికి చెందినవారికే అవకాశం కల్పిస్తే రెండు పార్లమెంట్ సెగ్మెంట్‌లలోని అసెంబ్లీ స్థానాలలోనూ గెలవడానికి ఆస్కారం ఉంటుందని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఆ నేపథ్యంలోనే మంత్రి బొత్స విశాఖలో సిటింగ్ వేయడంతో పాటు, ఆయన భార్య ఝాన్సీ లక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని శ్రీకారం చుట్టడం చకచకా చోటు చేసుకున్న పరిణామాలుగా తెలుస్తున్నాయి.

### విశాఖలో అందరూ నాన్ లోకలే..

విశాఖ పార్లమెంటు స్థానానికి ఇప్పటివరకు పోటీ చేసి గెలుపొందిన వారిలో అందరూ నాన్ లోకల్ కావడమే విశేషం. ఇక్కడ నుంచి లోక్సభకు ప్రాతినిధ్యం వహించిన వారిలో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, సుబ్బిరామిరెడ్డి నెల్లూరు జిల్లా వాసులు కాగా... ముంబాయికి చెందిన ఉమా గజపతిరాజు ఓసారి ఇక్కడి నుంచి లోక్సభకు ప్రాతినిధ్యం వహించారు. ఎం వివిఎస్ మూర్తి వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన వ్యక్తి కాగా.... హరిబాబు, పురందేశ్వరి ప్రకాశం జిల్లాకు చెందినవారు. ఇక సిట్టింగ్ ఎంపి ఎం వి వి సత్యనారాయణది పశ్చిమగోదావరి జిల్లా. 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తల్లి విజయమ్మ ఇక్కడ నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. గత ఎన్నికల్లో జేడీ లక్ష్మీనారాయణ కూడా ఇక్కడి నుంచే పోటీ చేసి ఓడిపోయారు.

### ఏడు నియోజకవర్గాలు కీలకమే ..

విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కో నియోజకవర్గానిది ఒక్కో స్వభావం.. ఒక్కో సామాజిక వర్గం ఒక్కోచోట ఆధిపత్యం కలిగి ఉంటాయి.. విశాఖ నగర పరిధిలో ఉండే విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ నియోజకవర్గాలతో పాటు గాజువాక, భీమిలి, ఎస్ కోట నియోజకవర్గాలు విశాఖపట్నం పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోకి వస్తాయి. విశాఖ దక్షిణంలో మత్స్యకారులు.. పశ్చిమలో గవర, కాపు సామాజిక వర్గాలు.. ఉత్తరంలో రాజులు, తూర్పులో యాదవులు ఈ నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను నిర్ణయించే స్థాయిలో ఉంటారు. ఇక భీమిలిలో క్షత్రియ,కాపు సామాజిక వర్గాలు, గాజువాకలో కాపు, యాదవ, రెడ్డిక సామాజిక వర్గాలు, ఎస్ కోటలో కాపు క్షత్రియ సామాజిక వర్గాలు డిసైడ్ ఫ్యాక్టర్ గా ఉంటాయి.

### ఝాన్సీ కోసం బొత్స ఫీల్డింగ్..

అధికార వైసిపి నుంచి విశాఖపట్నం పార్లమెంటు స్థానానికి సీటు ఖరారు అయిన బొత్స ఝాన్సీ గెలుపు కోసం మంత్రి బొత్స సత్యనారాయణ ఫీల్డింగ్ సెట్ చేస్తున్నారు. ఇప్పటికే పార్లమెంటు పరిధిలోగల అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలతో భేటీ అయ్యారు. విశాఖ నగరం నడిబొడ్డున సిరిపురం సెంటర్లో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి మంతనాలు కానిస్తున్నారు. ఓవైపు ఝాన్సీ ప్రచారంలో ఉండగా... మరోవైపు తెరవ వెనక రాజకీయాలు మొత్తం సత్యనారాయణ నడిపిస్తున్నారు. ఉత్తరాంధ్ర పై మంచి పట్టున్న బొత్స సత్యనారాయణ ప్రతీ నియోజకవర్గం నుంచి తన సతీమణికి మెజారిటీ ఓటింగ్ పడే విధంగా స్కెచ్ వేస్తున్నారు. మరి కొద్ది రోజులలలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో అప్పుడే పందెం రాయుళ్లు కూడా ఈ స్థానంపై వరుస పందాలు ఆరంభించేసారనే వార్తలు వస్తున్నాయి. మరి ఫలితాల నాటికి గెలుపు విశాఖలో ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

# 'హస్తం' పార్టీలో కనిపిస్తున్న ఆత్రం'?



■ గెలుపు గుర్రాలకు కాంగ్రెస్ గాలం ■ బలమైన అభ్యర్థితోనే ఆదిలాబాద్ స్థానం కైవసం
■ ఇప్పటికే పక్కపార్టీ నేతలపైనా గురి ■ 'ఘర్ వాపసీ' పేరిట 'సక్కు'కు ఆహ్వానం
■ ఎంపీ టికెట్ పైనే అంతా డిపెండ్

-ఫిరోజ్ ఖాన్
9640466464

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి డబుల్ డిజిట్ సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్.. చేరికలకు ప్రాధాన్యత నిస్తోంది. అందులో భాగంగా గతంలో పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలకు 'ఘర్ వాపసీ' పేరిట ఆహ్వానం పలుకుతోంది. బీజేపీ సిట్టింగ్, బీఆర్ఎస్ బలంగా ఉన్న ఆదిలాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోవాలంటే బలమైన నేతను బరిలో దింపాలని భావిస్తున్నది. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును రాష్ట్ర నాయకత్వం సంప్రదించినట్లు తెలిసింది. అయితే 'ఎంపీ టికెట్ ఇస్తేనే' అనే షరతును ఆత్రం సక్కు పెట్టినట్లు సమాచారం.

### ఆదివాసీల్లో బలమైన నేతగా గుర్తింపు

ఆత్రం సక్కుకు ఆదివాసీల్లో బలమైన నేతగా గుర్తింపు ఉన్నది. ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి ఆయన 2004-09, 2018-23 పీరియడ్లలో రెండు సార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించారు. తెలంగాణ రాక ముందు ఒకసారి, తెలంగాణ వచ్చాక మరోసారి కాంగ్రెస్ తరఫునే ఎన్నికయ్యారు. సౌమ్యుడిగా ఆయనకు పేరున్నది. సమస్యలపరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఆదివాసీల్లో గుర్తింపు ఉన్నది.

### గత ఎన్నికల్లో టికెట్ నిరాకరించిన బీఆర్ఎస్

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన ఆత్రం సక్కు ఆ తరువాత రాజకీయ పరిణామాలతో ఆ పార్టీని వీడారు. అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ లో చేరారు. అయితే అప్పుడు ఆత్రం సక్కు చేతిలో ఓడిపోయిన కోవ లక్ష్మిని అధిష్ఠానం జడ్పీ చైర్మన్ ను చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఆత్రం సక్కునే పోటీలో ఉంటారని అంతా భావించారు. అయితే అధిష్ఠానం కోవలక్ష్మికి టికెట్ కేటాయించింది. ఆ సమయంలో ఎంపీ టికెట్ ఇస్తారని ఆయనకు హామీ ఇచ్చారనే చర్చ జరిగింది. ఆ ఎన్నికల్లో కోవలక్ష్మి గెలుపు కోసం ఆత్రం సక్కు కృషి చేశారు.

### బలమైన నేత కోసం కాంగ్రెస్ గాలింపు..

రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కోసం తీవ్ర పోటీ ఉన్నది. రాజకీయ నాయకులతో పాటు ఆఫీసర్లు, రియల్టర్లు, డాక్టర్లు, లాయర్లు అంతా పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సైతం బలమైన నేత కోసం వెతుకుతున్నది. ఎంపీ సెగ్మెంట్ లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ ఓట్ల పరంగా చూస్తే కాంగ్రెస్ మూడో స్థానంలో ఉన్నది. దీంతో బలమైన నేతను బరిలో దింపితే తప్ప ఆదిలాబాద్ స్థానాన్ని కైవసం చేసుకోలేమని భావిస్తున్నది. ఈ పరిస్థితుల్లోనే పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆత్రం సక్కును సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నది.

ఈ సారి 'బోథ్' ఫార్ములా

గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అనుసరించిన ఫార్ములాను ఈ సారి తాము అవలంభించాలని కాంగ్రెస్ భావిస్తున్నది. నేరడిగొండ జడ్పీటీసీగా ఉన్న బీఆర్ఎస్ నేత అనీల్ జాదవ్‌ను కాంగ్రెస్ నుంచి బోథ్ నియోజకవర్గంలో బరిలో దింపాలని కాంగ్రెస్ భావించింది. ఈ విషయాన్ని గ్రహించిన బీఆర్ఎస్ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సైతం పక్కన పెట్టి అనీల్ జాదవ్ కు టికెట్ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ఇతర నేతలను వెతుక్కొని బరిలో నిలపాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో అనీల్ జాదవ్ విజయం సాధించగా, కాంగ్రెస్ మూడో స్థానంతో సరిపెట్టు కోవాల్సి వచ్చింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఆత్రం సక్కును ఎంపీ బరిలో నిలపాలని భావిస్తున్నది. ఆయనకు విజయావకాశాలు కనిపిస్తుండ డంతో.. ఆత్రం సక్కును తమ పార్టీలోకి తీసుకొని బరిలో నిలిపితే ఎలా ఉంటుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఆలోచి స్తున్నట్లు తెలిసింది. ఓసారి సర్వే నిర్వహించిన తర్వాత.విజయావకాశాలను బట్టి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. టికెట్ కన్ఫామ్ చేస్తేనే కాంగ్రెస్ లోకి వస్తానని ఆత్రం సక్కు కాంగ్రెస్ రాష్ట్రనాయకత్వానికి స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే ముందుగా పార్టీలోకి రావాలని, ఆ తర్వాత సర్వేలు, విజయావకాశాలను బట్టి టికెట్ కేటాయింపు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఆత్రం సక్కుకు కాంగ్రెస్ చెప్పినట్లు సమాచారం. ఎంపీ టికెట్ ఇవ్వకపోయినా.. ఇతర అనేక అవకాశాలు ఉన్నాయని.. పార్టీలోకి రావాలని సూచించినట్లు తెలిసింది. అయితే ముందుగా టికెట్ పై స్పష్టత వస్తేనే.. చేరాలా వద్దా అనే దానిపై డిసిషన్ తీసుకోవచ్చని ఆత్రం సక్కు కాంగ్రెస్ కు చెప్పినట్లు సమాచారం.

# క్రమక్రమంగా ఖాళీ అవుతున్న వైసిపి!



■ ఇప్పటికే ఆరుగురు ఎంపిలు పార్టీ నుంచి జంప్ ■ పది మంది పైగా ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు అదే బాట
■ విడుదలవుతున్న జాబితాలే ఆ పార్టీ అస్థిరతకు నిదర్శనం ■ అహంకారం,అరాచకం,నియంతృత్వం వల్లే నేటి పరిస్థితి
■ అండగా నిలబడినవారు సైతం చెపుతున్న మాట నీకో దండం

- నీరుకొండ ప్రసాద్
9849625610

వైసిపి లోకీలకనేతలు పార్టీని వీడి వెళ్లి పోవడంతో వైసిపి ఖాళీ అవుతుంది.ఆ పార్టీని ఇప్పటికే ఆరుగురు ఎంపిలు, పది మంది పైగా ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు వీడగా,మరికొందరు పార్టీకి దూరంగా ఉండటానికి సిద్ధమైనట్లు సమాచారం. ఎన్నికల్లో పోటీ చెయ్యడానికి అభ్యర్థులు కరువై అగచాట్లు పడుతున్నది అధిష్టానం. వైసిపిలో ఎవరు ఉంటారో, ఎవరు పోతారో తెలియని విచిత్ర పరిస్థితి నెలకొన్నది. ఇన్‌చార్జ్‌ల బదిలీలు, సీట్ల వ్యవహారం వైసీపీలో అంతా గందరగోళంగా మారింది. పార్టీ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలు వారికే రివర్స్ కొడుతున్నాయి.జగన్ కి వీరవిధేయులుగా ఉన్నవారే తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు నిలబడి దండం పెట్టి, శాపనార్థాలు పెట్టి పార్టీని వీడారు. భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి అహంకారం,అరాచకం, నియంతృత్వంతో పాలన సాగించడం వల్ల నే ఫ్యాన్ రెక్కలు ముక్కలు అవుతున్నాయి .ఇన్నాళ్లు తనకి అండగా నిలబడినవారు నీకో దండం అంటూ ఎందుకు వెళ్లి పోతున్నారో సమాధానం జగన్ చెప్పాలి. ఇప్పటి వరకు 9 జాబితాలు విడుదల చేసినా మార్చిన జాబితానే మళ్ళీ,మళ్ళీ మార్చడం చూస్తుంటే వైసిపిలో నెలకొన్న అస్థిరతకు అద్దం పడుతుంది. ఎవరు ఏ నియోజక వర్గంలో పోటీలో నిలుస్తారో చెప్పలేని పరిస్థితి. జగన్ రెడ్డి నిజస్వరూపాన్ని వైసీసిపి నాయకులు గుర్తించారు. పాలన ప్రజా కంటకంగా మారినప్పుడు పాలకుడికి వ్యతిరేకంగా బాధితులు అంతా ఏకమవుతున్నారు .జగన్ ప్యాక్షనిస్టు పోకడ వల్ల నష్టపోయిన వారందరు ఏకమవుతున్నారు. రాష్ట్రాన్నిజగన్ రక్షిస్తున్నారో,భక్షిస్తున్నారో వైసిపి నాయకులకు అర్థం అయింది.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లో వైసీపీ ని వీడి వేలాది మంది వైసిపి కార్యకర్తలు టీడీపీ కండువా కప్పుకుంటున్నారు. వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ పార్టీ విభాగాల నేతలు, సర్పంచ్‌లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు తెలుగుదేశం లో చేరుతున్నారు.వైనాట్ 175 కి 175 గెలుస్తామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాఅభ్యర్థుల ఎంపికలో ఆత్మవిస్వాసం ప్రదర్శించడంలేదు.

రాబోయే ఎన్నికల్లో వైసిపి పరాజయం ఖాయమన్నవిషయం తెలిపోవడంతో అనేకమంది నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుకోసం తమదారి తాము చూసుకొంటున్నారు. వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా పెద్ద ఎత్తున వలసలు వేగవంతం అయ్యాయి.అధికార వైసీపీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ గుడ్ బై చెప్పి టీడీపీలో చేరడంతో అధిష్టానికి దిక్కు తోచడంలేదు. ఎన్నికల్లో పార్టీ పుట్టి మునిగి పోనుందని తెలిసి ఫ్యాన్‌ను వదిలేసి సైకిల్ ఎక్కేస్తున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రోజు టీడీపీలోకి వందలాది మంది వైసీపీ నేతలు, క్యాడర్ తెలుగుదేశం పార్టీలోకి పోటెత్తు తున్నారు. వెల్లువలా వైసిపికి రాజీనామాలు చేసి వస్తున్న వారిని చేర్చుకోలేక తెలుగుదేశం అధినేత నుండి ,నాయకులు వరకు అలసిపోతున్నారు. దీంతో పార్టీలో చేరికల కొరకు తేదీలు నిర్ణయించి పార్టీలో చేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలుగుదేశం పార్టీలో చేరికలు చూస్తుంటే ఖాళీ అయిపోతు న్న వైసీపీ దుస్థితికి అద్దం పడుతుంది. ఎవరెవరిని ఏయే స్థానాల్లో బరిలోకి దిం చాలనే దానిపై వైసీపీ అధిష్టానం తేల్చుకోలేకపోతోంది. అనే క జిల్లాల్లో విడతలవారీగా అభ్యర్థులను ప్రకటిస్తున్నా స్పష్టత లేకపోవడంతో నేతలు, క్యాడర్‌ను గందరగోళానికి గురిచేస్తోంది. ఒకపక్క అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నా ఇంకా అభ్యర్థుల ఎంపికలో గందరగోళం కొనసాగుతోంది. ఓటమి భయంతో అభ్యర్థులను తొలగించి కొత్తవారిని నియమించినా పెద్దగా ఫలితం లేదని తేలుతుండడంతో ఏటూ పాలుపోని పరిస్థితి నెలకొంది వైసిపిలో .ఎమ్మెల్యేలు,ఎంపీలు, నాయకులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు వరకు తమకు ఆత్మగౌరవం లేని పార్టీలో ఉండలేక టీడీపీ లోకి క్యూ కట్టేస్తున్నారు. మండలాల్లో సీనియర్ నేతలు, ఇతర క్యాడర్ అయితే పార్టీలో ఎన్నో ఏళ్లనుంచి పనిచేస్తున్నా గుర్తింపునకు నోచుకోవడం లేదని, తమకంటే వలంటీర్లకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తుండడంతో నాయకులు వైసిపికి బైబై చెప్పేస్తున్నారు. వీటికి అడ్డుకట్టవేయలేక దిక్కుతోచక తలపట్టుకుంటున్నారు వైసిపి పెద్దలు. ఒకపక్క జగన్ అసమర్థ,నిరంకుశ,అరాచక పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొనడం, అటు తెలుగుదేశం, జనసేన కూటమి భారీ విజయం సాధించబోతున్నాయని అనేక సర్వేలు వెల్లడించడంతో వైసీపీని పెద్దఎత్తున వీడిపోతున్నారు. ఇంకా ఆ పార్టీలో కొనసాగితే రాజకీయ భవిష్యత్తు ఉండదనే నిర్ణయానికి వచ్చి తెలుగుదేశంలోకి వచ్చి పడుతున్నారు.దీంతో వైసీపీ ఖాళీ అవుతోంది.

అనేకమంది వైసిపి నాయకులు పార్టీలో చేరడానికి తెలుగుదేశం కీలక నేతల ద్వారా నియోజకవర్గ ఇన్‌ఛార్జులకు టచ్‌లోకి వస్తున్నారు. మాకు భవిష్యత్తులో పదవులు కూడా అక్కర్లేదని, పార్టీలో చేర్చు కుంటే చాలంటూ రాయబారాలు పంపుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ వైసిపి ఖాళి అవుతుంది. వైసిపి వారిని పార్టీలో చేర్చుకోవడంపై టీడీపీ ఆచితూచి వ్యవహరిస్తోంది. స్థానిక పార్టీ నాయకత్వానికి ఇబ్బందులు లేకుండా వారితో సంప్రదిం పులు చేస్తూ ముందుకు వెళ్తోంది. ముమ్ముందు ఈ వలసలు ఇంకా పెరిగే అవ కాశం ఉండడంతో మంచి వారిని తెలుగుదేశం తీసుకొంటున్నది. ఇటీవల వైసీపీలో టిక్కెట్‌లు కోల్పోయి తమను అవమానించి టికెట్ లేకుండా చేసిన వైసీపీని ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో పావులు కదుపు తున్నారు. కాగా కళ్లముందే ఖాళీ అవుతోన్న క్యాడర్‌ను చూసి వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు తలలు పట్టుకుంటున్నారు. వారిని ఆపడం ఎలాగో తెలియక బతిమాలుకుంటున్నారు. ఏదో పొరపాటు అయిందని, తప్పకుండా ప్రాధాన్యం ఇస్తామని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నా ఎవరూ వినక పోవడంతో వైసిపి అధిష్టానికి దిక్కుతోచడం లేదు.చరిత్రలో దుష్ట పాలకు లెందరో కనుమరు అయ్యారు. ప్రజలను కన్న బిడ్డల్లా చూసుకోవాలని,ప్రజల అభిమతాలను గౌరవించాలని,ప్రజల మన్ననల కోసం తపించాలని నీతి గ్రంధాలు చెబుతున్నాయి.అధికారం కొరకు అతి వినయాన్ని ప్రదర్శించి అధికారం పీఠం ఎక్కి దూర్తులుగా,దుష్టులుగా ప్రవర్తించారు. ఏది ఏమైనా ఇంకా ఆ పార్టీలో కొనసాగితే రాజకీయ భవిష్యత్తు ఉండదనే నిర్ణయానికి వచ్చిన వైసిపి నాయకులు,కార్యకర్తలుతెలుగుదేశంలోకి వచ్చి పడుతున్నారు.దీంతో వైసీపీ ఖాళీ అవుతోంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# నాలుగో రోజూ లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 66, నిఫ్టీ 27 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైనప్పటికీ.. మదుపరుల అప్రమత్తత కారణంగా కాస్త వెనక్కి వచ్చాయి. దీంతో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. నిఫ్టీ 22,400 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 73,903.09 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 73,747.01 - 73,990.13 మధ్య చలించిన సూచీ.. చివరికి 66.14 పాయింట్ల లాభంతో 73,872.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 27.20 పాయింట్ల లాభంతో 22,405.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.89గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, బజాజ్ ఫిన్సర్వ్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 83.43 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2093 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




### లక్నో సూపర్ జెయింట్స్ లీడ్ హెల్మెట్ పార్ట్‌నర్‌గా

## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన




భారత్‌లో అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ దిగ్గజాల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తాజాగా రాబోయే 2024 క్రికెట్ సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) ఫ్రాంచైజీకి లీడ్ హెల్మెట్ పార్ట్నర్‌గా వ్యవహరించనున్నట్లు ప్రకటించింది. దీని ప్రకారం లక్నో సూపర్ జెయింట్స్ హెల్మెట్లపై ఎస్బీఐ లైఫ్ లోగో ప్రముఖంగా ఉంటుంది. అత్యంత ప్రాచుర్యం పొందిన క్రికెట్ ఆట ద్వారా మరింత మందికి చేరువయ్యేందుకు, వారిలో భద్రతకు సానుకూల ధోరణిని, ఆర్థికంగా సంసిద్ధతను పెంపొందించేందుకు ఇది ఉపయోగపడనుంది. క్రికెట్ ఫీల్డ్లో హెల్మెట్ పోషించే రక్షణాత్మక పాత్ర గురించి, అలాగే ఆఫ్ ఫీల్డ్లో వ్యక్తులు మరియు కుటుంబాలకు రక్షణ కల్పించడంలో జీవిత బీమా పోషించే పాత్రకు మధ్య సారూప్యతలను లక్నో సూపర్ జెయింట్స్తో ఎస్బీఐ లైఫ్ భాగస్వామ్యం తెలియచేస్తుంది. ఆన్-ఫీల్డ్ రిస్కుల నుంచి ఆటగాళ్లను హెల్మెట్ రక్షించినట్లే, జీవిత బీమా అనేది వ్యక్తులకు ఆర్థిక భద్రత, తమ కలలను సాకారం చేసుకునేందుకు సాధికారతను కల్పిస్తుంది. ఆర్థిక భద్రత గురించి లోతైన అవగాహన కల్పించడంతో పాటు ప్రజలు తమ ఆకాంక్షలను నెరవేర్చుకోవడంలో తోడ్పాటు అందించడంలో ఎస్బీఐ నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనంగా ఉంటుంది. ఎస్బీఐ లైఫ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ సీఎస్ఆర్ విభాగం చీఫ్ ఆఫ్ బ్రాండ్ శ్రీ రవీంద్ర శర్మ ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ, లక్నో సూపర్ జెయింట్స్తో మా భాగస్వామ్యమనేది భావోద్వేగాలపరంగా భద్రతకు సంబంధించిన ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

## నేడు బంధన్ లాంగ్ డ్యూరేషన్ ఫండ్ ఆఫర్ రిలీజ్

హైదరాబాద్, : ఓపెన్-ఎండెడ్, దీర్ఘకాలిక రుణ పథకం, బంధన్ లాంగ్ డ్యూరేషన్ ఫండ్ను ప్రారంభించినట్లు బంధన్ మ్యూచువల్ ఫండ్ ప్రకటించింది. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మెరుగుదలల ద్వారా, ప్రస్తుత గరిష్ట వడ్డీ రేట్లలో తగ్గుదలని ఆశించే పెట్టుబడిదారులకు ఈ ఫండ్ చక్కటి అవకాశాన్ని అందించవచ్చు. ఫండ్ కోసం ఈ నూతన ఫండ్ ఆఫర్ మంగళవారం, 5 మార్చి 2024న తెరవబడుతుంది. 18 మార్చి 2024 సోమవారం ముగుస్తుంది. బంధన్ లాంగ్ డ్యూరేషన్ ఫండ్‌లో పెట్టుబడులను లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ పంపిణీదారులు, పెట్టుబడి సలహాదారులు , ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు నుంచి నేరుగా ద్వారా చేయవచ్చు. నూతన ఆఫర్ గురించి బంధన్ ఏఎంసి సీఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ, మన స్థూల ఆర్థిక వాతావరణం ఒక ప్రత్యేకమైన దశలోకి ప్రవేశించింది. నిర్మాణాత్మక, చక్రీయ మెరుగుదలల కలయిక ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి, భారతీయ బాండ్లలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి అవకాశం ఉంది. ఈ పరిణామాలు మధ్యస్థ కాలానికి తక్కువ వడ్డీ రేటుకు మార్గం సుగమం చేస్తాయని, బాండ్ పెట్టుబడులకు ఆకర్షణీయమైన అవకాశాన్ని కల్పిస్తాయని భావిస్తున్నారు. దీర్ఘకాలిక ఫండ్లు పెట్టుబడిదారులను దీర్ఘకాలానికి అనుకూలమైన రేట్లలో పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తాయి, భవిష్యత్తులో పునః పెట్టుబడి నష్టాలను తగ్గించడం మరియు వడ్డీ రేట్లు తగ్గినందున సంభావ్య మూలధన లాభాలను అందిస్తాయి... అని అన్నారు.

### కొత్త గ్లోబల్ మొబిలిటీ బ్రాండ్‌ను ఆవిష్కరించిన

## ఏఎల్‌డి ఆటోమోటివ్ ఐ లీజ్‌ప్లాన్

హైదరాబాద్ , : దేశం లో తమ కొత్త గ్లోబల్ మొబి లిటీ బ్రాండ్ అయిన ఏవెన్స్ ఏఎల్డి ఆటోమోటివ్ ఐ లీజ్‌ప్లాన్‌ను ఆవిష్కరించిం ది, ఇది రెండు కంపెనీలను ఒకే ఉమ్మడి గుర్తింపు కింద ఏకం చేసింది. ఈ కొత్త బ్రాండ్ సెప్టెంబర్ 2023లో 3 సంవత్సరాల వ్యూహాత్మక అభివృద్ధి ప్రణాళికను ప్రారంభించిన తర్వాత కంపెనీ అభివృద్ధిలో మరో వ్యూహాత్మక మైలురాయిని సూచిస్తుంది.

సువాజిత్ కర్మాకర్, కంట్రీ మేనేజింగ్ డైరెక్టర్ ఇండియా ఏవెన్స్ సబ్-రీజినల్ డైరెక్టర్ ఆసియా మాట్లాడుతూ , మా బలాలను ఏకం చేయటం ద్వారా, పర్యావరణ అనుకూల మొబిలిటీని పెద్ద ఎత్తున స్వీకరించడానికి మా కంపెనీ సిద్ధంగా ఉంది. మొబిలిటీ సెక్టార్‌లో ప్రధాన ఆటగాడిగా, చలనశీలత యొక్క భవిష్యత్తును రూపొందించడానికి, శ్రేష్ఠతను సాధించడానికి మేము మా నాయకత్వ శక్తిని ప్రభావితం చేస్తాము అని అన్నారు.

## ల్యాబ్‌లను విస్తరించిన ఐబిఎం జెనరేటివ్



దేశంలో నిపుణుల ల్యాబ్‌ల సామర్థ్యాన్ని విస్తరించనున్నట్లు ఐబిఎం టెక్నాలజీ ప్రకటించింది, ఖాతాదారులకు తమ వ్యాపారాలను కొనసాగించడానికి ఎఐ, హైబ్రిడ్ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి సాంకేతికతలను పూర్తిగా గ్రహించడంలో సహాయం చేయడంపై దృష్టి సారించింది. అత్యంత పోటీతత్వం ఉన్న ల్యాండ్స్కేప్లో బలంగా ఉంది. బెంగళూరు, కొచ్చిలో ఉన్న ఐబిఎం టెక్నాలజీ ఎక్స్‌పర్ట్ ల్యాబ్స్ అనేది సాంకేతిక నిపుణుల బృందం, వారు సలహా, ఆర్కిటెక్ట్, అమలు ప్రమాదాలను తగ్గించేటప్పుడు విలువను అందించే ఫలిత-ఆధారిత క్లయింట్ ఎంగేజ్‌మెంట్లను అమలు చేస్తారు. ఐబిఎం టెక్నాలజీ ఎక్స్‌పర్ట్ ల్యాబ్స్, ఐబిఎం వైస్ ప్రెసిడెంట్ సంజయ్ పాల్ మాట్లాడుతూ, జనరేటివ్ కృత్రిమ మేధ వంటి టెక్నాలజీల సామర్థ్యాన్ని వ్యాపారాలు ఉపయోగించుకోవాలని చూస్తున్నందున, విజయవంతమైన ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌లను ఉత్పత్తి పరిసరాలకు వేగంగా స్కేల్ చేయాల్సిన అవసరం ఉంది. వ్యాపారాలు మార్గనిర్దేశం చేయగల నిపుణుల కోసం వెతుకుతున్నాయి. వారి ప్రాజెక్ట్‌లు విజయవంతమయ్యాయని నిర్ధారించుకోవడం ద్వారా వారి పరివర్తన/సాంకేతిక స్వీకరణ ప్రయాణం యొక్క ప్రతి దశలోనూ వారు ఉన్నారు. మా ఖాతాదారులకు మా ఉత్పత్తులు, పరిష్కారాలను వేగంగా, విజయవంతంగా అమలు చేయడంలో సహాయపడటానికి సాంకేతిక నిపుణుల ల్యాబ్లు ఆ నైపుణ్యాన్ని అందిస్తాయి. అన్నారు.




# ఘనంగా రెడ్‌బుల్ సోప్‌బాక్స్ రేస్

హైదరాబాద్ : హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియోలో జరిగిన రెడ్ బుల్ సోప్ బాక్స్ రేసును తిలకించేందుకు వేలాది మంది ప్రేక్షకులు తరలివచ్చారు. సోప్ బాక్స్ రేస్, రెడ్ బుల్ యొక్క దీర్ఘకాలిక ఐపి స్పెయిన్, ఇటలీ, యుకె, యుఎస్ఎ, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. గురుత్వాకర్షణ శక్తితో నడిచే సోప్ బాక్స్ వాహనాలను రూపొందించడంలో ఈ ప్రాంతం నలుమూలల నుంచి వచ్చిన బృందాలు తమ చాతుర్యాన్ని, అభిరుచిని ప్రదర్శించడంతో ఈ ఏడాది హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ అద్భుతంగా జరిగింది. పాల్గొనేవారు కొన్ని అద్భుతమైన ప్రదర్శనలు, సృజనాత్మకతను ప్రదర్శించారు. రెడ్ బుల్ సోప్ బాక్స్ రేస్ 2024 విజేత అయిన హైదరాబాద్‌కు చెందిన క్రాకెన్ వాగన్ అనే జట్టు తమ జట్టుకు పూర్తి వేతనంతో కూడిన రెడ్ బుల్ రేసింగ్ ఎఫ్ 1 అనుభవాన్ని సొంతం చేసుకుంది. ముంబై నుంచి వచ్చిన కిత్ అండ్ కిన్ 2.0 రేసులో రెండో స్థానంలో నిలవగా, హైదరాబాద్ ఫేవరెట్ బిర్యానీకీ సవారీ మూడో స్థానంలో నిలిచింది. రానా దగ్గుబాటి లాంటి సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై సృజనాత్మక బృందాల సృష్టిని మెచ్చుకోవడం ఉత్సాహాన్ని పెంచింది. లైవ్ మ్యూజిక్, ఆహ్లాదకరమైన ఫుడ్ స్టాల్స్, ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్లతో సహా అనేక వినోద ఎంపికలతో హాజరైన వారికి చికిత్స అందించారు.

రోహన్ జోషి, సాహిబా బాలి, జోర్డియన్‌లతో కలిసి కులు బాజీగా పేరొందిన ఆదిత్య కుల్ శ్రేష్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమం రోజంతా నవ్వులు, ఆనందంతో నిండిపోయింది. మైదానంలో యాక్షన్ మిస్ అయిన వారు రెడ్ బుల్ సోప్ బాక్స్ రేస్‌ను జియోటీవీలో ప్రత్యక్ష ప్రసారం దారా చూడవచ్చు. జియోటీవీ (స్ట్రీమింగ్ పార్ట్నర్)తో పాటు స్మార్ట్ బజార్ (రిటైల్ పార్ట్నర్, స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ (ఇన్ స్టంట్ డెలివరీ పార్ట్నర్), ఫిలిప్స్ వన్ బ్లేడ్ (స్టైలింగ్ పార్ట్నర్), ఏషియన్ సినిమాస్ (సినిమా పార్ట్నర్), బుక్ మై షో (టికెటింగ్ పార్ట్నర్) కూడా తమ బండ్లను వేదికపైకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ చెస్ క్రీడాకారిణి తానియా సచ్ దేవ్, భారత హాకీ క్రీడాకారుడు మన్ ప్రీత్ సింగ్, హాకీ దిగ్గజం లాల్ రెమ్ సియామి, డాకర్ ర్యాలీ 2 ఛాంపియన్ హరిత్ నోవా, వాల్ ఆఫ్ ఇండియన్ ఫుట్ బాల్ టీం గుర్ ప్రీత్ సింగ్ సంధు తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## ఖమ్మంలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ స్టోర్ ప్రారంభం

ఎథ్నిక్ అపెరల్ రిటైలర్ సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసే దిశగా, కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్‌లో ఖమ్మంలోని బైపాస్ రోడ్‌లో తమ 59వ స్టోర్‌ను ప్రారంభించింది. దీనితో పాటుగా కస్బా బజార్‌లో ఉన్న కళామందిర్ స్టోర్ కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ఫార్మాట్‌లోకి మార్చింది. ఈ స్టోర్‌ను త్రిదండి అహోబిల రామానుజున జీయర్ స్వామి ప్రారంభించారు. తెలంగాణలో సంస్థకు ఇది 26వ స్టోర్. ఈ స్టోర్ బనారసి, పటోలా, కోట, పైథాని, ఆర్గాంజ, కుప్పడం, కాంచీపురం పట్టు చీరలు వంటి ప్రీమియం ఎథ్నిక్ చీరలు వివాహ, అకేషన్ వేర్ కోసం హ్యాండ్‌లూమ్‌లను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ, అల్ట్రా-ప్రీమియం, ప్రీమియం చీరలు, లెహంగాలతో పాటుగా పురుషులు, పిల్లల సంప్రదాయ వస్త్ర శ్రేణి సహా అనేక రకాల ఉత్పత్తులను అందిస్తుంది.

సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ చలవాడి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రిటైల్ కార్యకలాపాలను విస్తరింపజేస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ఇప్పటికే తెలంగాణా లో మమ్మల్ని



సాదరంగా స్వాగతించారు. ఈ కారణం చేతనే ఇక్కడ మాకు అత్యధిక సంఖ్యలో స్టోర్‌లు ఉన్నాయి. ప్రణాళికాబద్ధమైన రిటైల్ విస్తరణ వ్యూహం ద్వారా, ఎత్నిక్ వేర్ మార్కెట్లో మా కార్యకలాపాలను విస్తరించడం ద్వారా వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉన్నాము.. అని అన్నారు.

## షైన్ ప్రో, సెలెక్ట్ ప్రోలను పరిచయం చేసిన ఎంజి మోటార్



దేశపు మొట్టమొదటి ఇంటర్‌నెట్ ఎస్‌యువి- ఎంజి హెక్టర్ రెండు కొత్త వేరియంట్లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. షైన్ ప్రో, సెలెక్ట్ ప్రో అనే పేరుతో, కొత్త వేరియంట్లు అనేక కొత్త ఫీచర్లు, సహజమైన సాంకేతికత, భద్రత, డ్రైవింగ్ సౌలభ్యాన్ని కలిగి ఉన్నాయి. బోల్డ్-స్ట్రైకింగ్ ఎక్స్టీరియర్, ఇంటీరియర్లతో అత్యుత్తమ సెగ్మెంట్ ఆఫర్లు, ప్రత్యేకమైన డిజైన్ ఎలిమెంట్స్‌లో, ఎంజి హెక్టర్ ఇప్పుడు ఆకర్షణీయమైన ధర రూ13.99 లక్ష (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రారంభమవుతుంది. ఎంజి మోటార్ ఇండియా. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ.. 2019లో ప్రారంభించినప్పటి నుండి, ఎంజి ఎంహెక్టర్ తన కమాండింగ్ ఉనికితో బోల్డ్ స్టేట్‌మెంట్‌ను చేసింది. అదాస్ లెవెల్ 2, కనెక్ట్ చేయబడిన ఫీచర్లతో అనేక సాంకేతిక లక్షణాలు, అత్యుత్తమ డ్రైవింగ్ సౌకర్యంతో ఎస్యువి ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించింది. ప్రతి తదుపరి వేరియంట్ సౌకర్యం, అధునాతన సాంకేతికత, ఎర్గోనామిక్ డిజైన్ యొక్క శ్రావ్యమైన సమ్మేళనాన్ని అందించడం ద్వారా విభాగంలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసింది. మా మార్కెట్ పరిశోధన, పరిశ్రమ విశ్లేషణ, కస్టమర్ ఫీడ్‌బ్యాక్ నుండి అంతర్దృష్టులను ఉపయోగించి, మేము ఈ రెండు సరికొత్త వేరియంట్లను పరిచయం చేసాము, ఎస్‌యువి ఔత్సాహికుల వివేచనాత్మక ప్రాధాన్యతలను అందిస్తూ, పనితీరు, శక్తితో కూడిన ఎలివేటెడ్ డ్రైవింగ్ అనుభవాన్ని అందించడంలో మా నిబద్ధతను నొక్కిచెప్పాము అని చెప్పారు.

## ఓక్రెవస్‌ఎను ఆవిష్కరించిన రోచె

న్యూఢిల్లీ, : బలహీనపరిచే వ్యాధి అయిన మల్టిపుల్ స్క్లెరోసిస్ చికిత్స కోసం భారతదేశంలో రోచె ఫార్మా ఇండియా తన సంచలనాత్మక ఔషధం ఓక్రెవస్‌ఎను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా అనేక మంది రోగుల అవసరాలను తీర్చడానికి తన న్యూరాలజీ పోర్ట్ ఫోలియో ను విస్తరించింది. మెజారిటీ వ్యక్తులు 20 మరియు 40 సంవత్సరాల మధ్య మల్టిపుల్ స్క్లెరోసిస్తో బాధ పడుతున్నారు. ఈ వ్యాధి యువకులలో నాన్-ట్రామాటిక్ వైకల్యానికి ప్రధాన కారణం. ఆర్ఆర్ఎంఎస్ మరియు పిపిఎంఎస్ రెండింటి చికిత్స కోసం ఆమోదించబడిన ఏకైక మోనోక్లోనల్ యాంటీబాడీ డ్రగ్ ఇది 10 సంవత్సరాల కంటే ఎక్కువ క్లినికల్, రియల్ వరల్డ్ డేటాను చాటిచెబుతుంది: ఈ ఆవిష్కరణపై రోచె ఫార్మా ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ వి సింప్సన్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడు తూ, ఓక్రెవస్ పరిచయం భారతదేశంలో మల్టిపుల్ స్క్లెరోసిస్ నిర్వహణలో కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది. బలీయమైన సమర్థత, క్రమబద్ధంగా చికిత్స తీసుకోవడం, ప్రశంసనీయమైన దీర్ఘకాలిక భద్రతా రికార్డుతో ఓక్రెవస్ ఈ బలీయమైన నాడీ సంబంధిత పరిస్థితితో పోరాడుతున్న వ్యక్తులలో తాజా ఆశావాదాన్ని నింపింది.

సంచలనాత్మక ఔషధంగా ప్రపంచవ్యాప్తంగా రోచె ఫ్లాగ్‌షిప్గా, భారతదేశంలో ఓక్రెవస్ను ప్రారంభించడం అనేది ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఆరోగ్య సవాళ్లలో ఒకటిగా ఉన్న నరాల సంబంధిత రుగ్మతల భారాన్ని పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది, గణనీయంగా వృఎద్ధి చెందడానికి సిద్ధంగా ఉంది అని అన్నారు. పద్మశ్రీ డా. (ప్రొఫె.) ఎం.వి. పద్మ శ్రీవాస్తవ, న్యూరాలజీ-పారాస్ హాస్పిటల్స్ చైర్పర్సన్ ఇలా అన్నారు: రోచె ద్వారా ఈ తాజా ఆవిష్కరణ ఎంఎస్ కోసం ఇప్పటికే ఉన్న చికిత్సలకు భిన్నంగా ఉంటుంది. కొనసాగుతు న్న వ్యాధి



పురోగతి నేపథ్యంలో, కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలు కల్పించే మరి యు వైకల్యం పురోగతికి ఆటంకం కలిగించే మందుల కోసం అవసరం ఏర్పడింది.

నిలకడతో కూడిన క్లినికల్ లక్షణాలు ఉన్నప్పటికీ, అన్ని రకాల ఎంఎస్ ఉన్న వ్యక్తులు అంతర్లీన వ్యాధి కార్యకలాపాలను ఎదుర్కొం టారు. ఇది నాడీ వ్యవస్థలో వాపు, మెదడులోని నరాల కణాల కోలుకోలేని నష్టంతో గుర్తించబడుతుంది. ఎంఎస్ చికి త్సలో ప్రధాన లక్ష్యం వ్యాధి కార్యకలాపాలను తక్షణమే తగ్గించడం, తద్వారా వైకల్యం పురోగతిని మందగింప చేయడం. అందుబాటులో ఉన్న చికిత్సలు ఉన్నప్పటికీ వ్యాధి కార్యకలాపాలు, అధ్వాన్నమైన వైకల్యాన్ని అనుభవిం చడంలో కొనసాగే వారికి, ఒక పురోగతి పరిష్కారంగా ఉద్భవించింది. మెరుగైన ఫలితం కోసం అటువంటి చికిత్సను ముందుగానే ప్రారంభించాలని నేను గట్టిగా సిఫార్సు చేస్తున్నాను. అన్నారు.

## ఆహాలో మై డియర్ దొంగ టీజర్..




ఇండియా నెంబర్ వన్ లోకల్ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ ఆహా ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్‌తో 100% వినోదాన్ని అందిస్తూ తనదైన స్థానాన్ని సంపాదించుకున్న సంగతి తెలిసిందే. ప్రతీ వారం కొత్త కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆనందంలో ముంచెత్తుతోన్న ఈ ఆహాలో తాజాగా సరికొత్త వెబ్ ఫిల్మ్ మై డియర్ దొంగ త్వరలోనే సందడి చేయనుంది. దీనికి సంబంధించిన టీజర్‌ను టీమ్ విడుదల చేసింది. అభినవ్ గోమటం, షాలిని కొండెపూడి ప్రధాన తారాగణంగా నటించిన ఈ ఒరిజినల్ మూవీని ఆహా, కేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించాయి. బి.ఎస్.సర్వజ్ఞ కుమార్ దర్శకత్వం వహించారు. స్త్రీ సాధికారతను తెలియజేసేలా రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని షాలిని కొండెపూడి రచించటం విశేషం. రీసెంట్‌గా విడుదలైన మైడియర్ దొంగ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అభినవ్ గోమటం పాత్రకు సంబంధించిన చేష్టలు అందరినీ నవ్విస్తుంది. షాలిని కొండెపూడి పాత్ర కూడా అభినవ్ పాత్రను దొంగ అని పిలుస్తూ చేసే కామెడీ ఆకట్టుకుంటోంది. ఈ వినోదం ఇంకెంతలా మెప్పిస్తుందో చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే క్రమంగా అభినవ్ గోమటం పాత్ర షాలినితో స్నేహాన్ని కోరుకుంటోంది. మైడియర్ దొంగకు సంబంధించిన టీజర్ లాంచ్, పోస్టర్ ఆడియెన్స్‌ను అలరిస్తోంది. దీంతో సినిమాపై ఆసక్తి మరింతగా పెరిగింది.

## ఎఫ్‌డీ, సేవింగ్స్‌లపై బంధన్ బ్యాంక్ అత్యుత్తమ రేట్లు ఆఫర్

ఎఫ్‌డీలపై బ్యాంకింగ్ రంగంలోనే అత్యుత్తమైన వాటిలో ఒకటిగా ఎంచతగ్గ వడ్డీ రేటును అందిస్తున్న ట్లు దిగ్గజ యూనివర్సల్ బ్యాంకు ల్లో ఒకటైన బంధన్ బ్యాంక్ ప్రక టించింది. 500 రోజుల వ్యవధి ఫిక్స్డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 8.35 శాతం వడ్డీ రేటు అందిస్తున్నట్లు తెలిపింది. ఇదే వ్యవధి గల ఎఫ్‌డీలపై సీనియర్ యేతరులకు 7. 85 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. అలాగే 5 ఏళ్ల కాలవ్యవధి గల ట్యాక్స్ సేవర్ ఫిక్స్డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.5% వడ్డీ రేటు కూడా బ్యాంకు అంది స్తోంది. ఈ ట్యాక్స్ సేవర్ ఎఫ్‌డీలపై ఇతరులకు 7% వడ్డీ రేటు లభిస్తుంది.

**వెబైల్‌యాప్స్ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U72200AP2015PTC103672
రిజిస్టర్డ్ కార్యాలయం: H. No: 8-128 న్యూ అశోక్ నగర్, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534003, భారతదేశం,
టెలి. నంబర్: +91 40 65550439, ఈ-మెయిల్: naz@webileapps.com

**ఫారం నంబర్ ఐఎన్‌సీ-26**
[కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014 యొక్క నియమం 30కి అనుగుణంగా]
కంపెనీ వారి రిజిస్టర్డ్ కార్యాలయం ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి దినపత్రికలో ప్రచురించబడే ప్రకటన
కేంద్ర ప్రభుత్వం ముందు,
ప్రాంతీయ డైరెక్టర్, ఆగ్నేయ ప్రాంతం వారి కార్యాలయం
కంపెనీస్ చట్టం, 2013లో సెక్షన్ 13 యొక్క ఉప-విభాగం (4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) నియమాలు, 2014లో నియమం 30లో ఉప-నియమం (5)లో క్లాజ్ (ఏ) విషయంలో
మరియు
H. No: 8-128, న్యూ అశోక్ నగర్, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534003, భారతదేశంలో తమ రిజిస్టర్డ్ కార్యాలయం కలిగిన వెబైల్‌యాప్స్ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ("కంపెనీ") వారి విషయంలో.
.........దరఖాస్తుదారు కంపెనీ
ఫిబ్రవరి 16, 2024న జరిగిన ఎక్స్‌ట్రార్డినరి జనరల్ మీటింగ్‌లో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం, కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "మహారాష్ట్ర రాష్ట్రానికి" మార్చడానికి కంపెనీకి వీలు కల్పించవలసిందిగా కంపెనీస్ చట్టం, 2013లో సెక్షన్ 13 కింద, కంపెనీ వారి మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ నిబంధనల్లో మార్పును నిర్ధారించాలని కోరుతూ, ప్రాంతీయ డైరెక్టర్‌కు అధికారాన్ని అప్పగించిన కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తోందని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
కంపెనీ వారి రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా తమ ప్రయోజనాలను ప్రభావితం చేసే అవకాశం ఉన్న ఏ వ్యక్తియైనా ఇన్వెస్టర్ కంప్లైంట్ ఫారం భర్తీ చేసి ఎంసీఏ-21 పోర్టల్ (www.mca.gov.in) లో దాఖలు చేయడం ద్వారా లేదా బట్వాడా చేయబడేలా చర్య తీసుకోవడం లేదా ఆమె/అతను తమ అభ్యంతరాలను మద్దతు చేసే ఆమె/అతని ప్రయోజనాలు మరియు వ్యతిరేకించడానికి గల కారణాల స్వభావాన్ని పేర్కొనే అఫిడవిట్‌ను "3వ అంతస్థు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500068, తెలంగాణ" చిరునామాకు ప్రాంతీయ డైరెక్టర్, ఆగ్నేయ ప్రాంతం(సౌత్ ఈస్ట్ రీజన్)కు ఈ నోటీసు ప్రచురించబడిన 14 (పధ్నాలుగు) రోజుల లోగా దరఖాస్తుదారు ఒక కాపీతో కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం గల ఈ కింద పేర్కొన్న చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించాలి:
"H. No: 8-128 న్యూ అశోక్ నగర్ , ఏలూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534003. భారతదేశం"
వెబైల్‌యాప్స్ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం మరియు వారి తరపున
సంతకం
నాజిష్ హుస్సేన్ మీర్
డైరెక్టర్ మరియు సీఈఓ
డీఐఎన్: 03643500
తేదీ: 05.03.2024
ప్రదేశం: ఏలూరు

**fincare** Small Finance Bank
Registered Office: 301-306, 3rd Floor, ABHIJEET -V, Opp. Mayor's Bungalow, Law Garden Road, Mithakhali, Ahmedabad - 380006, Gujarat. www.fincarebank.com

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from Fincare Small Finance Bank Ltd ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **12 March 2024 between 11:00 AM - 03:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**AKIVIDU** - 23660000876280 23660000942476 | **ANAKAPALLE** - 23660001224411 | **ANANTHAPUR** - 23660000882848 23660000909900 | **ATMAKUR** - 23660000869663 | **BADVEL** - 23660000897470 23660000903751 | **BOBBILI** - 23660000874463 23660001512459 | **GIDDALUR** - 23660000885573 | **GUNTAKAL** - 23660000854182 23660000892109 | **JANGAREDDIGUDEM** - 23660000874573 23660000880952 23660000881210 23660001010813 | **KADAPA** - 23660001181740 | **KALYANDURG** - 23660001288199 | **KANIGIRI** - 23660000902323 | **KAVALI** - 23660000897080 23660000900256 23660000908392 | **KOVUR** - 23660000748562 23660000903201 23660000903241 23660001214120 | **KURNOOL** - 23660000901104 23660000901154 23660001013198 23660001106863 23660001517210 | **MADANAPALLI - CTM ROAD** - 23660001521582 | **NAIDUPETA** - 23660001265003 | **NANDIGAMA** - 23660001088725 | **NANDIKOTKUR** - 23660000884654 23660000902023 | **ONGOLE** - 23660000881990 23660000885703 23660001054510 | **PALACOLE** - 23660000908432 | **PONNUR** - 23660000885603 | **RAMANAYYAPETA - KAKINADA** - 23660000884374 | **SUJATHA NAGAR-ONGOLE** - 23660000986083 | **TIRUVURU** - 23660000882308 23660001142244 23660001197660 | **TUNI** - 23660000903181 | **VIJAYAWADA PATAMATA** - 23660000882458 23660000902203 23660000902863 23660000906935 | **VISAKHAPATNAM DWARAKANAGAR** - 23660000892939 | **YEMMIGANUR** - 23660000909320 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
Fincare Small Finance Bank




# పీవీ గొప్ప మేధావి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ ఆర్థిక వ్యవ స్థకు కొత్త ఊపిరులూదిన గొప్ప మేధావి పీవీ నర సింహారావు అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీద ర్బాబు కొనియాడారు. రవీంద్రభారతిలో తెలంగాణ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పి.వి. నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన నేపథ్యంలో సభ నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పీవీ 1992లోనే హైదరాబాద్లో సాఫ్ట్వేర్ పార్కుకు శంకుస్థాపన చేశారన్నారు. దీంతో నేడు రూ.2.50 లక్షల కోట్ల డాలర్ల ఐటీ ఎగుమతు లకు నగరం కేంద్రంగా మారిందన్నారు. ఆయన దూరదృష్టి కారణంగా లక్షల మందికి ఉపాధి లభిం చిందని వివరించారు. పీవీ మొదలు పెట్టిన ఐటీని తర్వాత ప్రభుత్వాలు కొనసాగించాయని. ఈ ప్రభుత్వం దాన్ని పదింతలు పెంచే బాధ్యత తీసుకుం దన్నారు. ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ మాట్లా డుతూ... 'అపర చాణక్యుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ' అని ప్రశంసించారు. కార్యక్ర మంలో పీవీ కుటుంబ సభ్యులు శారద, పీవీ ప్రభాక రరావు, సుదాకర్, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బ్రాహ్మణ సంఘాల ఐకాస చైర్మన్ జమలా పురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సాక్షిగా ఆదిలాబాద్

**● 56 వేల కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవము, దేశ ప్రజలకు అంకితం ● రాష్ట్రాలను అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అనే మంత్రంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది ● తెలంగాణ ప్రజల అభివృద్ధికల నెరవేర్చడంలో కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నది ● భారతదేశ ఆర్థిక వృద్ధిరేటు 8. 4% నమోదు చేసుకోవడంతో ప్రపంచ దేశాలు చర్చించుకుంటున్నాయి ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చ్ 4 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణకే కాకుండా యావత్తు దేశానికి సంబంధించిన అభివృఎద్ధి ప్రధానమైన 30 ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభంతోపాటు దేశానికి అంకితం చేయడంతో అదిలాబాద్ గడ్డ అభివృఎద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం అదిలాబాదులో 56 వేల కోట్ల అభివృఎద్ధి పనుల ప్రారంభోత్సవం తోపాటు పలు ప్రాజెక్టులను దేశానికి అంకితం చేసి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులు ప్రారంభించడంతో రాష్ట్రంలో శక్తి ,పర్యావరణ, మైత్రి పూర్వక స్థిరాభివృఎద్ధి ఏర్పాటుకు దోహదపడుతుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ, సహకారాలను అందిస్తున్నదని అన్నారు. ఎన్ టి పి సి లో మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేయడానికి సిద్ధం చేయడం జరిగిందని ,దీనితో తెలంగాణలో విద్యుత్ ఉత్పాదన పెరుగుతుందని అన్నారు. అంబారి- ఆదిలాబాద్- పింపుల్ కోటి రైలు మార్గాల విద్యుదీకరణ పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణలో చేపడుతున్న ఆధునిక రైలు, రహదారుల ప్రాజెక్టుల వలన తెలంగాణతో పాటు యావత్తు ప్రాంతము యొక్క అభివృఎద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టుల వలన ప్రయాణానికి పట్టే సమయం తగ్గడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దృఎష్టిలో అభివృఎద్ధి సాధించడం అంటే ఆదివాసీలు, నిరుపేదలు ,బడుగు ,బలహీన వర్గాల ప్రజలకు అభివృఎద్ధి పొలాలను అందించడమేనని అన్నారు. ఇప్పటివరకు 25 కోట్లకు పైగా ప్రజలు



పేదరికము నుండి బయటపడ్డారని అన్నారు. తెలంగాణ ప్రాంత అభివృఎద్ధి కోసం గడచిన పదేళ్ల కాలంలో ఎంతగానో సహకరించడం జరిగిందని భవిష్యత్తులో సైతం కేంద్రం సహాయం చేయడానికి రాష్ట్రం అభివృఎద్ధి చెందడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ,ఎంపీ సోయం బాబూరావు, మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో లొంగిపోయిన
# సీనియర్ నటి జయప్రద

**● ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై కేసులు**
**● కోర్టు విచారణకు హాజరుకాని జయప్రద**
**● అరెస్ట్ చేయాలంటూ పోలీసులను ఆదేశించిన కోర్టు**



రాంపూర్.. సీనియర్ సినీ నటి బీజేపీ మాజీ ఎంపీ జయప్రద ఉత్తరప్రదేశ్ లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలెక్షన్ కోడ్ ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే, ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో, ఫిబ్రవరి 27న ఆమెకు సీఆర్పీసీ 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్ ను రాంపూర్ లోని ఎంపీ / ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్టు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

## ప్రజాశాంతి పార్టీలో చేరిన బాబూ మోహన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రముఖ నటుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ ప్రజా శాంతి పార్టీలో చేరారు. సోమవారం పార్టీ చీఫ్ కేఏపాల్ సమక్షంలో బాబుమోహన్ పార్టీ కండువా కప్పుకున్నారు. కొద్ది రోజుల క్రితం బీజేపీకి గుడ్‌బై చెప్పిన మాజీ మంత్రి.. ఈరోజు ప్రజాశాంతి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో బాబు మోహన్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల( 2024) నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ తరవున వరంగల్ నుంచి బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ప్రచారం ప్రారంభించి కచ్చితంగా విజయం సాధిస్తామని బాబు మోహన్ ధీమా వ్యక్తం చేశారు. కాగా.. గత నెలలో బీజేపీకి బాబుమోహన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీజేపీ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కూడా. తనను వాడుకుని బీజేపీ పొమ్మనలేక పొగ పెడ్తోందని ఆరోపణలు చేశారు. ఆందోల్ నియోజకవర్గం నుంచి 2018, 2023లో బీజేపీ తరవున ఎమ్మెల్యేగా బాబుమోహన్ పోటీ చేశారు.

అయితే వరంగల్ ఎంపీ టికెట్‌ను మాజీ మంత్రి ఆశించారు. కానీ.. వరంగల్ టికెట్ బాబుమోహన్‌కు ఇచ్చేందుకు కమలంపార్టీ నిరాకరించింది. దీంతో తీవ్ర అసంతృఎప్తి వ్యక్తం చేస్తూ బీజేపీకి బాబు మోహన్ గుడ్‌బై చెప్పేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్ టికెట్‌ను బాబుమోహన్ కుమారుడు ఉదయ్ మోహన్‌కు ఇవ్వాలని బీజేపీ భావించింది. అయితే తమ కుటుంబంలో బీజేపీ చిచ్చు పెడుతోందని మాజీ మంత్రి ఆరోపించారు. దీంతో బీజేపీ చివరి నిమిషంలో ఆందోల్ టికెట్‌కు బాబూమోహన్‌కు ఇవ్వగా.. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి
# అభివృద్ధికి ఆటంకం

**● ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీల ప్రమేయం**
**● రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో స్నేహభావంతో మెలుగుతాం**
**● రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

అదిలాబాదులోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో వర్చువల్ విధానాల్లో 56 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంకితం చేస్తూ సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృఎద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృఎద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని చెప్పారు. రాష్ట్ర అభివృఎద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృఎతజ్ఞతలు తెలిపారు. ప్రధాని రాకను 4 కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ 1600 మెగావాట్లకు పరిమితిమైందని చెప్పారు. రాష్ట్రాభివృఎద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు, మూసీ నది అభివృఎద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్లో స్కైవేల



నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం కృఎతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై, ఎంపీ శసోయం బావు రావు, ఎమ్మెల్యే పాయం శంకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంతో సత్సంబంధాలు ఉంటేనే
# రాష్ట్రం అభివృద్ధి: రాజాసింగ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంతో మంచి సంబంధాలు ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించవద్దని హితవు పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మెదట కేసీఆర్ పొగడ్తలతో ముంచెత్తారని.. ఆ తర్వాత కనీసం ప్రోటోకాల్ పాటించలేదని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ మాదిరిగా మారకూడదని సూచించారు. కేంద్రంతో సఖ్యతగా ఉంటేనే తెలంగాణ అభివృఎద్ధి సాధ్యమని తెలిపారు. పదేళ్ల కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో ప్రజలకు రేవంత్ తెలియజేయాలని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతిని కూడా ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీని పెద్దన్న అని సీఎం రేవంత్ సంబోధించటం శుభపరిణామమని రాజాసింగ్ అన్నారు.

# ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్ట్ మందలింపు

**● సనాతన ధర్మంపై ఉదయనిధి వివాదాస్పద వ్యాఖ్యలు ● వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ హక్కులను దుర్వినియోగపరిచారని మండిపాటు ● ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఆలోచించుకోవాలని సుప్రీంకోర్ట్ సూచన**
**● పలు కేసుల్లో తీర్పులు, విచారణ పురోగతిపై మార్చి 15న తిరిగి విచారణ**


న్యూఢిల్లీ... సనాతన ధర్మం కోవిడ్, మలేరియా, డెంగ్యూ లాంటిదని, దీనిని నిర్మూలించాలంటూ వ్యాఖ్యానించిన తమిళనాడు మంత్రి, డీఎంకే కీలక నేత ఉదయనిధి స్టాలిన్ను సుప్రీంకోర్ట్ గట్టిగా మందలించింది. వాక్ స్వాతంత్ర్యాన్ని, భావప్రకటన స్వేచ్ఛ హక్కులను దుర్వినియోగపరిచారని మండిపడింది. తనపై నమోదైన కేసులన్నింటినీ ఏకమొత్తంగా ఒకేసారి విచారించాలంటూ ఎందుకు పిటిషన్ దాఖలు చేశారంటూ ఉదయనిధి స్టాలిన్ను సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కాగా సనాతన ధర్మంపై వ్యాఖ్యల వివాదానికి సంబంధించి ఆరుకి పైగా రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయని, వాటన్నింటినీ ఏకం చేసి ఒకేసారి విచారణ జరిపేందుకు ఆదేశాలు ఇవ్వాలంటూ ఉదయనిధి స్థాలిన్ దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్ట్ సోమవారం (నేడు) పరిశీలించింది. సంబంధిత



హైకోర్టులను ఆశ్రయించాలని ఈ సందర్భంగా కోర్ట్ సూచించింది. కొన్ని ఎఫ్ఐఆర్లకు సంబంధించిన తీర్పులు, విచారణ పురోగతిపై మార్చి 15న తిరిగి విచారణ చేపడతామని స్పష్టం చేసింది. మంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఆలోచించాలని, ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని జస్టిస్లు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ ఉదయనిధి స్టాలిన్ను హెచ్చరించింది. మీరు రాజ్యాంగంలోని వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ హక్కును దుర్వినియోగం చేశారు. ఆర్టికల్ 25 కింద లభించిన మతస్వేచ్ఛను కూడా ఉల్లంఘించారు. ఇప్పుడేమో ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టులో నేరుగా పిటిషన్ దాఖలు చేసే హక్కును ఉపయోగిస్తున్నారా?. మీరు చేసిన వ్యాఖ్యల పర్యవసానాలు మీకు తెలియదా?. మీరు సామాన్య వ్యక్తి కాదు. మంత్రిగా ఉన్నారు. ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో తెలుసుకోవాలి అని బెంచ్ వ్యాఖ్యానించింది. తన క్లయింట్ ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను సమర్థించడం లేదని, వేర్వేరు రాష్ట్రాల్లో అతడిపై నమోదైన ఎఫ్ఐఆర్లను ఏకమొత్తంగా ఒకేసారి విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. స్పందించిన కోర్టు హైకోర్టులను ఆశ్రయించాలని సూచించింది. కాగా గతేడాది సెప్టెంబర్ 2న ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సనాతన ధర్మాన్ని కోవిడ్, మలేరియా, డెంగ్యూలతో ఆయన పోల్చారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది.

## సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వెంకట నారాయణకు
# పొత్తూరి స్మారక పురస్కారం

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ప్రసిద్ధ పాత్రికేయులు ఎస్. వెంకట నారాయణకు పొత్తూరు వెంకటేశ్వరరావు స్మారక ఉత్తమ పాత్రికే పురస్కారాన్ని ఇవ్వనున్నారు. మంగళవారం సాయంత్రం రవీంద్రభారతిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సీఎం రేవంత్ రెడ్డి హాజరై పొత్తూరి స్మారక పురస్కారాన్ని అందజేయన్నారు.

తెలుగు పాత్రికేయ రంగ దిగ్గజం ఎస్. వెంకట నారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమలాపూర్ కు చెందినవారు. 1968 నుండి పలు జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థల్లో విశిష్ట సేవలు అదిస్తున్న ఎస్. వెంకట నారాయణ ఇండియా టుడే మ్యాగజైన్ కు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గా పనిచేశారు. సీనియర్ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావు నాలుగో వర్ధంతి సందర్భంగా పొత్తూరి స్మారక పురస్కారం పొత్తూరి వెంకటేశ్వరరావు కుమారుడు ప్రేమగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పురస్కారానికి అవార్డు గ్రహీతకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందజేయనున్నారు.

## నాగర్ కర్నూల్ నుంచి ఎంపీగా పోటీ చేస్తా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరవున ఎంపీగా పోటీపై మాజీ ఎంపీ మల్లు రవి స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ నుంచి పోటీలో మల్లు రవి ఉంటారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారన్నారు. టికెట్ నాకే ఇస్తానని సీఎం స్పష్టంగా చెప్పారు. నాగర్ కర్నూల్ టికెట్ నాకే ఇస్తారని నమ్మకంగా ఉన్నాను. సర్వేలన్నింటిలో నేనే ముందున్నాను అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ – బీఎస్పీ మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. హిందూ మత మూల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీ పని చేస్తోందని విమర్శించారు. బీజేపీ హిందూ మతానికి వ్యతిరేకంగా పని చేస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ అవగాహనతో పని చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో లాగా తమ ప్రభుత్వంలో పాలాభిషేకాలు లేవన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోతామనే పారిపోతున్నారని మల్లు రవిం ఎద్దేవా చేశారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి రాములవారి సన్నిధిలో ప్రారంభిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నాడు సత్తుపల్లిలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలు ఆశించిన మేరకు పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు. పేదవాడికి తోడు నీడగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రజలను సింగరేణి అధికారులు ఆదుకోవాలని చెప్పారు.రెవిన్యూ సెక్టార్‌లో అవినీతికి పాల్పడకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపడతామని అన్నారు.

ఇప్పటికే సుమారు 22 వేల ఉద్యోగాల ఇచ్చామని చెప్పారు. మెగా డీఎస్సీని ప్రకటించామని.. 11 వేల ఉద్యోగ నియామకాలను పార్లమెంట్ ఎన్నికల కోడ్‌కు ముందుగానే చేపడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పద్ధతులు మానుకోవాలని.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మంచి చేసేలా అధికారులు ముందుకు



వెళ్లాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్లను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేలా మండల స్థాయిలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం వద్దు

**● వెంటనే టెట్ నిర్వహించాలి ● టీచర్ పోస్టులు 25వేలు భర్తీ చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం వద్దని, ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్క్ వద్ద టెట్ వేయాలని డీయస్సీ క్రింద 11వేలు కాదు - 25 వేల టీచర్ పోస్టులు వేయాలని వేలాదిమంది నిరుద్యోగుల భారీ ధర్నా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 25వేల టీచర్ పోస్టులు వేయాలని డీయస్సీ తో పాటు టెట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. టెట్ వేస్తే విద్యాశాఖ అధికారులకు ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది నిరుద్యోగులు నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ భారీ



ప్రదర్శనకు రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జాక్ ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నిరుద్యోగులను ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. టెట్ పాస్ కాకపోతే డీయస్సీ కి అర్హత లేదు.గత నోటిఫికేషన్ లో తక్కువ పోస్టులు యున్న కారణంగా చాలామందికి టెట్ రాయలేదు. గత టెట్ లో సిలబస్ మారినందున టెట్ లో అర్హత సాధించలేదు. చాలామంది టీచర్స్ కు ప్రమోషన్ పొందడం లేదు ఇప్పుడు టెట్ రాసి పాస్ అయితే ప్రమోషన్ అర్హత పొందుతారు. టెట్ వేయడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. బీఈడీ, ఎంఈడీ పాసైన నిరుద్యోగులు టెట్ వెయ్యనందుకు తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఉన్నారు. ఒక అవకాశం కోల్పోతామని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.డీయస్సీ. – టెట్ ఒకేసారి వేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమీలేదు. కావున వెంటనే టెట్ నోటిఫికేషన్ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.స్కూల్ అసిస్టెంట్ పోస్టులు చాలా తక్కువగా యున్నది. బీఈడీ చేసిన వాళ్ళు 4లక్షలకు పైగా యున్నారు. కాని పోస్టులు చాలా తక్కువ 2200 మాత్రమే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యున్నవి. 75శాతం ప్రమోషన్ల ద్వారా ఇవ్వరాదని దీనిని 25 శాతంకు తగ్గించాలని, మిగతా డైరెక్ట్ రికట్ మెంట్ కోటా కింద భర్తీ చేయాలని కోరారు. ఎందుకంటే . వారికి ఒస్తులకు అర్హత లేకుండా చేశారు. టీచర్ పోస్టులు సంఖ్య కూడా తక్కువగా వేశారు. సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ తక్కువ పోస్టులకు వేస్తారని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా ఖాళీలు లెక్కించి ఏర్పడ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరిన బీరయ్య యాదవ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ టికెట్ ను తనకు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు వీరయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి మెదక్ పార్లమెంట్ టికెట్ తనకు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ... మలి విడత తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రారంభం నుండి తాను కేసీఆర్ వెంట నడిచానని, టిఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ తనకు సరైన విధంగా న్యాయం చేయలేదనీ ఈసారి ఎట్లా అయినా ఎంపీ టికెట్ కేటాయిస్తే బడుగు బలహీన వర్గాల మద్దతుతో తాను ఎంపీగా గెలుపొందుతానని స్పష్టం చేశారు.

# తెలంగాణ మెగా డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం




- పూర్తి వివరాలతో బులెటిన్ విడుదల
- నేటి నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ
- డీఎస్సీ పరీక్ష కోసం దరఖాస్తును ఆన్‌లైన్‌లోనే నింపాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెగా డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ రోజు (మార్చి 4) నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. నేటి నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుకు సంబంధించి ఈ రోజు సమగ్ర వివరాలతో విద్యాశాఖ బులెటిన్ను విడుదల చేసింది. డీఎస్సీ పరీక్ష కోసం దరఖాస్తును ఆన్లైన్లోనే నింపాలి. దరఖాస్తుదారులు అన్ని వివరాలను పొందుపరచాలి. దరఖాస్తుదారు సంతకంతో కూడిన పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జతపరచాలి. పరీక్ష ఫీజు రూ.1,000గా ఉంది. అయితే పరీక్ష ఎప్పుడు ఉంటుందో వెల్లడించలేదు. కానీ పరీక్ష కేంద్రాలను పేర్కొన్నారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**ఎక్కడ ఎన్ని ఖాళీలు?**

అత్యధికంగా హైదరాబాద్లో 878 ఖాళీలు ఉన్నాయి. నల్గొండలో 605, నిజామాబాద్లో 601, ఖమ్మంలో 757, సంగారెడ్డిలో 551, కామారెడ్డిలో 506 ఖాళీలు ఉన్నాయి. తెలంగాణ విద్యా శాఖ 11,602 ఉపాధ్యాయ పోస్టుల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

# శృంగవరపుకోటలో వైసిపికి భారీ షాక్!

- ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా
- 150మంది వైసిపి ముఖ్యనేతలు టిడిపిలో చేరిక
- పసుపుకండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్
- విధ్వంసపాలనతో ప్రజల ఆశలకు జగన్ గండి
- ఉత్తరాంధ్రకు పూర్వవైభవం తెస్తామన్నయువనేత




మంగళగిరి: ముఖ్యమంత్రి జగన్ ఒంటెద్దు పోకడలు భరించలేక జిల్లాలకు జిల్లాలే వైసిపి పార్టీ ఖాళీ అవుతోంది. ఇక ఆ పార్టీలో ఇమడలేమంటున్న నాయకులు తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారు. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధస్థాయిల వైసిపి నాయకులు యువనేత లోకేష్ సమక్షాన సోమవారం టిడిపిలో చేరారు. 15మంది సర్పంచులు, 17మంది ఎంపిటిసిలు, 5గురు కన్వీనర్లతో సహా 150మంది పార్టీ ముఖ్యనేతలు సోమవారం భారీకాన్వాయ్ తో ఉండవల్లిలోని చంద్రబాబు వద్దకు నివాసానికి చేరుకున్నారు. వారందరికీ యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకొని రాబోయే టిడిపి గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.కోట ఎంపీపీ సంధి సోమేశ్వరరావు, ఎంపిటీసీ లాగుడు లక్ష్మి, ఎంపిటీసీ మోపాడ గౌరీశ్వరి, ఎంపిటీసీ-1 దారా గిరి, ఎంపిటీసీ-2 మజ్జి దేవి, ఎంపిటీసీ-4 వాకాడ సింహాచలం, ఎంపిటీసీ-5 మోపాడ సునీత, ఎంపిటీసీ-6 బి.ఆదిలక్ష్మి, ఎంపిటీసీ భోజంకి వెంకట లక్ష్మి, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్ లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొబ్బిన త్రినాథమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

**అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం: లోకేష్**

గత ఎన్నికల్లో జగన్ ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ...ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని యువనేత లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యాను. వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నా. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తా. చంద్రబాబునాయుడు గారు వస్తున్నా మీకోసం పాదయాత్రలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని 2014-19 నడుమ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. పాదయాత్ర చేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. జగన్ పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్ లు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవంతోపాటు గౌరవ వేతనం పెంచుతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకే ఉద్యోగాలు కల్పిస్తాం. ఉత్తరాంధ్రకు పూర్వవైభవం తీసుకువస్తాం. టిడిపిలో పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని లోకేష్ పేర్కొన్నారు.

**ఎస్.కోటను కబ్జాలకోటగా మార్చారు: సుధారాణి**

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కబ్జాల కోటగా మార్చేశారని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన తర్వాత సుధారాణి మాట్లాడుతూ... వైసీపీలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదు. మా సమస్యలను జగన్ రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కబ్జాల కడుబండిగా పేరు గడించారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఇక్కడకు వచ్చాం. ఇక్కడ కార్యకర్తలకు గౌరవం ఉంటుంది. రాబోయే రోజుల్లో చంద్రబాబునాయుడు గారి విజయానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాం. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రాంతం అభివృద్ధి చెందగలదన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలన్న రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రాభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు అని ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. సోమవారం ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జిల్లా ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. విభజన చట్టం ప్రకారం 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్రంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందుకు. జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీకి సీఎం రేవంత్, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దాదాపు రూ.6వేల కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే ఆరు ప్రాజెక్టులకు వర్చువల్గా మోదీ శంకుస్థాపన చేశారు. రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. అండర్ డ్రైనేజ్ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్- బేల- మహారాష్ట్ర రోడ్డు విస్తరణ పనులు, రైల్వే విద్యుదీకరణ మార్గానికి ప్రధాని మోదీ ప్రారంభోత్సవం చేశారు.

# రాజ్ భవన్‌లో బస చేయనున్న ప్రధాని మోడీ

## తెలంగాణ పర్యటనలో ప్రధాని బిజీ బిజీ

- ఆదిలాబాద్ విజయ సంకల్ప సభలో పాల్గొని, ఆ తర్వాత తమిళనాడు బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని
- తమిళనాడు నుంచి బేగంపేటకు చేరుకోనున్న పీఎం
- రేపు ఉదయం సంగారెడ్డిలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- ఆ తర్వాత పటాన్‌చెరు సభలో పాల్గొననున్న మోడీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాత్రి హైదరాబాద్ రాజ్ భవన్లో బస చేశారు. రెండు రోజులు ప్రధాని మోదీ తెలంగాణలో బిజీబిజీగా పర్యటిస్తున్నారు. సోమవారం ఉదయం ఆదిలాబాద్లో నిర్వహించిన విజయ సంకల్ప సభలో మోదీ పాల్గొన్నారు. ఆ తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం తమిళనాడులో బహిరంగ సభకు హాజరయ్యారు. అక్కడి నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. తమిళనాడు నుంచి నేరుగా బేగంపేట విమానాశ్రయానికి వస్తారు. ప్రధానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి రాజ్ భవన్కు చేరుకుంటారు. సోమవారం రాత్రి అక్కడ బస చేస్తారు. ఆ తర్వాత మంగళవారం ఉదయం సంగారెడ్డికి చేరుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి పఠాన్చెరు చేరుకొని విజయ సంకల్ప సభలో పాల్గొంటారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి

- లౌక్యం ప్రదర్శించిన ముఖ్యమంత్రి
- ప్రధాని మనసు గెలిచిన రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి లౌక్యం ప్రదర్శించారు. ప్రధాని పర్యటన వేళ సమయస్ఫూర్తిగా వ్యవహరించారు. కేసీఆర్ ఎక్కడ పొరపాటు చేసారో, తన హాయంలో అది జరగకుండా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. రాష్ట్రం కోసం రాజకీయాలను పక్కన పెడదామని చెప్పారు. ప్రధాని రాష్ట్రాలకు పెద్దన్నగా అభివర్ణించారు. మోదీ ఆశీస్సులుంటే తెలంగాణ గుజరాత్ లాగా అభివృద్ధి చేస్తామని రేవంత్ చెప్పుకొచ్చారు. రేవంత్ చేసిన అభ్యర్దన కు ప్రధాని సానుకూలంగా స్పందించారు. ప్రధాని పర్యటనను సీఎం రేవంత్ సద్వినియోగం చేసుకున్నారు. తొలుత బీజేపీ తో సఖ్యతగా వ్యవహరించిన మాజీ సీఎం కేసీఆర్, తరువాతి కాలంలో మోదీని టార్గెట్ చేసి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారనే విషయమై రేవంత్ కు పూర్తి అవగాహన ఉంది. దీంతో, తాను సీఎం అయిన తరువాత ఢిల్లీ పర్యటనలోనూ ప్రధాని మోదీని కలిసారు.కేంద్రం-రాష్ట్రం మధ్య పాలనా పరంగా సత్సంబంధాలు కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీని ఆకట్టుకొనే విధంగా వ్యవహరించారు. ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం కోరిన విధంగా ఐపీఎస్ ల కేటాయింపు, కంటోన్మెంట్ లో ప్రభుత్వం కోరిన స్థలం కేటాయించారు. ఇప్పుడు రేవంత్ సీఎం అయిన తరువాత మోదీ తొలి సారి రాష్ట్రానికి వచ్చారు. ప్రధానికి స్వాగతం కోసం రేవంత్ అధికారికంగా స్వాగతం పలికారు.ప్రధానితో కలిసి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అదే వేదిక నుంచి ప్రధానితో తాను సీఎంగా ఏ విధమైన సంబంధాలు కోరుకుంటున్నదీ వివరించారు. రాష్ట్రం అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకెళ్తామన్నారు.

# కాంగ్రెస్‌వి శుష్క వాగ్దానాలు

- ఎన్నికల్లో బుద్ధి చెబుదాం
- లోక్ సభలో తెలంగాణ గళం వినిపిద్దాం
- మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు
- ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు, ముఖ్య నేతలతో హరీష్ రావు సమావేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు, ఆయా జిల్లాలకు చెందిన ఇతర ముఖ్య నేతలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం తెలంగాణ భవన్ లో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు.పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి చెప్పాలన్నారు.

గల్లీలో కాంగ్రెస్ ఉన్నా, తెలంగాణ సమస్యలు డిల్లీ వేదికగా ప్రశ్నించేందుకు, పరిష్కరించేందుకు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలవాలని హరీష్ రావు పిలువునిచ్చారు. రాజీ పడకుండా, తెలంగాణ ప్రయోజనాలు కాపాడటం ఒక్క బి ఆర్ ఎస్ తోనే సాధ్యం అవుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలి.కాంగ్రెస్ మోసాలపై నిలదీయాలి. ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలి.అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. రెండు మూడు హామీలు అసంపూర్తిగా అమలు చేసి అన్ని చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నది.

రుణమాఫీ చెల్లించకుండా చోద్యం చూస్తున్నది, కరెంట్ రాకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పొలాలకు నీరు అందక ట్యాంకర్ లతో నీళ్ళు అందించే కాలం వచ్చింది. కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ఫార్మర్ ల దుస్థితిని కాంగ్రెస్ మళ్ళీ తెచ్చింది.అర్హులు అంటూ గ్యాస్ సబ్సిడీ 30% శాతం మందికే ఇస్తూ, మిగతా 70% వారికి మొండి చేయి చూపుతున్నారు.ఇలాంటి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు ఇంటింటికీ వెళ్ళి చెప్పాలి.మార్చి 17 తో కాంగ్రెస్ 100 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నది.

హామీలు అమలు చేయకుండా చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ను నిలదీయాలి. వానాకాలం వడ్లు బోనస్ ఇచ్చి కొనలేదు. వచ్చే యాసంగి పంటకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని నిలదీయాలి. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే అనునిత్యం నిలదీసే బి ఆర్ ఎస్ తోనే అది సాధ్యం అవుతుంది.

వాస్తవాలను ఎప్పటికపుడు అన్ని వర్గాల ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత ప్రారంభం అయ్యింది.

# కలవపూడి శివను సంప్రదిస్తున్న వైసిపి?

- ఉండి టిడిపి కేడర్ కలపూడి శివ వైపే
- పతిష్ఠాత్మకంగా మారిన ఉండి రాజకీయాలు



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రామరాజు ప్రకటించడంతో ఉండి తెలుగుదేశం రాజకీయం మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) చుట్టూ తిరుగుతుంది. ఉండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివకు రోజురోజు ఆదరణ పెరుగుతుంది. రెండుసార్లు ఉండి నియోజకవర్గం శాసనసభ్యులుగా పనిచేసిన కలవపూడి శివకు గత సార్వత్రిక ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ సీటు కేటాయించారు. అయితే తన అనుచరుడికి ఎమ్మెల్యే సీటు ఇచ్చినప్పటికీ పార్టీ ప్రతిష్ఠత కోసం గెలిపించారు ఎంపీగా కలవపూడి శివ పరాజ్యం పాలయ్యారు. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కరోనా కష్టకాలంలో కార్యకర్తలకు అండదండగా సేవలందించారు. అయితే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఉండి నియోజకవర్గం నుండి సీటు ఆశించారు. అయితే అధిష్టానం రామరాజును అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో తీవ్ర నిరాశాన్ని స్వాపహలకు లోనైనా కలవపూడి శివ తన అనుచర వర్గంతో సమావేశమయ్యారు. టికెట్ కేటాయించే ముందు కనీసం అధిష్టానం తనతో చర్చలు జరపకుండా తనను అవమానపరిచిందని మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు కార్యకర్తలు పార్టీ శ్రేణులు రోజురోజుకు మద్దతు ప్రకటించారు. నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో తమలో ఎంతోమందికి రాజకీయ ఓ నామాలు నేర్పారని, అనేక పదవుల్లో తమను కూర్చోబెట్టారని సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని గౌరవాన్ని కల్పించారని, ఆపదలో ఉన్న ఎంతోమందిని ఆదుకున్నారని తెలిస్తే పలుకుతారని పేర్కొన్నారు. మీరు మాకు రాజకీయం నేర్పలేదని సేవ చేయడం నేర్పారని, ఇంత చేసిన మీకు మా విశ్వాసం చూపించడానికి ఇదే సరైన సమయమని మీరు ఏ నిర్ణయం తీసుకున్న మీతోనే మా పయనం అంటూ వేటుకూరి శివరామరాజు(కలవపూడి శివ) అనుచరులు ఉండి నియోజకవర్గమంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అది సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు ఉండి పై దృష్టి సారించినట్ల తెలిసింది. కలవపూడి శివ ఉండి నియోజకవర్గంలో రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దీంతో ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజకీయాలు ప్రతిష్టాత్మకంగా మారాయి. కలవపూడి శివ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఉండి నియోజకవర్గం టిడిపికి గెలుపోటములు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు వైసిపి అధినేత ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఉండి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తారా అన్న చర్చ కూడా స్థానికంగా వినిపిస్తోంది. ఇదే గనుక జరిగితే ఉండి నియోజకవర్గంలో కలవపూడి శివ మద్దతు లేకుండా ఎవరు ఎమ్మెల్యే గెలుపొందలేరని అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో ఉండి నియోజకవర్గ రాజకీయాలు ఎటువైపు తిరుగుతాయో తెలియని విధంగా తయారైంది.

# నేడు సంగారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 5వ తేదీన మంగళవారం సుడిగాలి పర్యటన జరపనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. సంగారెడ్డిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే సమావేశానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆరోతేదీన మహబూబ్ నగర్ పర్యటనలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. ఏడోతేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తారు. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడైన కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో పలు అభివృద్ధి పనుల్లో రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు.ఏడోతేదీన వేములవాడలోని రాజరాజేశ్వరి దేవాలయాన్ని సందర్శిస్తారు. ఎనిమిదో తేదీన హైదరాబాద్ పాతబస్తీలో రెండో దశ మెట్రో పనులను, తొమ్మిదోతేదీన ఎల్బీనగర్ పరిధిలోని బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ను ప్రారంభిస్తారు. 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి 12వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ మైదానంలో జరిగే మహిళా సదస్సులో పాల్గొంటారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమవుతారు. ప్రధానమంత్రి మోడీతో కలిసి ఆదిలాబాద్ లో జరిగిన సభలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రాలకు పెద్దన్నలా వ్యవహరించాలని, రాష్ట్రాలకు చేయూతనివ్వాలని కోరారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని, మిగతా సమయాల్లో కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధి దిశగా పయనిస్తాయన్నారు.

# గెలుపు గుర్రాల కోసం కెసిఆర్ కసరత్తు

- ప్రతిష్ఠాత్మకంగా లోక్ సభ ఎన్నికల పోరు
- ఇద్దరు సిట్టింగులకు మళ్లీ ఛాన్స్
- మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత
- ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు
- కరీంనగర్ బరిలో బోయినపల్లి వినోద్ కుమార్
- పెద్దపల్లిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఛాన్స్
- అధికారికంగా ప్రకటించిన కేసీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నది. ఆరోగ్యపరంగా పూర్తిగా కోలుకోనప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ భవన్ కు రెండు రోజులుగా వస్తున్నారు. సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూనే, మరోవైపు అభ్యర్థులను సైతం ప్రకటించేందుకు సమాయత్తమయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా నలుగురు పార్లమెంట్ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. గెలువు గుర్రాలు అనే ప్రాతిపదికన నలుగురికి టికెట్లను ఖరారు చేశారు.

**కరీంనగర్‌లో వినోద్ కుమార్**

ఇంతకాలం తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ గా పనిచేసిన బోయినపల్లి వినోద్ కుమార్‌ను కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బి.ఆర్.ఎస్ తరఫున సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. పార్టీలో రెండవ శ్రేణి నాయకులుగా ఆయన కొనసాగుతున్నారు.

14వ లోక్సభలో హనుమకొండ నియోజకవర్గం నుంచి, 16వ లోక్సభలో కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులలో బోయినపల్లి వినోద్ కుమార్ కూడా ఒకరు. ప్రస్తుతం పార్టీ పోలీస్ బ్యూరో మెంబర్ గా వ్యవహరిస్తున్నారు.

లోక్సభలో పార్టీ తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా కూడా పనిచేశారు. వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో జన్మించిన వినోద్ కుమార్ న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, సోషల్ వర్కర్‌గా రాష్ట్ర ప్రజలకు సుపరితులు. లోక్సభ జల వనరుల స్టాండింగ్ కమిటీ, సంప్రదింపుల కమిటీ, వైద్య ఆరోగ్య సంక్షేమ కమిటీ సభ్యులుగా పనిచేశారు. భూ సేకరణ పునరావాస మరియు రీ సెటిల్మెంట్ కు సంబంధించిన జాయింట్ కమిటీలో కూడా చేశారు.ప్రతిష్టాత్మకమైన కరీంనగర్ సీటుకు సంబంధించి అభ్యర్థి విషయంలో కెసిఆర్ ఆచితూచి వినోద్ కుమార్ ను ఎంపిక చేయడం జరిగింది.

**పెద్దపల్లి బరిలో కొప్పుల ఈశ్వర్**

పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కేసీఆర్ సోమవారం ప్రకటించారు. ఎమ్మెల్యేగా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖనిలో జన్మించిన కొప్పుల ఈశ్వర్ డిగ్రీ వరకు చదివారు. తెలుగుదేశం పార్టీతో రాజకీయ రాజకీయ అరంగేట్రం చేసిన ఈశ్వర్ మొట్టమొదటిసారిగా 1994లో ఎమ్మెల్యేగా మేడారం నుంచి గెలుపొందారు. అనంతరం ధర్మపురికి మారారు. వరుసగా ఆరుసార్లు గెలుపొంది రికార్డు సృష్టించారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరినప్పటి నుంచి క్రియాశీలక నేతగా మారారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 26 సంవత్సరాల పాటు సింగరేణి కాలరీస్ కంపెనీలో పని చేసిన కొప్పుల ఈశ్వర్ 2014 నుంచి 2018 ప్రభుత్వ విప్ గా కూడా పనిచేశారు. పెద్దపల్లి సీటు నుంచి కొప్పుల ఈశ్వర్ ను బలమైన అభ్యర్థిగా కెసిఆర్ ప్రతిపాదించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన పెద్దపల్లి ఎంపీ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కొప్పుల ఈశ్వర్ కు పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసే అవకాశం దక్కింది.

**ఖమ్మం బరిలో మళ్లీ నామా**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మక నియోజకవర్గంలలో ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం ఒకటి. సిట్టింగ్ ఎంపీ అయిన నామా నాగేశ్వరరావుకు పార్టీ అధినేత మళ్లీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. దిగ్గజాలు ఢీకొనే ఈ నియోజకవర్గంలో కచ్చితంగా గెలవాలని లక్ష్యంగా కేసీఆర్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా బలపాల గ్రామంలో జన్మించిన నామా నాగేశ్వరరావు గత లోక్సభ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 వరకు ఆయన తెలుగుదేశం పార్టీలో కొనసాగారు.ఎంపీ కాకము ందు నాగేశ్వరరావు మధుకాన్ పేరుతో నిర్మాణ రంగంలో కొనసాగారు. ధనవంతులైన ఎంపీలలో నామా నాగేశ్వరరావు కూడా ఒకరు. 2004లో ఖమ్మం



నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో భారీ మెజార్టీతో ఆయన అప్పటి కేంద్ర మంత్రి రేణుకా చౌదరిని ఓడించారు. లోక్సభలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేతగా పనిచేశారు. నాగేశ్వరరావుకు భార్య ,ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

ఖమ్మం లో నాగేశ్వరరావును ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా నియోజకవర్గ ప్రజలకు మరియు ఇతర రాజకీయ పార్టీలకు కూడా కేసీఆర్ సవాల్ విసిరినట్టయింది.

**మాలోత్ కవితకు మళ్ళీ ఛాన్స్**

ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గం అయిన మహబూబాద్ లోక్ సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు మళ్ళీ అవకాశం దక్కింది. అక్కడి నుంచి పోటీ చేసేందుకు కవితను బరిలోకి దింపుతున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్ కుమార్తె అయిన కవిత 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఐ టి ఎస్ అధికారి బద్రు మాలోత్ సతీమణి అయిన కవితకు ఇద్దరు సంతానం. యువ ఎంపీలలో ఒకరైన కవిత పైనే కేసీఆర్ మళ్ళీ విశ్వాసం ఉంచారు. సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. గిరిజనులకు రిజర్వుడు అయిన ఈ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున మాలోత్ కవితను అధిక మెజార్టీతో గెలిపించాలంటూ కెసిఆర్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఎంపీగా పోటీ చేసేందుకు తనకు మళ్ళీ అవకాశం కల్పించడం పట్ల మాలోత్ కవిత కెసిఆర్‌తో పాటు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సూర్య



కలర్స్

LIFE IS A RAINBOW

features@suryaa.com

సూర్య
విజయవాడ
మంగళవారం
5 మార్చి 2024




# కమలం పార్టీ గెలుపు గుర్రాలు

## 400 స్థానాలలో గెలుపే లక్ష్యం
## తొలి జాబితా విడుదల చేసిన బిజేపీ అధిష్టానం



ప్రధాని నరేంద్ర మోడీ
వారణాసి




కేంద్ర హోంమంత్రి అమిత్ షా - గాంధీనగర్

. కొన్ని రాష్ట్రాల్లో సీట్ల షేరింగ్ ఫార్ములాకు రావడానికి విపక్షాల భారత కూటమితో కూడిన అనేక పార్టీలు ప్రయత్నిస్తున్న తరుణంలో ఎలాంటి ఎన్నికల తేదీలు ప్రకటించకముందే బిజేపీ తన అభ్యర్థులను పేర్లను ప్రకటించడం వల్ల అభ్యర్థులకు ముందస్తుగా ఎన్నికలకు సిద్ధం కావడానికి సమయం లభిస్తుందని ఆ పార్టీ వర్గాలలో వినిపిస్తోంది. గతంలో పార్లమెంటుకు ఎన్నికైన అభ్యర్థుల్లో కనీసం 42 మందిని కొత్త పేర్లతో భర్తీ చేయగా, ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఏడుగురు మంత్రులను కూడా బిజేపీ లోక్ సభ ఎన్నికల రణ రంగంలోకి దించింది. కాగా 2019లో ఐదు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తెలంగాణ, లక్షద్వీప్‌లలోని 127 సీట్లలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 29 సీట్లు మాత్రమే అందునా కేరళలోని 12 సీట్లలో ఒక్క సీటు కూడా బీజేపీ గెలవలేకపోవక పోవటంతో బీజేపీ మిషన్ సౌత్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నట్టు తాజా జాబితాలో కనిపిస్తోంది.



కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు - అరుణాచల్ వెస్ట్



రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ - లక్నో




కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ - అమేథీ



హేమ మాలిని
మధుర



స్పీకర్ ఓం బిర్లా - కోటా




బండి సంజయ్ కుమార్ - కరీంనగర్



కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి - సికింద్రాబాద్



జ్యోతిరాదిత్య సింధియా - గుణ



గజేంద్ర సింగ్ షెకావత్ - జోధ్‌పూర్


195
మంది అభ్యర్థుల .
జాబితాలో 47 మంది
యువకులు, 28 మంది మహిళా
అభ్యర్థులు, 27 మంది షెడ్యూల్డ్ కులాల
(ఎస్సీ) అభ్యర్థులు, 18 షెడ్యూల్డ్ తెగల
(ఎస్టీ) అభ్యర్థులు, 57 మంది
ఓబీసీ/వెనుకబడిన తరగతుల
అభ్యర్థులు ఉన్నారు.

### రాష్ట్రాల వారీగా

పశ్చిమ బెంగాల్‌లో 20, మధ్యప్రదేశ్‌లో 24, గుజరాత్‌లో 15, రాజస్థాన్‌లో 15 మంది యూపీలో 51, కేరళలో 12 సీట్లు, తెలంగాణలో 9 సీట్లు, అసోంలో 11, ఝూర□ండ్‌లో 11, ఛత్తీస్ గఢ్‌లో 11, ఢిల్లీలో 5 సీట్లు, జమ్మూ కశ్మీర్‌లో 2, ఉత్తరాఖండ్‌లో, 2, అరుణాచల్ ప్రదేశ్‌లో, గోవాలో 1, త్రిపురలో 1, అండమాన్ నికోబార్‌లో 1, డామన్ డయ్యూలో 1 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.



కేంద్ర మంత్రి కైలాష్ చౌదరి - బార్మర్



కేంద్ర మంత్రి అజయ్ భట్ - నైనిటాల్



కేంద్ర మంత్రి అర్జున్ ముండా - కుంతి (ఎస్టీ)



మనోజ్ తివారీ
ఈశాన్య ఢిల్లీ



కేంద్ర ఆరోగ్య మంత్రి
మన్సుఖ్ మాండవియా -
పోర్బందర్

## బిజేపి తొలి జాబితా అభ్యర్థులు వీళ్లే

**ఉత్తర ప్రదేశ్**
ప్రధాని మోదీ – వారణాసి
రాజ్‌నాథ్ సింగ్ – లక్నో
స్మృతి ఇరానీ – అమేథీ
రితేష్ పాండే – అంబేద్కర్ నగర్
హేమ మాలిని – మధుర
రవి కిషన్ – గోరఖ్‌పూర్
ప్రదీప్ కుమార్ – కైరానా
సంజీవ్ కుమార్ బల్యాన్ – ముజఫర్ నగర్
ఓం కుమార్ – నగీనా **(SC)**
%ఘనశ్యామ్ లోధి – రాంపూర్
పరమేశ్వర్ లాల్ సైనీ – సంభాల్
కన్వర్ సింగ్ తన్వర్ – అమ్రోహా
మహేష్ శర్మ – గౌతమ్ బుద్ నగర్
భోలా సింగ్ – బులంద్‌షహర్ **(SC)**
సత్యపాల్ సింగ్ బఘేల్ – ఆగ్రా **(SC)**
రాజ్ కుమార్ చాహర్ – ఫతేపూర్ సిక్రి
రాజ్‌వీర్ సింగ్ – ఎటా
ధర్మేంద్ర కశ్యప్ – అఒన్లా
అరుణ్ కుమార్ సాగర్ – షాజహాన్‌పూర్ **(SC)**
అజయ్ మిశ్రా తేని – ఖేరి
రేఖా వర్మ – ధౌరహ్రా
రాజేష్ వర్మ – సీతాపూర్
జల్ ప్రకాష్ రావత్ – హర్దోయ్ (SC)
%అశోక్ కుమార్ రావత్ – మిస్రిఖ్ **(SC)**
%సాక్షి మహారాజ్ – ఉన్నావ్
కౌశల్ కిషోర్ – మోహన్ లాల్ గంజ్ (**(SC)**
%సంగం లాల్ గుప్తా – ప్రతాప్‌గఢ్
ముఖేష్ రాజ్‌పుత్ – ఫరూఖాబాద్
రామ్ శంకర్ కతేరియా – ఇటావా **(SC)**
%సుబ్రత్ పాఠక్ – కన్నౌజ్
దేవేంద్ర సింగ్ భోలే – అక్బర్‌పూర్
భాను ప్రతాప్ సింగ్ వర్మ – జలౌన్ (**(SC)**
%అనురాగ్ శర్మ – ఝాన్సీ
కున్వర్ పుష్పేంద్ర సింగ్ చందేల్ – హమీర్పూర్
%= ఖ% సింగ్ పటేల్ – బండా
సాధ్వి నిరంజన్ జ్యోతి – ఫతేపూర్
ఉపేంద్ర సింగ్ రావత్ – బారాబంకి **(SC)**
లల్లూ సింగ్ – ఫైజాబాద్
సాకేత్ మిశ్రా – శ్రావస్తి
కీర్తి వర్ధన్ సింగ్ – గోండా
జగదాంబిక పాల్ – దోమరియాగంజ్
హరీష్ ద్వివేది – బస్తీ
ప్రవీణ్ కుమార్ నిషాద్ – సంత్ కబీర్ నగర్
పంకజ్ చౌదరి – మహారాజ్‌గంజ్
విజయ్ కుమార్ దూబే – కుషీ నగర్
కమలేష్ పాశ్వాన్ – బన్స్‌గావ్ **(SC)**
%నీలం సోంకర్ – లాల్‌గంజ్ **(SC)**
%దినేష్ లాల్ యాదవ్ 'నిరాహువా' – అజంగఢ్
రవీంద్ర కుష్వాహ – సేలంపూర్
కృపాశంకర్ సింగ్ – జౌన్‌పూర్
మహేంద్ర నాథ్ పాండే – చందౌలీ

**పశ్చిమ బెంగాల్**
నిసిత్ ప్రమాణిక్ – కూచ్ బెహర్ **(SC)**
%మనోజ్ తిగ్గ – అలీపుర్దువార్స్ **(ST)**
%డాక్టర్ సుకాంత మజుందార్ – బాలూర్‌ఘాట్
ఖగెన్ ముర్ము – మల్దహా ఉత్తర
శ్రీరూపా మిత్ర చౌదరి – మల్దహ దక్షిణ
డాక్టర్ నిర్మల్ కుమార్ సాహా – బహరంపూర్
శ్రీ గౌరీ శంకర్ ఘోష్ – ముర్షిదాబాద్
జగన్నాథ్ సర్కార్ – రణఘాట్ (**(SC)**
%శంతను ఠాకూర్ – బంగావ్ **(SC)**
%డా. అశోక్ కందారి – జాయ్‌నగర్ **(SC)**
%డాక్టర్ అనిర్బన్ గంగూలీ – జాదవ్‌పూర్
డా. రతిన్ చక్రవర్తి – హౌరా
లాకెట్ ఛటర్జీ – హుగ్లీ
సౌమేందు అధికారి – కాంతి
హిరణ్మయ్ చటోపాధ్యాయ – ఘటల్
జ్యోతిర్మయ్ సింగ్ మహతో – పురూలియా
డా. శుభాష్ సర్కార్ – బంకురా
సౌమిత్ర ఖాన్ – బిష్ణుపూర్
పవన్ సింగ్ – అసన్సోల్
ప్రియా సాహా – బోల్పూర్ (**(SC)**

**మధ్యప్రదేశ్**
జ్యోతిరాదిత్య సింధియా – గుణ
శివరాజ్ సింగ్ చౌహాన్ – విదిష
శివమంగల్ సింగ్ తోమర్ – మొరెనా
సంధ్యా రాయ్ – భింద్ (**(SC)**
%భరత్ సింగ్ కుష్వాహ – గ్వాలియర్
లతా వాంఖడే – సాగర్
వీరేంద్ర ఖటిక్ – తికమ్‌గర్ (**(SC)**
%రాహుల్ లోధి – దామోహ్
%౨ ఐ% శర్మ – ఖజురహో
గణేష్ సింగ్ – సత్నా
జనార్దన్ మిశ్రా – రేవా
రాజేష్ మిశ్రా – సిద్ధి
షాహదోల్ **(ST)**– హిమాద్రి సింగ్
ఆశిష్ దూబే – జబల్పూర్
ఫగ్గన్ సింగ్ కులస్తే – మండల **(ST)**
%దర్శన్ సింగ్ చౌదరి – హోషంగాబాద్
అలోక్ శర్మ – భోపాల్
రోడ్మల్ నగర్ – రాజ్‌గఢ్
మహేంద్ర సింగ్ సోలంకి – దేవాస్ (**(SC)**
సుధీర్ గుప్తా – మందసోర్
అనితా నగర్ సింగ్ చౌదన్ – రత్లాం **(ST)**
గజేంద్ర పటేల్ – ఖర్గోన్ **(ST)**
జ్ఞానేశ్వర్ పాటిల్ – ఖాండ్వా
దుర్గా దాస్ ఉకే – బెతుల్ **(ST)**

**గుజరాత్**
అమిత్ షా – గాంధీనగర్
వినోద్ భాయ్ లఖ్మషి చావ్డా – కచ్ఛ్ **(SC)**
%రేఖాబెన్ హితేష్‌భాయ్ చౌదరి – బనస్కాంత
భరత్‌సిన్జీ దభి – పటాన్
దినేష్‌భాయ్ కోదర్‌భాయ్ మక్వానా – అహ్మదాబాద్ వెస్ట్ (**(SC)**
%పర్షోత్తం రూపాలా – రాజ్‌కోట్
మన్సుఖ్ భాయ్ మాండవియా – పోర్బందర్
పూనంబెన్ మాడమ్ – జామ్‌నగర్
మితేష్ భాయ్ రమేష్ భాయ్ పటేల్ – ఆనంద్
దేవుసిన్హ్ చౌహాన్ – ఖేడా
రాజ్‌పాల్‌సిన్హ్ మహేంద్రసింగ్ జాదవ్ – పంచమహల్
జస్వంత్‌సిన్హ్ భాభోర్ – దాహోద్ **(ST)**
మన్సుఖ్భాయ్ వాసవ – భరూచ్
ప్రభుభాయ్ నాగర్‌భాయ్ వాసవ – బార్డోలి **(ST)**
సి ఆర్ పాటిల్ – నవ్సారి

**రాజస్థాన్**
ఓం బిర్లా – కోటా
అర్జున్ రామ్ మేఘ్వాల్ – బికనీర్ **(SC)**
దేవేంద్ర ఝఝరియా – చురు
స్వామి సుమేదానంద సరస్వతి – సికార్
భూపేంద్ర యాదవ్ – అల్వార్
రాంస్వరూప్ కోలి – భరత్‌పూర్ **(SC)**
జ్యోతి మిర్ధా – నాగౌర్
పి పి చౌదరి – పాలి
గజేంద్ర సింగ్ షెకావత్ – జోధ్‌పూర్
కైలాష్ చౌదరి – బార్మర్
లుంబరం చౌదరి – జలోర్
మన్నాలాల్ రావత్ – ఉదయపూర్ (**(ST)**
మహేంద్ర మాల్వియా – బన్స్వారా **(ST)**
సి పి జోషి – చిత్తోర్‌గఢ్
దుష్యంత్ సింగ్ – ఝలావర్–బరన్

**కేరళ**
రాజీవ్ చంద్రశేఖర్ – తిరువనంతపురం
ఎమ్ ఎల్ అశ్విని – కాసరగోడ్
సి రఘునాథ్ – కన్నూర్
ప్రఫుల్ల కృష్ణ – వడకర
%వీ ౧% రమేష్ – కోజికోడ్
అబ్దుల్ సలామ్ – మలప్పురం
నివేద సుబ్రమణియన్ – పొన్నాని
సి కృష్ణకుమార్ – పాలక్కాడ్
సురేష్ గోపి – త్రిసూర్
శోభా సురేంద్రన్ – అలప్పుజ
అనిల్ కె ఆంటోని – పతనంతిట్ట
వి మురళీధరన్ – అట్టింగల్

**తెలంగాణ**
బండి సంజయ్ కుమార్ – కరీంనగర్
అరవింద్ ధర్మపురి – నిజామాబాద్
బి. బి. పాటిల్ – జహీరాబాద్
ఈటెల రాజేందర్ – మల్కాజిగిరి
జి. కిషన్ రెడ్డి – సికింద్రాబాద్
డాక్టర్ మాధవి లత – హైదరాబాద్
కొండా విశ్వేశ్వర్ రెడ్డి – చెల్వెల్ల
పి. భరత్ – నాగర్ కర్నూల్ **(SC)**
బూర నర్సయ్య గౌడ్ – భోంగీర్

**అస్సాం**
సర్బానంద సోనోవాల్ – దిబ్రూగర్
కృపానాథ్ మల్లా – కరీంగంజ్ **(SC)**
%పరిమళ్ సుక్లబైద్య – సిల్చార్
అమర్ సింగ్ టిస్సో – అటానమస్ డిస్ట్రిక్ట్ **(ST)**
%బిజులీ కలితా మేధి – గౌహతి
దిలీప్ సైకియా – మంగళ్దోయ్
రంజిత్ దత్తా – తేజ్‌పూర్
సురేష్ బోరా – నౌగాంగ్
కామాఖ్య ప్రసాద్ తాసా – కలియాబోర్
తోపాన్ కుమార్ గోగై – జోర్హాట్
ప్రధాన్ బారుహ్ – లఖింపూర్

**జార ండ్**
తాలా మరాండి – రాజమహల్ **(ST)**
%సునీల్ సోరెన్ – దుమ్కా **(ST)**
%నిషికాంత్ దూబే – గొడ్డ
అన్నపూర్ణా దేవి – కోడర్మ
సంజయ్ సేథ్ – రాంచీ
విద్యుత్ బరన్ మహతో – జంషెడ్‌పూర్
గీతా కోడా – సింగ్‌భూమ్ **(ST)**
అర్జున్ ముండా – కుంతి (**(ST)**
సమీర్ ఒరాన్ – లోహర్దగా **(ST)**
విష్ణు దయాళ్ రామ్ – పలమావు (**(SC)**
మనీష్ జైస్వాల్ – హజారీబాగ్

**ఛత్తీస్‌గఢ్**
చింతామణి మహారాజ్ – సర్గుజా **(ST)**
%రాధేశ్యామ్ రాథియా – రాయ్‌గఢ్ **(ST)**
%కమలేష్ జంగ్డే – జంజ్‌గిర్–చంపా **(SC)**
%సుశ్రీ సరోజ్ పాండే – కోర్బా
తోఖాన్ సాహు – బిలాస్పూర్
సంతోష్ పాండే – రాజ్‌నంద్‌గావ్
విజయ్ బాఘేల్ – దుర్గ్
బ్రిజ్మోహన్ అగర్వాల్ – రాయ్పూర్
రూప్ కుమారి చౌదరి – మహాసముంద్
మహేష్ కశ్యప్ – బస్తర్ **(ST)**
భోజరాజ్ నాగ్ – కాంకేర్ **(ST)**

**ఢిల్లీ**
ప్రవీణ్ ఖండేల్వాల్ – చాందినీ చౌక్
మనోజ్ తివారీ – ఈశాన్య ఢిల్లీ
సుశ్రీ బన్సూరి స్వరాజ్ – న్యూఢిల్లీ
కమల్జీత్ సెహ్రావత్ – పశ్చిమ ఢిల్లీ
రాంవీర్ సింగ్ బిధూరి – దక్షిణ ఢిల్లీ

**జమ్మూ కాశ్మీర్**
జితేంద్ర సింగ్ – ఉధంపూర్
జుగల్ కిషోర్ శర్మ – జమ్మూ

**ఉత్తరాఖండ్**
మాల రాజ్య లక్ష్మి షా – తెహ్రీ గర్వాల్
అజయ్ తమ్టా – అల్మోరా **(SC)**
అజయ్ భట్ – నైనిటాల్–ఉధంసింగ్ నగర్

**అరుణాచల్ ప్రదేశ్**
కిరెన్ రిజిజు – అరుణాచల్ వెస్ట్
తాపిర్ గావో – అరుణాచల్ తూర్పు

**గోవా**
శ్రీపాద్ యెస్సో నాయక్ – ఉత్తర గోవా

**త్రిపుర**
బిప్లబ్ దేబ్ – త్రిపుర

**అండమాన్ మరియు నికోబార్**
బిష్ణు పద రే – అండమాన్ మరియు నికోబార్

**డామన్ మరియు డయ్యూ**
లాలూభాయ్ పటేల్ – డామన్ మరియు డయ్యూ

# ఐపీఎల్ 2024.. సగం సీజన్‌కు సీఎస్‌కే స్టార్ బ్యాటర్ దూరం!



మార్చి 22 నుంచి ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే తొలి 15 రోజుల షెడ్యూల్ను ఐపీఎల్ నిర్వాహకులు వెల్లడించారు. డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ () కెప్టెన్ ఎంఎస్ ధోనీ ప్రాక్టీస్ను కూడా మొదలుపెట్టాడు. అయితే, సీఎస్కేకు చిన్నపాటి షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ డేవన్ కాన్వే ఈ సీజన్ తొలి భాగంలో ఆడటం లేదు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ సందర్భంగా కాన్వే ఎడమ చేతి బొటన వేలికి గాయమైంది. అతడిని పరిశీలించిన వైద్యబృందం శస్త్రచికిత్స అవసరమని.. కనీసం 8 వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించింది. రెండు నెలలపాటు క్రికెట్కు దూరం ఉంటాడు. దీంతో ఏప్రిల్ చివరినాటికి సిద్ధమై.. రెండో సగానికి అందుబాటులో ఉండే అవకాశం ఉంది. గత సీజన్లో సీఎస్కే తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ కాన్వేనే. 16 మ్యాచుల్లో 672 పరుగులు చేశాడు. అయితే, సీఎస్కే నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో చెన్నై తొలి మ్యాచ్లో తలపడనుంది.

**ఆరెంజ్ క్యాప్ అతడిదే: చాహల్**

ఐపీఎల్ 17వ సీజన్లో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపై యుజ్వేంద్ర చాహల్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్ లేదా జోస్ బట్లర్ టాప్ స్కోరర్గా నిలుస్తారని వ్యాఖ్యానించాడు. ఓ యూట్యూబ్ ఛానల్లో మాట్లాడుతూ.. ఆరెంజ్ క్యాప్ వారిద్దరిలో ఒకరు దక్కించుకుంటారు. అలాగే ఎక్కువ వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ను నేను సొంతం చేసుకుంటా (నవ్వుతూ). నా తర్వాత గుజరాత్ బౌలర్ రషీద్ ఖాన్ ఉంటాడు అని చాహల్ తెలిపాడు.

# సెంచరీలపై హార్దిక్ సంచలన వ్యాఖ్యలు!



సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేయడం టైమ్ వేస్ట్ వ్యవహారమని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అన్నాడు. తన దృష్టిలో సెంచరీలు, హాఫ్ సెంచరీలు అంకెలు మాత్రమేనని స్పష్టం చేశాడు. వాటికి పెద్దగా విలువ ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పాడు. చీల మండ గాయంతో గత ఐదు నెలలుగా ఆటకు దూరంగా ఉన్న హార్దిక్ పాండ్యా.. ఐపీఎల్ 2024 సీజన్ కోసం సిద్ధమవుతున్నాడు.

అప్కమింగ్ సీజన్ కోసం క్యాష్ ట్రేడ్ డీలింగ్ ద్వారా గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్లోకి రీఎంట్రీ ఇచ్చిన హార్దిక్ పాండ్యా.. ఆ జట్టు సారథ్య బాధ్యతలు కూడా అందుకున్నాడు. తాజాగా అధికారిక బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ఫ్యాన్ ఈవెంట్లో మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

ఐపీఎల్లో 10 హాఫ్ సెంచరీలు చేయడంపై అభిమానులు ప్రశ్నించగా తనదైన శైలిలో బదులిచ్చాడు. 'నా దృష్టిలో హాఫ్ సెంచరీలు, సెంచరీలు కేవలం అంకెలు మాత్రమే. అదంతా వేస్ట్ ఆఫ్ టైమ్'అని పేర్కొన్నాడు. సెంచరీలు, హాఫ్ సెంచరీల కంటే జట్టు కోసం చేసిన పరుగులకే తాను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని తెలిపాడు.

10 హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్లో బాగా నచ్చేది ఏది? అని ప్రశ్నించగా.. ఈ 10 ఇన్నింగ్స్లో ఓడిపోయిన మ్యాచ్ తనకు నచ్చదని పేర్కొన్నాడు. సెంచరీలపై పాండ్యా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా చర్చనీయాంశమయ్యాయి. ఎవర్ని ఉద్దేశించి పాండ్యా ఈ వ్యాఖ్యలు చేశాడని, కోహ్లీ, రోహిత్లను తక్కువ చేసే ప్రయత్నంలోనే ఇలా మాట్లాడాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సెంచరీలు, హాఫ్ సెంచరీలు కూడా జట్టు విజయాల్లో భాగమవుతాయనే విషయాన్ని హార్దిక్ గ్రహించలేకపోతున్నాడని కొందరు సెటైర్లు పేల్చుతున్నారు.

**నా కెరీర్లో ఆ ఏడాది బెస్ట్..**

తన కెరీర్లో 2015 అద్భుతమైన ఏడాది అని హార్దిక్ పాండ్యా తెలిపాడు. 'ఐపీఎల్లో 2015 నాకు ఎంతో ప్రత్యేకం. ఆ ఏడాది ప్రదర్శనతోనే నేను అంతర్జాతీయ ఆటగాడిగా మారాను. ఒకవేళ ఈ ఏడాది నేను విఫలమై ఉంటే.. ఈ స్థాయికి వచ్చేవాడిని కాదు. ఆ సీజనంతా ముంబై విజయాల్లో నా వంతు పాత్ర పోషించినందుకు చాలా అదృష్టవంతుడిగా ఫీలవుతున్నా.

ఆ సీజన్లో నాకు ఉన్న మధురమైన జ్ఞాపకం ఏంటంటే.. చావోరేవో లాంటి రెండు మ్యాచుల్లో నేను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం. అందుకే ఆ ఏడాది నా జీవితంలోనే అద్భుతమైనది. అక్కడితోనే నా క్రికెట్ ప్రయాణం మొదలైంది. ఐపీఎల్ 2015 కారణంగానే గుజరాత్ నుంచి పెద్ద కలలతో వచ్చిన ఓ కుర్రాడు ఛాంపియన్ ప్లేయర్గా నిలవగలిగాడు'అని పాండ్యా చెప్పుకొచ్చాడు.

## సన్‌రైజర్స్ బౌలింగ్ కోచ్‌గా జేమ్స్ ఫ్రాంక్లిన్

న్యూజిలాండ్ మాజీ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ ప్లేయర్ జేమ్స్ ఫ్రాంక్లిన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పేస్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యారు. గత సీజన్ వరకు పేస్ బౌలింగ్ కోచ్‌గా కొనసాగిన డేయిల్ స్టెయిన్.. వ్యక్తిగత కారణాలతో తప్పుకోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ జేమ్స్ ఫ్రాంక్లిన్కు పేస్ బౌలింగ్ కోచ్ బాధ్యతలు అప్పగించింది.

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆరెంజ్ ఆర్మీ ఓ ప్రకటనను విడుదల చేసింది. 'డేయిల్ స్టేయిన్ ఈ సీజన్ కోసం జట్టుతో కలవడం లేదు. వ్యక్తిగత కారణాలతో అతను బౌలింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను మా నూతన బౌలింగ్ కోచ్‌గా నియమిస్తున్నాం.'అని సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ ప్రకటనలో పేర్కొంది. అలాగే జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను జట్టులోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపింది.

ఫ్రాంక్లిన్ 2011, 2012 సీజన్లు ముంబై ఇండియన్స్ తరఫున బరిలోకి దిగాడు. కోచ్‌గా ఐపీఎల్‌లో పని చేసిన అనుభవం మాత్రం అతనికి లేదు. కౌంటీ క్రికెట్‌లో మిడిల్ సెక్స్, దర్హమ్ జట్లతో పాటు ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్, బర్మింగ్‌హామ్ ఫోనిక్స్ జట్లకు ఫ్రాంక్లిన్ కోచ్‌గా సేవలందించారు. అంతేకాకుండా సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్ డానియల్ వెటోరికి జేమ్స్ ఫ్రాంక్లిన్ అత్యంత సన్నిహితుడు. ఈ ఇద్దరూ న్యూజిలాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడారు. మిడిల్ సెక్స్, బర్మింగ్‌హామ్ జట్లకు కోచ్‌లుగా వ్యవహరిస్తున్నారు.

అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ జట్టు సారథ్య బాధ్యతలను ప్యాట్ కమిన్స్‌ను అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. 'ఆరెంజ్ ఆర్మీ.. మన కొత్త నాయకుడు ప్యాట్ కమిన్స్' అని ట్విటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోస్ట్ చేసింది. గతేడాది దుబాయ్ వేదికగా జరిగిన ఐపీఎల్ వేలంలో కమిన్స్ కోసం సన్‌రైజర్స్ రూ.20.50 కోట్లు కుమ్మరించిన విషయం తెలిసిందే.

ఈ ఆస్ట్రేలియా కెప్టెన్ కోసం త్రిముఖ వ్యూహంతో భారీ ధర వెచ్చించింది. బౌలింగ్, బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా ఉపయోగించుకోవచ్చని కమిన్స్‌ను సొంతం చేసుకుంది.


ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 23న కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆడనుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీసీసీఐ 22 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే ప్రకటించింది. ఫస్టాఫ్ షెడ్యూల్‌లో హైదరాబాద్ వేదికగా రెండు మ్యాచ్‌లు మాత్రమే జరగనున్నాయి. మార్చి 23న ముంబైతో తొలి మ్యాచ్ జరగనుండగా.. ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్‌తో మరో మ్యాచ్ జరగనుంది. ఈ ఫస్టాఫ్ షెడ్యూల్‌లో సన్‌రైజర్స్ మొత్తం 4 మ్యాచ్‌లు ఆడనుంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు:

ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఎయిడెన్ మార్క్‌రమ్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉపేంద్ర యాదవ్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్ (ట్రేడ్), అభిషేక్ శర్మ, మార్కో జేన్సన్, వాషింగ్టన్ సుందర్, సాన్‌విర్‌సింగ్ , భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్ మహరాజ్ సింగ్, జాతవేద్ సుబ్రమణ్యన్.




## రోహిత్‌సేన.. లైట్ తీసుకోవద్దు : గవాస్కర్



భారత్-ఇంగ్లండ్ సుదీర్ఘ సిరీస్ అంతిమ ఘట్టానికి చేరుకుంది. అయిదు టెస్టుల సిరీస్లో చివరి మ్యాచ్ ధర్మశాల వేదికగా జరగనుంది. గురువారం నుంచి ఈ ఆఖరి టెస్టు ప్రారంభం కానుంది. ఇప్పటికే సిరీస్ను టీమిండియా 3-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.అయితే ధర్మశాలలో వాతావరణ పరిస్థితులు భారత్ కంటే ఇంగ్లండ్కు అనుకూలంగా ఉంటాయని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. ఇటీవల ధర్మశాల వేదికగా అఫ్గానిస్థాన్తో జరిగిన టీ20లో టీమిండియా ఆటగాళ్లు చలిలో తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. డ్రింక్స్ బ్రేక్లో వేడినీటి బ్యాగ్లపై అరచేతులు ఉంచి చలిని ఎదుర్కొన్నారు. కాగా, వాతావరణశాఖ ప్రకారం ధర్మశాల టెస్టు ప్రారంభమయ్యే గురువారం రోజు ఉష్ణోగ్రత 6 డిగ్రీల సెల్సియస్కు పడిపోవచ్చు. అంతేగాక మొదటి రెండు రోజుల పాటు తేలిక పాటి జల్లులు కురిసే అవకాశాలు ఉన్నాయి. మొదటి రోజు 82% ఉరుములతో కూడిన జల్లులు పడే ఛాన్స్ ఉంది. రెండు, మూడు, నాలుగు రోజుల్లో కాస్త ఉష్ణోగ్రత పెరగవచ్చు. తిరిగి ఆట చివరిరోజు వరుణుడు మరోసారి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితులన్నీ తమ స్వదేశంలో ఆడుతున్నట్లుగా ఇంగ్లండ్కు అనుభూతి కలిగిస్తుందని సునీల్ గవాస్కర్ అన్నాడు. అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియనషిప్ ఫైనల్లో ప్రతి మ్యాచ్ కీలకమని రోహిత్ సేనకు సూచించాడు. ఫైనల్కు అవకాశాలు మెరుగుపర్చుకోవాంటే ఆఖరి టెస్టును తేలిక తీసుకోవద్దని తెలిపాడు."సిరీస్లో మరో టెస్టు మాత్రమే మిగిలి ఉంది. ధర్మశాల పరిస్థితులు టీమిండియా కంటే ఇంగ్లండ్కే సానుకూలంగా ఉంటాయి. తమ సొంతగడ్డపై ఆడుతున్న అనుభూతి ఇంగ్లండ్కు కలిగేలా ధర్మశాల పరిస్థితులు ఉంటాయి. బంతి గాల్లోనే స్వింగ్ చేసేలా చూడాలి. పిచ్కు తగ్గట్లుగా స్పందిస్తూ బౌలింగ్ చేయాలి. అయితే ఇప్పటికే సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా ఆఖరి టెస్టును కాస్త తేలిక తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కానీ ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్కు అర్హత సాధించాలంటే ప్రతి మ్యాచ్ పాయింట్లు కీలకమని గుర్తుంచుకోవాలి"అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు.

## అలాంటి వాగ్వాదం సరైంది కాదు..

# క్రికెట్ విషయంలో వారిద్దరూ ఒకటే

### అఫ్ఘాన్ ప్లేయర్ నవీనుల్ హక్

గతేడాది రికార్డుల జోరుతోపాటు వాగ్వాదంతో ఐపీఎల్ సీజన్ హైలైట్గా నిలిచింది. ఇద్దరూ స్టార్లే కావడం.. ఎవరూ వెనుకడుగు వేయకపోవడంతో వాగ్వాదం తీవ్రస్థాయికి చేరుకుంది. చివరికి సహచరులు అడ్డుకోవడంతో ఆ సమస్య అక్కడితో ముగిసింది. ఇప్పటికే అర్థమై ఉంటుంది కదా.. వారిద్దరూ విరాట్ కోహ్లీ, గౌతమ్ గంభీర్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - లఖ్నవూ సూపర్ జెయింట్స్ మ్యాచ్ సందర్భంగా తొలుత నవీనుల్ హక్తో విరాట్ కోహ్లీ మాటల యుద్ధం ప్రారంభమైంది. మధ్యలోకి గౌతమ్ గంభీర్ రావడంతో వివాదం ముదిరింది. గతేడాది జరిగిన ఆ ఘటనను అఫ్గాన్ ప్లేయర్ నవీనుల్ హక్ ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేశాడు. బెంగళూరులో ఆర్సీబీతో తలపడ్డాం. వివాదానికి అక్కడే బీజం పడింది. ఆ మ్యాచ్లో మేం చివరి బంతికి విజయం సాధించాం. ఆ సమయంలో అవేశ్ ఖాన్ తన హెల్మెట్ను విసిరి సంబరాలు చేసుకున్నాడు. ఇది విరాట్కు నచ్చినట్లు లేదు. ఆ తర్వాత మేం లఖ్నవూకు వచ్చేశాం. అక్కడ మళ్లీ ఆ జట్టుతో మ్యాచ్ ఆడాం. నేను తొమ్మిదో డౌన్ లేదా పదో డౌన్లో బ్యాటింగ్కు వచ్చా. స్వల్ప స్కోర్లు నమోదైన ఆ మ్యాచ్లో మేం ఓడిపోయాం. అయితే, వారి నుంచి స్లెడ్జింగ్ వస్తుందని ఊహించలేదు. అది జరిగిపోయింది. మ్యాచ్ ముగిసిన తర్వాత కరచాలనం వద్ద కూడా ఇదే పరిస్థితి. మరీ ముఖ్యంగా విరాట్, సిరాజ్ నుంచి మాటల యుద్ధం మొదలైంది.గత మ్యాచ్లో మేం గెలిచిన తర్వాత.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని గంభీర్ సైగలు చేయడం ఆర్సీబీకి నచ్చినట్లు లేదు. చివరి బంతికి సింగిల్ అవసరమై ఒక్క వికెట్ ఉన్న నేపథ్యంలో మేం గెలిచాం. రనౌట్ చేయడంలో వారు విఫలమయ్యారు.

అదే లఖ్నవూలో వాగ్వాదం పెరగడానికి కారణమైంది. ఇక్కడ స్వల్ప స్కోరును ఛేదించడంలో మేం తడబడ్డాం. క్రీడా స్ఫూర్తి ప్రకారం.. ఇలాంటి వివాదం క్రికెట్కు మంచిది కాదు. అయితే, క్రికెట్ పట్ల గంభీర్ ఎంతటి అభిమానం చూపిస్తాడో.. విరాట్ కోహ్లీ కూడా అలాగే ఉంటాడు అని తెలిపాడు.



### ఐపీఎల్‌కు కూడా రాహుల్ దూరమేనా?



టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మరోసారి గాయాలతో జట్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఐపీఎల్-2023లో గాయపడిన రాహుల్ గతేడాది ఆసియా కప్లో పునరాగమనం చేశాడు. ఆ తర్వాత వరల్డ్ కప్, దక్షిణాఫ్రికా పర్యటనలో వన్డే, టెస్టు సిరీస్ ఆడాడు. ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ టెస్టు సిరీస్లో తొలి మ్యాచ్ ఆడాడు.అనంతరం ఉప్పల్ టెస్టులో మరోసారి గాయపడ్డాడు. అయినప్పటికీ ఇంగ్లండ్తో చివరి మూడు టెస్టులకు ఎంపికయ్యాడు. 90 శాతం ఫిట్గా ఉన్నాడని, భారత జట్టుతో చేరతాడని బీసీసీఐ పేర్కొంది. కానీ కట్ చేస్తే.. ఇంగ్లండ్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. 'రాహుల్ను బీసీసీఐ వైద్యబృందం నిశితంగా పరిశీలిస్తుంది. లండన్ వైద్యుల సమన్వయంతో చికిత్స అందిస్తోంది. ధర్మశాల టెస్టుకు అతడు దూరమయ్యాడు' అని బీసీసీఐ రాహుల్ గురించి ఓ ప్రకటన రిలీజ్ చేసింది.

దీంతో రాహుల్ భవితవ్యంపై ప్రశ్నలు మొదలయ్యాయి. గత కొన్నాళ్లుగా వరుసగా గాయాలపాలవుతున్న రాహుల్ ఇప్పటికీ టీ20 జట్టులో చోటు కోల్పోయాడు. ఇటీవల అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్లో రీఎంట్రీ ఇచ్చినప్పటికీ రాహుల్కు అవకాశం దక్కలేదు. 2022 టీ20 వరల్డ్కప్లో ఇంగ్లండ్తో జరిగిన సెమీఫైనల్లోనే చివరిగా భారత్ తరఫున టీ20 ఆడాడు. ఈ నేపథ్యంలో జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్లో జట్టులో రాహుల్ చోటు ప్రశ్నార్థకంగా మారింది. ఐపీఎల్లో సంచలన ప్రదర్శన చేస్తేనే వరల్డ్ కప్లో భారత జట్టులో చోటు అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. మరోవైపు ఇదే సమయంలో రాహుల్ గాయపడటం అతడికి మరింత ప్రతికూలంగా మారింది. అయితే రాహుల్ గాయంపై, అతని భవిష్యత్తుపై బీసీసీఐ వర్గాలు కీలక విషయాలు వెల్లడించాయి."లండన్లో అత్యుత్తమ వైద్యనిపుణులతో కేఎల్ రాహుల్ చికిత్స తీసుకుంటున్నాడు. ఆదివారం తిరిగి భారత్కు చేరుకుంటాడు. ఆ తర్వాత జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) బెంగళూరులో పూర్తిగా కోలుకుంటాడు. అతిత్వరలో ఎన్సీఏ నుంచి ఫిట్నెస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందుతాడు. ఐపీఎల్కు అందుబాటులో ఉంటాడు. అంతేగాక టీ20 ప్రపంచకప్కు రాహుల్ వికెట్కీపర్-బ్యాటర్గా ఎంపికయ్యేలా టీమిండియా సెలక్టర్ల దృష్టిలో ఉన్నాడు" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్లో రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్కు కెప్టెన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే.

### చిక్కుల్లో టీమిండియా మాజీ కోచ్..


## కోటి రూపాయలు సీజ్!



భారత మహిళల క్రికెట్ టీమ్ మాజీ కోచ్ తుషార్ అరోథే చిక్కుల్లో పడ్డాడు. వడోదర స్పెషల్ ఆపరేషన్స్ పోలీసులు శనివారం ప్రతాప్గంజ్లోని తుషార్ అరోథే ఇంటిపై సోదాలు నిర్వహించి కోటి రూపాయాలు స్వాధీనం చేసుకున్నారు. అతని సన్నిహితుల వద్ద మరో 38 లక్షలు సీజ్ చేశారు.చట్టవిరుద్ధమైన పనులు చేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తుషార్ అరోథే ఇంటిపై రైడ్ చేసినట్లు తెలుస్తోంది. అరోథే కుమారుడు రిషి.. క్రికెట్ బెట్టింగ్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలు ఉన్నాయి. తాజా రైడ్స్ నేపథ్యంలో అరోథే కుటుంబం మొత్తం ఈ బెట్టింగ్ రాకెట్లో భాగమైనట్లు తెలుస్తోంది. సీజ్ చేసిన నగదుకు సంబంధించి అరోథే .. పోలీసులకు స్పష్టమైన సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అతని సన్నిహితులు విక్రాంత్ రైపత్వార్, అమిత్ జనిత్ల వద్ద ఎస్ఓటీ పోలీసులు రూ. 38 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. తుషార్ అరోథేపై బెట్టింగ్ ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. 2019లోనే తుషార్ అరోథే ఐపీఎల్ బెట్టింగ్ రాకెట్లో తొలిసారి అరెస్ట్ అయ్యారు. అతనితో పాటు 18 మందిని అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెయిల్ వచ్చినా.. తుషార్ అరోథే కోచింగ్ కెరీర్కు ఎండ్మార్క్ పడేలా చేసింది. 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ చేరిన భారత జట్టుకు అరోథే కోచ్గా వ్యవహరించాడు. 2018లో టీమిండియా కోచింగ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ఆయన.. తర్వాత అనేక చట్ట విరుద్ధ కార్యక్రమాల్లో భాగమయ్యారు. బరోడా రంజీ టీమ్కు కూడా అరోథో కోచ్గా పని చేశారు.

### బాలీవుడ్, పార్టీలు చేసుకోవడం గురించి కాదు

## నా వరకు ఐపీఎల్ సీరియస్ క్రికెట్



ఐపీఎల్ 2024 సీజన్కు ముందు కోల్కతా నైట్రైడర్స్ ఆటగాళ్లకు ఆ జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఐపీఎల్ అంటే బాలీవుడ్ హీరోయిన్స్, మ్యాచ్ తర్వాత జరిగే పార్టీలు కాదని.. ఆటపై ఫోకస్ పెట్టాలని సూచించాడు. గత సీజన్ వరకు లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు మెంటార్గా వ్యవహరించిన గంభీర్.. ఈ ఏడాది కేకేఆర్కు మారాడు.గతంలో ఆ జట్టు సారథిగా 2012, 2014 సీజన్లలో కేకేఆర్ను విజేతగా నిలిపాడు. కేకేఆర్ మెంటార్గా జట్టుకు సేవలందించేందుకు రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నాడు. అప్కమింగ్ సీజన్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ షోలో పాల్గొన్న గౌతమ్ గంభీర్.. తమ ఆటగాళ్లను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్ అంటే ఏదో సరదాగా తీసుకునే అంశం కాదని మా ఆటగాళ్లకు తొలి రోజే స్పష్టం చేశా. ఐపీఎల్ అంటే బాలీవుడ్ హీరోయిన్లు, మ్యాచ్ల తర్వాత చేసుకునే పార్టీలు కాదు. పోటాపోటీగా సాగే క్రికెట్ టోర్నీ. ప్రపంచంలోనే క్రికెట్ లీగ్లన్నింటిలో నూ ఈ టోర్నీ మాత్రమే సరైన దిశలో వెళ్తోందని నా విశ్వాసం.ఎన్నో ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్కు ఏ మాత్రం తీసిపోకుండా విజయవంతంగా సాగుతున్న లీగ్ ఇది. అందుకు తగ్గట్లుగానే మైదానంలో మన ఆటతీరు ఉండాలి. ముఖ్యంగా అభిమానులు మనపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వారి పట్ల నిజాయితీగా ఉండాల్సిన అవసరం ఉంది. మన ఆట తీరుతో వాళ్ల ముఖాలపై చిరునవ్వులు పూయించాలి.అందరితో పోలిస్తే కోల్కతా అభిమానులే మరింత విశ్వాస పాత్రులుగా ఉంటారని నా అభిప్రాయం. తొలి మూడు సీజన్లలో దారుణంగా విఫలమైనా వారు జట్టుకు అండగా నిలిచారు. అలాంటి వాళ్ల కోసం మనం కచ్చితంగా టైటిల్ గెలవాలి'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

# సూర్య సినిమా

## హిలేరియస్ ఎంటర్‌టైనర్ ఆయ్



వరుస విజయవంతమైన చిత్రాలను రూపొందిస్తోన్న నిర్మాణ సంస్థ 2 పిక్చర్స్ బ్యానర్పై ప్రొడక్షన్ నెం.9 చిత్రం ఆయ్. త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. ఎనర్జిటిక్ హీరో నార్నె నితిన్, హీరోయిన్ నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సక్సెస్ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాస్తో విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆయ్ సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో చిత్ర యూనిట్ ప్రమోషనల్ యాక్టివిటీస్ను వేగవంతం చేసింది. అందులో భాగంగా ఈ హిలేరియస్ ఎంటర్టైన్మెంట్ టైటిల్ను అనౌన్స్ చేశారు. నిర్మాత బన్నీవాస్, హీరో నార్నె నితిన్, హీరోయిన్ నయన్ సారిక, డైరెక్టర్ అంజి కంచిపల్లి మధ్య జరిగే సరదా ఫోన్ సంభాషణతో టైటిల్ను వినూత్నంగా ప్రకటించటం విశేషం. ప్రొడ్యూసర్స్ లో ఒకరైన బన్నీవాస్ దర్శకుడు అంజికి ఫోన్ చేస్తారు. టైటిల్ గురించి మాట్లాడే సందర్భంలో డైరెక్టర్ గోదావరి ప్రాంత ప్రజలు మాట్లాడే ఆయ్ పదంతో విసిగిపోతారు. అదే క్రమంలో హీరో, హీరోయిన్లకు సైతం కాల్ కనెక్ట్ చేస్తారు. ఈ సందర్భంగా ఆయ్‌ని తప్పుగా టీమ్ అర్థం చేసుకోవటంతో వీడియో చూస్తున్నవారికి నవ్వు తెప్పిస్తుంది.

## సుదీర్ఘ విరామం తర్వాత మన్మథుడు జోడి



కింగ్ నాగార్జున కెరీర్‌లో ఎంతో స్పెషల్ మూవీగా నిలిచి పోయింది మన్మథుడు. విజయ భాస్కర్ దర్శకత్వంలో త్రివిక్రమ్ కథ మాటలు అందించిన ఈ కూల్ లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తెరపైకి వచ్చి 22 ఏళ్లవుతోంది. మన్మథుడు సినిమాలో అభిగా నాగార్జున, మహి క్యారెక్టర్ లో అన్షు జోడి ప్రేక్షకుల్ని ఆకట్టు కుంది. అన్షు పెళ్లయ్యాక కుటుం బంతో లండన్‌లో స్థిరపడింది. ఇటీవల ఆమె ఇండియాకు వచ్చింది. హైదరాబాద్లోని తన స్నేహితు లను మీట్ అవు తోంది. ఈ సందర్భంగా అన్షు ఫ్రెండ్ ఇచ్చిన పార్టీకి నాగార్జున, అమల హాజరయ్యారు. ఇన్నేళ్ల తర్వాత ఈ పార్టీలో మన్మథుడు జంట నాగార్జున, అన్షు మీట్ అయ్యారు. తాము కలిసి నటించిన మెమొరీస్ షేర్ చేసుకు న్నారు. నాగార్జున, అన్షు మీట్ అయిన ఫొటోస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతు న్నాయి. అభి, మహి బెస్ట్ పెయిర్ అంటూ నెటిజన్స్ స్పందిస్తున్నారు.

## గామి నాకు ఒక సాహస యాత్రలా సాగింది



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ చాందినీ చౌదరి విలేకరుల సమావేశంలో 'గామి' విశేషాలని పంచుకున్నారు. గామి ప్రాజెక్ట్ లో మొదటి రోజు నుంచి వున్నాను. మను సినిమా చేసినప్పుడు దర్శకుడు విద్యాధర్ గారితో పరిచయమయ్యారు. గామి అంటే సీకర్.. తాను అనుకున్న గమ్యాన్ని గమించేవాడు గామి. వారణాసి, కుంభమేళ, కాశ్మీర్, హిమాలయాలు.. ఇలా రియల్ లోకేషన్స్ లో ఈ సినిమా అద్భుతంగా చిత్రీకరించాం. మా టీంలో నేను ఒక్కరే అమ్మాయిని. అందరం ఒక బస్ లో వెళ్లి సూర్యస్తమయం వరకూ షూటింగ్ చేసి వచ్చే వాళ్ళం. షూటింగ్ లో చాలా సవాల్ తో కూడిన పరిస్థితులు ఉండేవి. ముఖ్యంగా వాష్ రూమ్ యాక్సిస్ లేకపోవడం వలన నీరు కూడా తాగేదాన్ని కాదు. దాదావు నెల పాటు ఇలా షూటింగ్ చేశాం. ఇందులో చూపించిన స్టంట్స్ రియల్ గా చేశాం. గడ్డకట్టిన మంచు పొరల మీద నడిచినప్పుడు పగుళ్ళు వచ్చాయి. పొరపాటున కిందపడితే ప్రాణానికే ముప్పు. అలాంటి సమయంలో నా దగ్గర ఉన్న లగేజ్ ని పారేసి జంప్ చేసి లక్కీగా బయటపడ్డాను. ఈ సినిమా ప్రయాణం అంతా ఒక సాహస యాత్రలా జరిగింది. కమర్షియల్ సినిమాలు చేయొచ్చు. నేను చేశాను కూడా. అయితే సినిమా పరిశ్రమలోకి వచ్చిందే ఒక ప్యాషన్ తో. కొన్ని కథలు విన్నప్పుడు నన్ను నేను నియత్రించుకోలేను. 'గామి' కథ విన్నప్పుడు కూడా ఖచ్చితంగా అందులో భాగం కావాలనిపించింది. నా మనసుకి చాలా తృాప్తిని ఇచ్చిన సినిమా ఇది. కలర్ ఫోటో తర్వాత ఒక సీరియస్ పెర్ఫార్మర్ గా గుర్తింపు వచ్చింది. నా వర్క్ ని ఇంకా ఎలా మెరుగుపరిచుకోవచ్చు అనే దానిపైనే ద్రుష్టి పెడుతున్నాను. గామి కి సమయం పడుతుందని తెలుసు. ఎందుకంటే చెప్పే కథ పెద్ద కాన్వాస్ లో వుంది. మేము లిమిటెడ్ క్రూ తో వెళ్లాం. పైగా దర్శకుడు విద్యాధర్ క్రాఫ్ట్ మీద చాలా పర్టిక్యులర్ గా వుంటారు. తను అనుకున్నది వచ్చే వరకు ప్రయత్నిస్తాడు. చాలా డిఫరెంట్ వాతావరణ పరిస్థితిలలో తీసిన సినిమా ఇది. దీనివలన తప్పకుండా సమయం పడుతుంది.


## టెన్‌మినిట్స్ ఉన్నా టెన్ ఇయర్స్ గుర్తుండే క్యారెక్టర్ చేస్తా



పాన్ ఇండియా మూవీ రికార్డ్ బ్రేక్ మార్చ్ 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా హీరో నిహార్ కపూర్ మీడియాతో ముచ్చటిస్తూ సినిమా గురించి ఎన్నో విషయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ. నేను ముందు గ్యాంగ్ స్టర్ గంగరాజు సినిమా చేశాను. ఆ సినిమా చేస్తున్న సందర్భంలో చదలవాడ శ్రీనివాసరావు గారు చాలా బాగా చేసావు ఒక కథ ఉంది ఆ కథకు నువ్వు యాప్ట్ అవుతావు అని చెప్పారు. కథ వినగానే చాలా ఎక్సైటింగ్ గా అనిపించి చేస్తానని ఒప్పుకున్నాను. హీరోగా అని కాకుండా క్యారెక్ట్రరైజేషన్ చాలా బాగుండడంతో ఈ కథ ఒప్పుకున్నాను. ఇద్దరు అనాథలు అడవిలో పెరుగుతూ ఉంటాం. మేము ట్విన్స్. అడవి నుంచి కుస్తీ పోటీలు నేర్చుకుని సిటీకి వచ్చి ఇంటర్నేషనల్ లెవెల్ లో డబ్ల్యూ డబ్ల్యూ ఈ దాకా వెళ్లడం ఆ ప్రయాణాన్ని చాలా బాగా చూపించారు. ఇది కూడా కమర్షియల్ సినిమా నే. దంగల్ తో కంపారిజన్ ఉండదు. అందులో కుస్తీ పోటీలు ఇవన్నీ డీటెయిల్ గా ఉంటాయి. ఇందులో కుస్తీ పోటీల గురించి చెబుతూ ఇద్దరు అనాథల జర్నీ ఇంటర్నేషనల్ లెవెల్ దాకా వెళ్ళింది అలాగే సెంటిమెంట్ ఎమోషనల్ అన్ని కలగలిపిన ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది. మంచి మదర్ సెంటిమెంట్ సాంగ్స్ ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ సినిమాలో ఉంటాయి. ఇందులో డబ్ల్యూ డబ్ల్యూ పోటీలు చూపిస్తున్నాము. కుస్తీ పోటీల నుంచి డబ్ల్యు డబ్ల్యు ఈ దాకా జరిగే ట్రాన్స్ఫర్మేషన్ ఎలా ఉంటుంది అనేది మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. రాజస్థాన్ హర్యానా లాంటి ప్రాంతాల్లో కుస్తీ పోటీలు ఎక్కువగా జరుగుతాయి ఆ డీటైలింగ్ మీద నార్త్ వాళ్ళు ఎక్కువ సినిమాలు తీస్తారు. కానీ మన సినిమాలో కుస్తీ పోటీలతో పాటు మిగతా ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. ఇది తెలుగు సినిమా అయినా ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా. ఇలాంటి సినిమా తెలుగుతోనే ఆగిపోకూడదు. అందుకే ఎనిమిది భాషల్లో వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ చేస్తున్నాం. రీసెంట్ గా కన్నడ చెన్నై వెళ్లి అక్కడ ప్రమోట్ చేయడం జరిగింది. కన్నడలో రెస్పాన్స్ చాలా బాగా వచ్చింది. ముంబైలో కూడా ఇలాంటి కథలు ఎక్కువగా చూస్తారు అక్కడ కూడా చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇంకా మలయాళం ఒడియాలో కూడా నెక్ట్స ప్రమోట్ చేస్తున్నాము.

## భీమా డిఫరెంట్ జోనర్ కథ

మాచో హీరో గోపీచంద్ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ భీమా. ఈ సినిమాకి ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధామోహన్ లావిష్ గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్ గా నటించారు. టీజర్ , ట్రైలర్, పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కె కె రాధామోహన్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. మా సహా నిర్మాత శ్రీధర్ గారు, దర్శకుడు హర్ష ఈ కథతో గోపీచంద్ గారి దగ్గరకి వెళ్లారు. గోపీచంద్ గారికి కథ చాలా నచ్చింది. ఇంతకుముందు గోపీచంద్ గారితో పని చేశాం. ఆ అనుబంధంతో ఆయన నన్ను సజెస్ట్ చేశారు. తర్వాత నేనూ కథ విన్నాను. కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ వున్నాయి. గోపీచంద్‌గారు ఇంతకుముందు పోలీస్ పాత్రలు చేశారు కానీ ఈ పాత్ర చాలా డిఫరెంట్. చాలా కొత్త జోనర్ లో వుండే కథ ఇది. ఈ జోనర్ గోపి గారు గతంలో చేయలేదు. ప్రస్తుతం ప్రేక్షకుల ఇలాంటి కథలని గొప్పగా ఆదరిస్తున్నారు. తప్పకుండా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందనే నమ్మకంతో ప్రాజెక్ట్‌ని మొదలుపెట్టాం. కథలో చాలా సర్ ప్రైజ్ ఎలిమెంట్స్ వున్నాయి. ట్రైలర్ లో పోలీస్ కాకుండా గోపిచంద్ గారి మరో గెటప్ చూసి ప్రేక్షకులు చాలా ఎక్సయిట్ అవుతున్నారు. అది ఏమిటనేది మార్చి 8న తెలుస్తుంది.



'అఖండ' కి భీమాకి ఏ మాత్రం పోలిక లేదు. భీమాలో చూపించిన పరశురామక్షేత్రం బెంగళూరు, బాదామి పరిసరప్రాంతాల్లో వుంటుంది. అక్కడ జరిగే కథ ఇది. శివాలయం, అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం. అఘోరాలకు కథతో సంబంధం లేదు. కథ, జోనర్ పరంగా ఇది చాలా డిఫరెంట్ మూవీ. ప్రతి ప్రాజెక్ట్ నిర్మాతకు రిస్కే. అయితే మనం ముందు కథని నమ్మాలి. ప్రేక్షకుల అభిరుచి తగ్గట్టు కథ ఉందా లేదా? ప్రాజెక్ట్స కి సరిపడా నటీనటులు ఎవరు? ఎలాంటి సాంకేతిక నిపుణులు ఎంచుకోవాలని తెలుసుకొని ముందుకు వెళ్ళడమే. హర్ష చాలా క్లారిటీ వున్న దర్శకుడు. తను కొరియోగ్రఫర్ కూడా. మా బెంగాల్ టైగర్ సినిమాకి చేశారు. భీమాని చాలా అద్భుతంగా తీశారు. అలాగే ఇందులో రెండు పాటలకు కొరియోగ్రఫీ కూడా చేశారు.

## మిడిల్‌క్లాస్ రాముడిగా విజయ్‌దేవరకొండ



స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా టీజర్ రిలీజ్ అయ్యింది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను హోల్ సమ్ ఎంటర్ టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు.ఇవాళ ఫ్యామిలీ స్టార్ టీజర్ రిలీజ్ చేశారు. గోపీ సుందర్ కంపోజ్ చేసిన 'దేఖొరో దెఖో..' సాంగ్ తో హీరో క్యారెక్టరైజేషన్‌ను వర్ణిస్తూ సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంది. సర్ నేమ్ కు సరెండర్ అయి, ఫ్యామిలీ అంటే వీక్ నెస్ ఉన్న కలియుగ రాముడిగా హీరో విజయ్ దేవరకొండను ఈ టీజర్ లో చూపించారు. దేవుడి పూజతో సహా ఇంటి పనులన్నీ చేసుకుంటూ తన కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకుంటుంటాడు హీరో. వాళ్ల జోలికి ఎవరైనా వస్తే మడత పెట్టి కొడతాడు. అతను వేస్తే బడ్జెట్ షాక్, ప్లాన్ గీస్తే ప్రాజెక్ట్ షేక్ అవుతుంది. టీజర్ చివరలో హీరోయిన్ మృాణాల్ 'నేను కాలేజ్ కు వెళ్లాలి. కొంచెం దించేస్తారా..' అని అడిగితే..'లీటర్ పెట్రోల్ కొట్టిస్తే దించేస్తా..' అంటాడు హీరో. ఇలా హీరో క్యారెక్టర్ లో ఉన్న హోప్లీ, మ్యాస్లీ, లవ్ లీనెస్ తో టీజర్ ఇంప్రెస్ చేసింది. ఫ్యామిలీ, క్లాస్, మాస్, లవ్, యాక్షన్ ఎలిమెంట్స్ తో కట్ చేసిన టీజర్ కంప్లీట్ మూవీని షార్ట్‌గా చూసిన ఫీలింగ్ కలిగించింది. ఈ సమ్మర్ కు కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ లా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతున్నట్లు టీజర్ క్లారిటీ ఇచ్చింది.

### మార్చి 15న థియేటర్స్ లో

## రవికుల రఘురామ



పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్ తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'. సినిమా నిర్మాణం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మాణంలో, డైరెక్టర్ చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందించబడింది. యువ హీరో గౌతమ్ సాగి, అం దాల భామ దీప్శిఖా జంటగా నటిస్తున్నారు. మంచి వినోదాన్ని అందించే చిత్రం కావాలని నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ తన సృాఎజనాత్మకత మొత్తం జోడించి ఈ కథకి ప్రాణం పోస్తున్నారు. అలాగే హీరో హీరోయిన్లు కూడా మంచి పెర్ఫామెన్స్ అందించారు.
వీరందరితో పాటు ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా పని చేస్తున్న సుకుమార్ పమ్మి అద్భుతమైన పాటలు అందిస్తున్నారు. తన సంగీతాన్ని ఈ చిత్రానికి ఒక సోల్‌గా మార్చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'చందమామే' అనే బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ ను దర్శకుడు పరశురామ్ విడుదల చేశారు. ఖర్చుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత శ్రీధర్ వర్మ ఈ సినిమాను పాజిటీవ్ వైబ్స్ ప్రొడక్షన్స్ లో నిర్మించారు. యూత్ కు కనెక్ట్ అయ్యే అనేక అంశాలు ఈ సినిమాకు ఉన్నాయి. అలాగే ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఎంజాయ్ చేసే విధంగా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు చంద్రకాంత్ కానూరి. అన్ని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మార్చి 15న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్‌లో విడుదల కానుంది.

## రంగ్ రంగ్ రంగీలా శ్రద్ధాదాస్



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పారిజాత పర్వం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం కాన్సప్ట్ టీజర్, ఫస్ట్ సింగిల్ 'నింగి నుంచి జారే' పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది
తాజాగా రంగ్ రంగ్ రంగీలా పాటని విడుదల చేశారు మేకర్స్. కంపోజర్ రీ ఈ పాటని ఫ్యాషి నేటింగ్ క్యాచి క్లబ్ నెంబర్ గా కంపోజ్ చేశారు. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం మరింత ఆకర్షణీయంగా వుంది. ఈ పాటలో నటించిన శ్రద్ధా దాస్ స్వయంగా పాటని పాడటం విశేషం. శ్రద్ధా దాస్ వాయిస్, గ్లామరస్ ప్రజెన్స్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొ చ్చింది. బాల సరస్వతి కెమెరా మెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి రీ సంగీతం అందిస్తున్నారు. శశాంక్ వుప్పుటూరి ఎడిటర్ గా ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అనంత సాయి సహ నిర్మాత.

## చిత్రీకరణలో లగ్గం



సుభిషి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. భీమదేవరపల్లి బ్రాంచి సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాల ఈ సినిమాకు రచన -దర్శకత్వం వహిస్తున్నారు. మన తెలుగు సంప్రదాయంలోని తెలంగాణ పెళ్లి నీ కన్నుల విందుగా చూపించబో తున్నానని ప్రతి ఒక్కరు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు... అని దర్శకుడు చెప్పాడు. కొత్త ఎక్స్పీరియన్స్ కళ్ళముందు ఉంచే ఈ చిత్రం. కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుందని నిర్మాత వేణుగోపాల్ రెడ్డి అన్నారు.
సాయి రోనాక్, ప్రగ్యా నగ్రా హీరో హీరోయిన్ గా నటిస్తున్న లగ్గం సినిమాలో రాజేంద్రప్రసాద్, రోహిణి, ఎల్.బి శ్రీరామ్, సప్తగిరి వంటి సీనియర్ నటులు ఉన్నారు. ఇది వరకు తెలుగు సాంప్రదాయంలో జరిగే పెళ్లి కాన్సెప్ట్ తో చాలా చిత్రాలు వచ్చాయి. అందుకు భిన్నంగా లగ్గం సినిమా ఉండబో తోందని తెలంగాణదనం ఉట్టిపడే విధంగా దర్శకులు రమేష్ చెప్పాల ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు.

## కన్నప్ప కోసం లెజెండరీ కొరియోగ్రాఫర్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప రెండో షెడ్యూల్ను ఇటీవలె ప్రారంభించారు. కన్నప్ప సినిమా కోసం ఇండియాలోని స్టార్ క్యాస్ట్ అంతా రాబోతోంది. టాప్ టెక్నీషి యన్స్ అంతా కూడా కన్నప్ప కోసం పని చేస్తున్నారు. అయితే కన్నప్ప మూవీకి ఇండియన్ టాప్ కొరియెగ్రాఫర్, ఇండియన్ మైఖెల్ జాక్సన్ ప్రభు దేవా రంగంలోకి దిగారు. కన్నప్ప సినిమాలోని పాటలకు ప్రభు దేవా కొరియోగ్రఫీ చేయబోతు న్నారు. ఈ మేరకు ప్రస్తుతం న్యూజిలాండ్లో ప్రభు దేవాకు కన్నప్ప టీం స్వాగతం పలికింది.
భారతదేశవు ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ ప్రభుదేవా ఇక ఇప్పుడు విష్ణు మంచు తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 'కన్నప్ప' సెట్స్లో జాయిన్ అయ్యా రు. అనేక పాటలకు కొరి యోగ్రఫీని కంపోజ్ చేసే పనిలో ఉన్న ప్రభు దేవా రాకతో కన్నప్ప సినిమా మరో లెవెల్కు వెళ్లింది. ప్రభు దేవా కొరియోగ్రఫీ ఎలక్ట్రిఫై యింగ్ సినిమాటిక్ అనుభ వాన్ని ఇస్తుంది. రెండో షెడ్యూల్ న్యూజిలాండ్లో ప్రారంభమైందని కన్నప్ప మూవీ టీం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. న్యూజి లాండ్, థా య్లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, టెక్నిషియన్లతో షూటింగ్ చేస్తున్న సంగతి తెలి సిందే. న్యూజి లాండ్లోని అందమైన ప్రదేశాల్లో సినిమాను షూట్ చేస్తు న్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి మహామ హులెంతో మంది నటిస్తున్నారు. మహాభారతం సీ య ల్ను తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.